


తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

ఆంధ్రప్రదేశ్ సంపుటి:05 సంచిక :53 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 10, వెల. 6రూ/ మంగళవారం- 25 - నవంబర్- 2025

## ఆస్ట్రేలియా బాటలో మరో దేశం.. పిల్లలకు సోషల్ మీడియాపై కీలక నిర్ణయం!



పిల్లల సోషల్ మీడియా వినియోగంపై ఉక్కుపాదం దిశగా మలేషియా

16 ఏళ్ల లోపు వారికి నిషేధం విధించాలని ప్లాన్

ఈ విషయంలో ఆస్ట్రేలియాను ఆదర్శంగా తీసుకుంటున్న ప్రభుత్వం

## ఇండియాపై ఆఫ్ఘనిస్థాన్ మరోసారి ప్రేమ.. భారత కంపెనీలకు బంపర్ ఆఫర్



పెట్టుబడుల కోసం ఉచితంగా భూములు కేటాయిస్తామని ప్రకటన

దేశ ఆర్థిక వృద్ధికి సహకరించాలని ఇండియాకు విజ్ఞప్తి

తాలిబన్ల పాలనలోనూ భారతీయులకు ప్రత్యేక గౌరవం



వివరాలు 2లో..

## పులివెందులకు జగన్..!
## మూడు రోజుల టూర్- షెడ్యూల్ ఇదే..!

వరుస టూర్లతో బిజీగా ఉంటున్న జగన్.. పులివెందులలో పలు కార్యక్రమాలు ప్లాన్

పులివెందుల వాసవి ఫంక్షన్ హాల్‌లో జరిగే వివాహానికి జగన్ హాజరవుతారు

క్యాంప్ ఆఫీస్‌లో రాత్రి 7 గంటల వరకు ప్రజాదర్బార్ నిర్వహిస్తారు,

ఏపీ మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ రేపు మరోసారి తన సొంత నియోజకవర్గం పులివెందులకు వెళ్తున్నారు. ఇప్పటికే వరుస టూర్లతో బిజీగా ఉంటున్న జగన్.. పులివెందులలో

# అన్ని ఒకే చోట..
# ప్రతి కుటుంబానికి స్మార్ట్ ఫ్యామిలీ కార్డ్..

- రాష్ట్రంలోని ప్రతీ కుటుంబానికి స్మార్ట్ ఫ్యామిలీ కార్డ్ జారీకి నిర్ణయం
- ఒకే కార్డుతో ప్రభుత్వ పథకాలు, పౌర సేవల పర్యవేక్షణ
- రియల్ టైమ్ గవర్నెన్స్ డేటా లేక్ ద్వారా వివరాల సేకరణ
- ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్‌మెంట్ సిస్టంపై సీఎం చంద్రబాబు సమీక్ష
- వచ్చే ఏడాది జూన్ నాటికి 1.4 కోట్ల కార్డుల జారీ లక్ష్యం
- 25 రకాల వివరాలతో పాటు 'పీ4' లాంటి అంశాలను కూడా పొందుపరచాలి

**2026 జనవరి నాటికి పూర్తి సమాచారాన్ని క్రోడీకరించి, జూన్ నాటికి కార్డుల పంపిణీ పూర్తి**




రాష్ట్రంలో సుపరిపాలన అందించే దిశగా, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, పౌర సేవలను మరింత పారదర్శకంగా ప్రజలకు చేరవేసేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒక విప్లవాత్మకమైన అడుగు ముందుకు వేసింది. రాష్ట్రంలోని ప్రతి కుటుంబాన్ని ఒక యూనిట్‌గా పరిగణించి, వారి సమగ్ర సమాచారంతో కూడిన

2లో

## కోట్లాది భక్తుల పవిత్ర నమ్మకాన్ని విచ్ఛిన్నం చేశారు : పవన్ కల్యాణ్



- తిరుమల కల్తీ నెయ్యి వ్యవహారంపై పవన్ ట్వీట్
- గత ప్రభుత్వం భక్తుల విశ్వాసాన్ని దెబ్బతీసిందని విమర్శ
- వైసీపీ హయాంలో టీటీడీ బోర్డు భక్తుల మనోభావాలను గాయపరిచిందని మండిపాటు

తిరుమలలో కల్తీ నెయ్యి వాడకంపై జరు గుతున్న ప్రచారం నేపథ్యంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. గత వైసీపీ ప్రభుత్వంపై, అప్పటి టీటీడీ బోర్డుపై

2లో

# భూముల డబుల్ రిజిస్ట్రేషన్ లకు చెక్ పెట్టేలా సీఎం రేవంత్ ఫోకస్..

**బ్లాక్ చెయిన్ టెక్నాలజీని అందుబాటులోకి తీసుకురానున్న ప్రభుత్వం**

- లింక్ డాక్యుమెంట్స్ కూడా పక్కాగా, అక్రమాలకు చెక్
- ఒకే పత్రంలో మొత్తం ఆస్తి వివరాలు
- రియల్ ఎస్టేట్ మోసాలకు చెక్ పెట్టేలా నిర్ణయం
- డబుల్ రిజిస్ట్రేషన్ లను తిరస్కరించే సాఫ్ట్ వేర్
- భూముల డబుల్ రిజిస్ట్రేషన్ కు చెక్ పెట్టేలా ప్రభుత్వ కీలక అడుగు



తెలంగాణ రాష్ట్రంలో చాలాచోట్ల ఖాళీ స్థలాలు, ఇళ్ళు డబుల్ రిజిస్ట్రేషన్ సమస్య చాలా కాలంగా ఇబ్బంది పెడుతోంది. ఇక ఈ క్రమంలో తెలంగాణ రాష్ట్రంలో ఖాళీ స్థలాలు, ఇల్లు డబుల్ రిజిస్ట్రేషన్ కాకుండా స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖలో పారదర్శకతను పెంపొందించడానికి తెలంగాణ ప్రభుత్వం

2లో

## రాష్ట్ర ప్రభుత్వం అవకాశాలను సక్రమంగా వినియోగించు కోలేకపోతుంది



- రాష్ట్రంలోని చెక్‌డ్యాంల నిర్మాణంలో భారీ అవినీతి జరిగింది
- జమ్మికుంటలో స్టేడియం నిర్మాణం కోసం నిధులు కేటాయిస్తామని బండి సంజయ్
- ప్రస్తుతం ప్రభుత్వ ఆసుపత్రుల్లో సరైన సౌకర్యాలు లేక పేదలకు నమ్మకం తగ్గిపోతున్నది

: కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో కోటి యాభై లక్షల రూపాయల సిఎస్సార్ నిధులతో కొనుగోలు చేసిన అత్యాధునిక వైద్య పరికరాలను కేంద్ర హోం శాఖ

2లో

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక... జీహెచ్ఎంసీ కార్పొరేటర్లపై కేటీఆర్ ప్రశంసలు



2

ఉప ఎన్నిక సమయంలో కార్పొరేటర్లు అద్భుతంగా పోరాడారని కితాబు

పార్టీ వెంట ఉన్న ప్రతి కార్పొరేటర్‌కు భవిష్యత్తులో పదవులు వస్తాయని భరోసా

కౌన్సిల్ సమావేశంలో భూముల అమ్మకంపై నిలదీయాలని సూచన

# ఏలూరు జిల్లాలో లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని సందర్శించిన పవన్ కల్యాణ్

ఏలూరు జిల్లాలో పర్యటించిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

పలు అభివృద్ధి కార్యక్రమాలకు లాంఛనంగా ప్రారంభం

గ్రామస్థులతో సమావేశమై సమస్యలు అడిగి తెలుసుకున్న పవన్

సుందరగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



2

ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ రాష్ట్రంలో పాలనాపరమైన కార్యక్రమాలను వేగవంతం చేస్తున్నారు. ఇందులో భాగంగా, సోమవారం ఆయన ఏలూరు జిల్లాలో పర్యటించి, పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలను తెలుసు కుంటూ, వాటి పరిష్కారానికి

## వాళ్లు అంగీకరిస్తే ఐదేళ్లు ముఖ్యమంత్రిగా ఉంటాను



2

అధిష్ఠానం నిర్ణయిస్తే తాను ముఖ్యమంత్రిగా కొనసాగుతానని వెల్లడి

ముఖ్యమంత్రి మార్పుపై తుది నిర్ణయం కేంద్ర నాయకత్వంపై ఆధారపడి ఉంటుందని వ్యాఖ్య

అధిష్ఠానం తీసుకునే నిర్ణయానికి తాము కట్టుబడి ఉండాలని స్పష్టీకరణ



## భారత్ అమ్ములపొదిలో 'నిశ్శబ్ద వేటగాడు'

- భారత నౌకాదళంలోకి చేరిన కొత్త తరం యుద్ధ నౌక ఐఎన్ఎస్ మాహె
- జలాంతర్గాములను వేటాడటమే దీని ప్రధాన లక్ష్యం
- 80 శాతానికి పైగా స్వదేశీ పరిజ్ఞానంతో నిర్మాణం
- లోతు తక్కువ నీటిలోనూ పనిచేయగల ప్రత్యేక సామర్థ్యం
- ఈ తరహాలో రానున్న 8 నౌకల్లో ఇది మొదటిది

భారత నౌకాదళం తన అమ్ములపొదిలో మరో శక్తిమంతమైన ఆయుధాన్ని చేర్చుకుంది.

2లో

## మావోయిస్టుల బహిరంగ లేఖ..
# ప్రభుత్వానికి కీలక విజ్ఞప్తి

ఆయుధాలు వదిలేయడానికి ఫిబ్రవరి వరకు సమయం కోరిన మావోయిస్టులు

భద్రతా బలగాలు కూంబింగ్ ఆపరేషన్లు ఆపేయాలని డిమాండ్

ఛత్తీస్ గఢ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర ముఖ్యమంత్రులను ఉద్దేశించి లేఖ



మావోయిస్టులపై సీరియస్ గా దృష్టి పెట్టిన కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ చేపట్టిన విషయం తెలిసిందే. వచ్చే ఏడాది మార్చిలోగా మావోయి స్టులను ఏరివేయాలని ప్రభుత్వం పట్టుదలతో ఉంది.

2లో



## భారత 53వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్ ప్రమాణం.. శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని

భారత 53వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్ ప్రమాణ స్వీకారం

కొత్త సీజేఐకి శుభాకాంక్షలు తెలియజేసిన ప్రధాని నరేంద్ర మోదీ

2027 ఫిబ్రవరి 9 వరకు పదవిలో కొనసాగనున్న జస్టిస్ సూర్యకాంత్

# ఆస్ట్రేలియా బాటలో మరో దేశం..
# పిల్లలకు సోషల్ మీడియాపై కీలక నిర్ణయం!

స్మార్ట్‌ఫోన్లు, సోషల్ మీడియా వాడకం పిల్లలపై తీవ్ర ప్రభావం చూపుతోందన్న ఆందోళనల నేపథ్యంలో, ఈ దిశగా కఠిన చర్యలు తీసుకుంటున్న దేశాల జాబితా పెరుగుతోంది. ఇప్పటికే ఆస్ట్రేలియా ప్రభుత్వం 16 ఏళ్ల లోపు పిల్లలు సోషల్ మీడియా వాడకుండా నిషేధం విధించగా, ఇప్పుడు అదే బాటలో పయనించేందుకు మలేషియా సిద్ధమవుతోంది. సామాజిక మాధ్యమాల వినియోగంపై పరిమితులు విధించే అంశాన్ని తమ ప్రభుత్వం పరిశీలిస్తోందని మలేషియా కమ్యూనికేషన్ల మంత్రి ఫాహ్మి ఫడ్జిల్ తెలిపారు. వచ్చే ఏడాది నాటికి 16 ఏళ్లలోపు వారు సోషల్ మీడియా ఖాతాలు తెరవకుండా నిషేధించే ప్రణాళికను అమలు చేయాలని భావిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఆస్ట్రేలియా సహా ఇతర దేశాలు తీసుకుంటున్న చర్యలను అధ్యయనం చేస్తున్నామని, పిల్లల భవిష్యత్తును కాపాడటంలో ప్రభుత్వం, తల్లిదండ్రులు కీలక పాత్ర పోషించాలని ఫాహ్మి ఫడ్జిల్ అన్నారు. పెరుగుతున్న సైబర్ నేరాల నేపథ్యంలో మలేషియా ఇప్పటికే సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లపై పర్యవేక్షణను కఠినతరం చేసింది. సెప్టెంబర్‌లో వెలువడిన ఇప్సోస్ మలేషియా సర్వేలో 72 శాతం మంది ప్రజలు పిల్లల సోషల్ మీడియా వాడకాన్ని పరిమితం చేయడాన్ని సమర్థించడం గమనార్హం. మరోవైపు, ఆస్ట్రేలియాలో డిసెంబర్ 10 నుంచి కొత్త చట్టం అమల్లోకి రానుంది. దీని ప్రకారం ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, టిక్‌టాక్ వంటి సంస్థలు 16 ఏళ్ల లోపు వయసున్న వారి ఖాతాలను తొలగించాలి. లేనిపక్షంలో భారీ జరిమానాలు ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఇదే తరహాలో న్యూజిలాండ్, నెదర్లాండ్స్, ఫ్రాన్స్, స్పెయిన్, ఇటలీ వంటి పలు యూరోపియన్ దేశాలు కూడా పిల్లలను ఆన్‌లైన్ హానికర కంటెంట్ నుంచి రక్షించేందుకు వయోపరిమితి నిబంధనలను కఠినతరం చేస్తున్నాయి.

# ఇండియాపై ఆఫ్ఘనిస్థాన్ మరోసారి ప్రేమ..
# భారత కంపెనీలకు బంపర్ ఆఫర్

భారత్‌తో తమకున్న దశాబ్దాల మైత్రీబంధాన్ని పురస్కరించుకుని ఆఫ్ఘనిస్థాన్ ప్రభుత్వం ఓ కీలక ప్రకటన చేసింది. తమ దేశంలో పెట్టుబడులు పెట్టే భారతీయ కంపెనీలకు ఉచితంగా భూములు కేటాయిస్తామని ప్రకటించింది. దేశ ఆర్థిక వ్యవస్థను తిరిగి గాడిన పెట్టేందుకు భారత పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలని కోరింది. ఆఫ్ఘనిస్థాన్‌లోని తాలిబన్ ప్రభుత్వం ఈ మేరకు భారత కంపెనీలను ఆహ్వానించింది. ఉచితంగా భూములు ఇవ్వడంతో పాటు, పరిశ్రమల స్థాపనకు అవసరమైన అన్ని రకాల మౌలిక సౌకర్యాలను కల్పిస్తామని హామీ ఇచ్చింది. భారత కంపెనీలు తమ దేశంలో పరిశ్రమలు స్థాపించి, ఆర్థిక ప్రగతికి తోడ్పడాలని ఆఫ్ఘనిస్థాన్ విజ్ఞప్తి చేస్తోంది. భారత్, ఆఫ్ఘనిస్థాన్ మధ్య సంబంధాలు చారిత్రకమైనవి. ఆఫ్ఘన్ పునర్నిర్మాణంలో భారత్ కీలక పాత్ర పోషించింది. ఆ దేశ పార్లమెంట్ భవనం, కీలకమైన రహదారులు, ఇతర ప్రాజెక్టుల నిర్మాణం కోసం భారత్ సుమారు 3 బిలియన్ డాలర్లకు పైగా ఆర్థిక సాయం అందించింది. ఈ నేపథ్యంలోనే, ప్రస్తుతం తాలిబన్ల పాలన ఉన్నప్పటికీ, అక్కడ భారతీయులకు విశేష గౌరవం లభిస్తోంది. కొన్ని హోటళ్లలో భారతీయులకు ఉచితంగా భోజనం అందిస్తున్నారనే వార్తలు కూడా వచ్చాయి. ఈ బలమైన బంధం నేపథ్యంలోనే, తమ ఆర్థిక వ్యవస్థ పునరుద్ధరణకు భారత్ వైపు ఆఫ్ఘనిస్థాన్ ఆశగా చూస్తోంది.

## కోట్లాది భక్తుల పవిత్ర నమ్మకాన్ని విచ్ఛిన్నం చేశారు: పవన్ కల్యాణ్

మొదటి పేజి తరువాయి

సంచలన ఆరోపణలు చేస్తూ ఆయన ట్వీట్ చేశారు. గత ఐదేళ్ల పాలనలో భక్తుల విశ్వాసాన్ని దెబ్బతీశారని, వారి నమ్మకానికి ద్రోహం చేశారని తీవ్రంగా విమర్శించారు. “తిరుమల కేవలం ఆలయం కాదు, అది మన భక్తికి మూలం. ప్రగాఢ విశ్వాసంతో మనమంతా అక్కడికి వెళతాం. కానీ గత ప్రభుత్వ హయాంలోని టీటీడీ బోర్డు, అధికారులు భక్తుల హృదయాలను విచ్ఛిన్నం చేశారు. మన భక్తిని వారు ఒక అవకాశంగా చూశారు” అని పవన్ కల్యాణ్ ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వానికి ఒక అవకాశం ఇవ్వడం ద్వారా ప్రతి భక్తుడు మోసపోయాడని ఆయన అన్నారు. 2019 నుంచి 2024 మధ్య కాలంలో సుమారు 10.97 కోట్ల మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారని, అంటే ప్రతిరోజూ సగటున 60 వేల మంది తిరుమల వచ్చారని పవన్ గుర్తుచేశారు. సామాన్యుల నుంచి రాష్ట్రపతి, ప్రధానమంత్రి వంటి అత్యున్నత స్థాయి వ్యక్తుల వరకు అందరూ దర్శించుకునే పవిత్ర క్షేత్రంలో నిబంధనలను ఉల్లంఘించారని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వంపై ప్రజలు ఉంచిన పవిత్రమైన నమ్మకాన్ని వారు పూర్తిగా విచ్ఛిన్నం చేశారని పవన్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు.

# పులివెందులకు జగన్..!
# మూడు రోజుల టూర్- షెడ్యూల్ ఇదే..!

మొదటి పేజి తరువాయి

పలు కార్యక్రమాలు ప్లాన్ చేసుకున్నారు. వీటికి హాజరయ్యేందుకు బయలుదేరి వెళ్తున్నారు. జగన్ మూడు రోజుల టూర్ కు సంబంధించిన షెడ్యూల్ ను వైసీపీ అధికారికంగా విడుదల చేసింది. (మంగళవారం) సాయంత్రం 4 గంటలకు వైఎస్ జగన్ పులివెందుల చేరుకుని క్యాంప్ ఆఫీస్‌లో రాత్రి 7 గంటల వరకు ప్రజాదర్బార్ నిర్వహిస్తారు. అనంతరం రాత్రికి అక్కడి నివాసంలో బస చేస్తారు. ఎల్లుండి (బుధవారం) ఉదయం 9గంటలకు పులివెందుల వాసవి ఫంక్షన్ హాల్‌లో జరిగే వివాహానికి జగన్ హాజరవుతారు. అక్కడి నుంచి బ్రహ్మణపల్లి చేరుకుని అరటి తోటలను పరిశీలించి అక్కడే అరటి రైతులతో మాట్లాడతారు. అక్కడినుంచి జగన్ పులివెందుల చేరుకుని లింగాల మాజీ సర్పంచ్ మహేష్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శిస్తారు. ఆ తర్వాత మధ్యాహ్నం వేల్పులలో లింగాల రామలింగారెడ్డి నివాసానికి వెళతారు. తర్వాత అక్కడినుంచి పులివెందుల చేరుకుని క్యాంప్ ఆఫీస్‌లో రాత్రి 7 గంటల వరకు ప్రజాదర్బార్ నిర్వహిస్తారు, రాత్రికి అక్కడి నివాసంలో బస చేస్తారు. 27వ తేదీన ఉదయం 8 గంటలకు పులివెందుల నుంచి బయలుదేరి వెళ్లిపోతారని వైసీపీ వర్గాలు తెలిపాయి. గతేడాది ఎన్నికల్లో వైసీపీ ఓటమి తర్వాత సొంత నియోజకవర్గం పులివెందులపై జగన్ పూర్తిగా ఫోకస్ పెడుతున్నారు. మరోవైపు సీఎం చంద్రబాబుతో పాటు టీడీపీ నేతలు ఈసారి పులివెందులలోనూ గెలిచి తీరుతామని ప్రకటనలు చేస్తున్నారు. ఈ మధ్యే పులివెందుల జడ్పీటీసీ ఎన్నికల్లో టీడీపీ గెలుపును వారు ఉదాహరణగా చూపుతున్నారు. దీంతో జగన్ తరచుగా పులివెందులలో పర్యటనలు చేస్తున్నారు. ఇదే క్రమంలో ఈసారి టూర్ లోనూ జగన్ ప్రజాదర్బార్ ఏర్పాటు చేశారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక...
# జీహెచ్ఎంసీ కార్పొరేటర్లపై కేటీఆర్ ప్రశంసలు

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల సమయంలో కార్పొరేటర్లు పోరాడిన తీరును బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశంసించారు. తెలంగాణ భవన్‌లో జీహెచ్ఎంసీ పరిధిలోని శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, కార్పొరేటర్లతో ఆయన సమావేశమయ్యారు. బల్దియా సమావేశంలో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, పార్టీ వెంట ఉన్న ప్రతి కార్పొరేటర్‌కు భవిష్యత్తులో మరిన్ని పదవులు వస్తాయని అన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న పదేళ్ల పాటు ఎలాంటి అవినీతికి తావులేకుండా పనిచేశారని, కరోనా వంటి తీవ్ర సంక్షోభంలోనూ అద్భుతంగా సేవలందించారని ప్రశంసించారు. ప్రతిపక్షంలోకి వచ్చిన తర్వాత కూడా ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు పోరాడుతున్నారని తెలిపారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కార్పొరేటర్లు అద్భుతంగా పోరాడారని అభినందించారు. పరిశ్రమలకు కేటాయించిన వాటితో పాటు హైదరాబాద్‌లో భూముల అమ్మకంపై జీహెచ్ఎంసీ కౌన్సిల్ సమావేశంలో నిలదీయాలని కార్పొరేటర్లకు దిశానిర్దేశం చేశారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో ప్రభుత్వం వైఫల్యంపై నిలదీయాలని సూచించారు. జీహెచ్ఎంసీ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. పార్టీ అందరినీ గెలిపించు కుంటుందని వారికి కేటీఆర్ భరోసా ఇచ్చారు.

# రాష్ట్ర ప్రభుత్వం అవకాశాలను
# సక్రమంగా వినియోగించు కోలేకపోతుంది



మొదటి పేజి తరువాయి

సహాయ మంత్రి బండి సంజయ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవల బలోపేతంపై పలు కీలక వ్యాఖ్యలు చేశారు. పేద ప్రజలు అత్యవసర చికిత్స కోసం ప్రభుత్వ ఆసుపత్రులను విశ్వసించి వస్తారని, ఆ నమ్మకాన్ని పెంపొందించే దిశలో కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని బండి సంజయ్ తెలిపారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఈ అవకాశాలను సక్రమంగా వినియోగించుకోలేకపోతుందని ఆయన విమర్శించారు.ప్రస్తుతం ప్రభుత్వ ఆసుపత్రుల్లో సరైన సౌకర్యాలు లేక పేదలకు నమ్మకం తగ్గిపోతున్నదని, ఈ పరిస్థితిని మార్చడానికి కేంద్రం కట్టుబడి ఉందని తెలిపారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో ఇప్పటివరకు సిఎస్సార్ నిధుల ద్వారా ఐదు కోట్ల రూపాయలు అందజేసి ఆధునిక పరికరాలను తీసుకురావడంలో విజయవంతమయ్యామని చెప్పారు. ఆసుపత్రిలో పోస్టుమార్టం రూమ్, ఎక్స్-రే మిషన్‌తో పాటు అవసరమైన ఇతర పరికరాలను ఎంపీ నిధుల ద్వారా త్వరలోనే అందజేస్తామని హామీ ఇచ్చారు. పరికరాల లేమి పేరుతో పేద రోగులను కరీంనగర్ ప్రభుత్వాసుపత్రికి రిఫర్ చేయొద్దని వైద్యులకు సూచించారు. సేవా దృక్పథంతో పనిచేస్తే ప్రజల్లో ప్రభుత్వ ఆసుపత్రులపై మంచి విశ్వాసం ఏర్పడుతుందని అన్నారు. రాష్ట్రంలోని చెక్‌డ్యాంల నిర్మాణంలో భారీ అవినీతి జరిగిందని బండి సంజయ్ ఆరోపించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం కాంట్రాక్టర్ల వద్ద నుంచి కమీషన్లు తీసుకుందని, ప్రణాళిక లేకుండా చెక్‌డ్యాంలను నిర్మించారని పేర్కొన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్న కాంట్రాక్టర్లు ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో కూడా కొన సాగుతున్నారని అన్నారు. చెక్‌డ్యాంలపై విచారణ జరిపించి అవినీతి నిర్ధారణ అయితే కాంట్రాక్టర్ల నుంచి నిధులు రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. జమ్మికుంట రైల్వే స్టేషన్‌ను పూర్తిగా ఆధునీకరించేందుకు త్వరలో ప్రపోజల్స్ పంపుతామని, జమ్మికుంటలో స్టేడియం నిర్మాణం కోసం నిధులు కేటాయిస్తామని బండి సంజయ్ ప్రకటించారు.

# అన్ని ఒకే చోట..ప్రతి కుటుంబానికి స్మార్ట్ ఫ్యామిలీ కార్డ్..

మొదటి పేజి తరువాయి




‘స్మార్ట్ ఫ్యామిలీ కార్డ్’ను జారీ చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ‘ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్‌మెంట్ సిస్టం’ (ఎఫ్‌బీఎంఎస్) అమలు ద్వారా కుటుంబ సాధికారిత సాధించాలని ఆయన స్పష్టం చేశారు. సోమవారం నాడు సచివాలయంలో ఎఫ్‌బీఎంఎస్‌పై ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, పౌర సేవలను ఒకే గొడుగు కిందకు తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వ శాఖల వద్ద ఉన్న సమాచారాన్ని క్రోడీకరించి, ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూర్చవచ్చని అన్నారు. ఈ బృహత్తర కార్యక్రమానికి సాంకేతిక వెన్నెముకగా రియల్ టైమ్ గవర్నెన్స్ (ఆర్టీజీ) ఆధ్వర్యంలోని డేటా లేక్‌ను వినియోగించుకోవాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఆర్టీజీఎస్ వద్ద ఉన్న సమాచారాన్నే ప్రామాణికంగా తీసుకుని ఇతర శాఖలు కూడా వాడుకోవాలని ఆదేశించారు. రాష్ట్రంలోని 1.4 కోట్ల కుటుంబాలకు వచ్చే ఏడాది జూన్ నాటికి క్యూఆర్ కోడ్‌తో కూడిన స్మార్ట్ ఫ్యామిలీ కార్డులను పంపిణీ చేయాలని లక్ష్యంగా నిర్దేశించారు. ఈ కార్డులో దాదాపు 25 రకాల వివరాలతో పాటు ‘పీ4’ లాంటి అంశాలను కూడా పొందుపరచాలని సూచించారు. కుటుంబంలోని సభ్యుల వ్యాక్సినేషన్ వివరాలు, ఆధార్, ఎఫ్‌బీఎంఎస్ ఐడీ, కుల ధృవీకరణ పత్రం, పౌష్టికాహార స్థితి, రేషన్ కార్డు, విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు, వృద్ధులు, వితంతువులకు అందే పెన్షన్ల వరకు అన్ని వివరాలను ఈ కార్డు ద్వారా ట్రాక్ చేసేలా వ్యవస్థను రూపొందించాలని అన్నారు. కేవలం పెన్షన్లు, రేషన్ వంటి పథకాలకు మాత్రమే ఈ వ్యవస్థను పరిమితం చేయవద్దని, పౌరులకు సంబంధించిన స్టాటిక్, డైనమిక్ డేటాను ఎప్పటికప్పుడు నమోదు చేస్తూ, వారి జీవితంలోని ప్రతి దశలో ప్రభుత్వ సేవలు సులభంగా అందేలా చూడాలని ముఖ్యమంత్రి అధికారులకు స్పష్టమైన సూచనలు జారీ చేశారు. కొన్ని పథకాలకు లబ్ధిదారుల ఎంపికలో ఎదురవుతున్న సవాళ్లను ఈ వ్యవస్థ ద్వారా అధిగమించవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో స్వర్ణాంధ్ర విజన్ యూనిట్ ద్వారా కుటుంబ వివరాలు నిరంతరం అప్‌డేట్ అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆధార్ సహా అన్ని వివరాలు ఈ ఒక్క కార్డు ద్వారానే తెలిసేలా పటిష్టమైన వ్యవస్థను సిద్ధం చేయాలని సీఎం ఆదేశించారు. 2026 జనవరి నాటికి పూర్తి సమాచారాన్ని క్రోడీకరించి, జూన్ నాటికి కార్డుల పంపిణీ పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ సమీక్షా సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్, ఆర్థిక, వైద్యారోగ్య, గ్రామవార్డు సచివాలయ, పురపాలక, ప్రణాళికా శాఖలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఏలూరు జిల్లాలో లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని సందర్శించిన పవన్ కల్యాణ్

మొదటి పేజి తరువాయి

చర్యలు చేపట్టారు. ఈ పర్యటనలో భాగం గా ఆయన కొయ్యలగూడెం, ద్వారకా తిరు మల మండలాల్లో విస్తృతంగా పర్య టించారు. ముందుగా రాజ మహేంద్ర వరంలోని మధురపూడి విమానాశ్రయానికి ప్రత్యేక విమానంలో చేరుకున్న పవన్ కల్యాణ్‌కు, అక్కడి నుంచి రోడ్డు మార్గంలో కొయ్యలగూడెం మండలం రాజవరం గ్రామానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన గ్రామస్థులతో నేరుగా సమావేశమై వారి సాధకబాధకాలను అడిగి తెలుసుకున్నారు. తమ గ్రామానికి సరైన రోడ్డు సౌకర్యం లేదని, వెంటనే నిర్మాణం చేపట్టాలని గ్రామస్థులు పవన్‌కు విజ్ఞప్తి చేశారు. దీనిపై ఆయన సానుకూలంగా స్పందించి, అధికారులకు అవసరమైన ఆదేశాలు జారీ చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం, పవన్ కల్యాణ్ ద్వారకా తిరుమల మండలం ఐఎస్ జగన్నాథపురంలోని ప్రసిద్ధ సుందరగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన ఆయనకు, ఆలయ అధికారులు, వేద పండితులు పూర్ణకుంభంతో, ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా, ఆలయ అభివృద్ధికి సంబంధించిన శిలాఫలకాన్ని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ పర్యటనలో భాగంగా, గ్రామం నుంచి సుందరగిరి వరకు నిర్మించనున్న రహదారి పనులను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం, ఐఎస్ జగన్నాథపురంలో ఇటీవలే నిర్మించిన ‘మ్యాజిక్ డ్రెయిన్ల’ వ్యవస్థను పరిశీలించి, దాని పనితీరుపై అధికారులతో సమీక్షించారు. ఈ కార్యక్రమంలో పవన్ కల్యాణ్‌తో పాటు స్థానిక ఎంపీలు, ఎమ్మెల్యేలు, జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## వాళ్లు అంగీకరిస్తే ఐదేళ్లు ముఖ్యమంత్రిగా ఉంటాను

కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పుపై ఊహాగానాలు వినిపిస్తున్న వేళ, ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కీలక వ్యాఖ్యలు చేశారు. పార్టీ అధిష్ఠానం ఆదేశిస్తే ఐదేళ్లు తాను ముఖ్యమంత్రిగా కొనసాగుతానని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా, ముఖ్యమంత్రి మార్పుపై తుది నిర్ణయం పార్టీ కేంద్ర నాయకత్వం తీసు కుంటు ందని అన్నారు. అధిష్ఠానం తీసుకునే నిర్ణయాన్ని తాను, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తప్పని సరిగా ఆమోదించాల్సి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. కొద్ది రోజుల క్రితం ఐదేళ్లు తానే ముఖ్య మంత్రిగా ఉంటానని సిద్ధరామయ్య ప్రకటించినప్పటికీ, తాజాగా అధిష్ఠానం నిర్ణయం శిరోధార్యమని చెప్ప డం చర్చ నీయాంశమైంది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపొందిన తర్వాత సిద్ధరామయ్య, డీకే శివ కుమార్ చెరో రెండున్నరేళ్లు ముఖ్యమంత్రిగా ఉంటారనే ప్రచారం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు న్నరేళ్లు పూర్తయిన నేపథ్యంలో, డీకే శివకుమార్ వర్గం ఎమ్మెల్యేలు ఆయన ముఖ్యమంత్రి అవుతారనే తర హాలో వ్యాఖ్యలు చేస్తున్నారు. ఇటీవల అధిష్ఠానాన్ని ఒప్పించేందుకు వారు ఢిల్లీకి వెళ్లినట్టు ప్రచారం జరిగింది.

## భారత 53వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్ ప్రమాణం.. శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని



భారత 53వ ప్రధాన న్యాయమూర్తిగా (సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్ సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆయనతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, జస్టిస్ సూర్యకాంత్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన పదవీ కాలం విజయవంతం కావాలని ఆకాంక్షిస్తున్నట్లు తన సోషల్ మీడియా ఖాతా ‘ఎక్స్’ లో పేర్కొన్నారు. అనేక చారిత్రాత్మక తీర్పుల్లో భాగస్వామి అయిన జస్టిస్ సూర్య కాంత్, ఇటీవలి సంప్రదాయానికి భిన్నంగా దైవసాక్షిగా హిందీలో ప్రమాణం చేయడం విశేషం. ఈ కార్యక్రమానికి ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్, కేంద్ర మంత్రులు, హర్యానా ముఖ్యమంత్రి నాయిబ్ సింగ్ సైనీ హాజరయ్యారు. వీరితో పాటు సుప్రీంకోర్టు న్యాయమూర్తులు, భూటాన్, కెన్యా, మలేషియా, బ్రెజిల్, మారిషస్, నేపాల్, శ్రీలంక దేశాల ప్రధాన న్యాయమూర్తులు, ఇతర న్యాయమూర్తులు కూడా పాల్గొన్నారు. జస్టిస్ సూర్యకాంత్ సుమారు 14 నెలల పాటు ఈ పదవిలో కొనసాగుతారు. ఆయన 2027 ఫిబ్రవరి 9న పదవీ విరమణ చేస్తారు. జస్టిస్ సూర్యకాంత్ పేరును జస్టిస్ భూషణ్ ఆర్ గవాయ్ సిఫార్సు చేయగా, అక్టోబర్ 30న కేంద్ర ప్రభుత్వం ఆయన నియామకానికి ఆమోదం తెలిపింది. 1962 ఫిబ్రవరి 10న హర్యానాలో జన్మించిన జస్టిస్ సూర్యకాంత్, 1984లో న్యాయవాద వృత్తిని ప్రారంభించారు. 2000వ సంవత్సరంలో హర్యానాకు అత్యంత పిన్న వయస్కుడైన అడ్వకేట్ జనరల్‌గా నియమితులయ్యారు. అనంతరం పంజాబ్-హర్యానా హైకోర్టు న్యాయమూర్తిగా, హిమాచల్ ప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయ మూర్తిగా పనిచేసి, 2019 మే 24న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. ఆయన జాతీయ న్యాయ సేవల అథారిటీ (నల్సా)లో కూడా కీలక సేవలు అందించారు.

# మావోయిస్టుల బహిరంగ లేఖ.. ప్రభుత్వానికి కీలక విజ్ఞప్తి

మొదటి పేజి తరువాయి

ఇందులో భాగంగా భద్రతా బలగాలతో కూంబింగ్ ఆపరేషన్లు నిర్వహిస్తూ మావోయిస్టులకు లొంగిపోవాలని సూచించింది. ఇటీవల జరిగిన పలు ఎన్ కౌంటర్లలో మావోయిస్టు కీలక నేతలు మరణించిన విషయం తెలిసిందే. పలువురు మావోయిస్టులు ఆయుధాలు వదిలిపెట్టి ప్రభుత్వానికి లొంగిపోతున్నారు. ఈ క్రమంలో తాజాగా మావోయిస్టులు ఓ బహిరంగ లేఖను విడుదల చేశారు. ఆయుధాలు వదిలిపెట్టి లొంగిపోవాలన్న ప్రభుత్వ సూచనపై ఈ లేఖలో సానుకూలంగా స్పందించారు. అయితే, ఆయుధాలు వదిలేందుకు తమకు కొంత సమయం కావాలని, వచ్చే ఏడాది ఫిబ్రవరి వరకు సమయం ఇస్తే లొంగిపోతామని పేర్కొన్నారు. అప్పటి వరకు కూంబింగ్ ఆపరేషన్లను ఆపేయాలని, అడవులను జల్లెడ పడుతున్న భద్రతా బలగాలను వెనక్కి పిలిపించాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా ఛత్తీస్ గఢ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్రలో కూంబింగ్ ఆపరేషన్లు వెంటనే నిలిపివేయాలని ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులకు మావోయిస్టులు తమ లేఖలో విజ్ఞప్తి చేశారు. కూంబింగ్ ఆపరేషన్ నిలిపివేస్తే ఆయుధాలను వదిలే తేదీని ప్రకటిస్తామని తెలిపారు. ఈమేరకు మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్ గఢ్(ఎంఎంసీ) స్పెషల్ జోనల్ కమిటీ అధికార ప్రతినిధి అనంత్ పేరిట బహిరంగ లేఖ విడుదలైంది.

### లేఖలో ఏముందంటే..

“ప్రస్తుత పరిస్థితుల్లో సాయుధ పోరాటాన్ని తాత్కాలికంగా నిలిపివేయాలని మా పార్టీ కేంద్ర కమిటీ, పొలిట్ బ్యూరో సభ్యుడు కామ్రేడ్ సోను దాదా నిర్ణయించారు. ఈ నిర్ణయాన్ని సమర్థిస్తూ ఎంఎంసీ స్పెషల్ జోనల్ కమిటీ ఆయుధాలను వదిలి వేయాలని భావిస్తోంది. అయితే, ఇందుకు ఫిబ్రవరి 15 వరకు సమయం కావాలి. ఈమేరకు గడువు ఇవ్వాలని ఛత్తీస్ గఢ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేస్తున్నాం. ఇంత సమయం అడిగేందుకు ఇతర ఉద్దేశాలేమీ లేవు. ఆయుధాలను వదిలి పెట్టాలన్న నిర్ణయంపై సహచరులను సంప్రదించి అందరి ఆమోదం పొందేందుకు సమయం పడుతుంది. కమ్యూనికేట్ చేసేందుకు మాకు వేరే సులభ మార్గాలు లేనందున ఈ వ్యవధిని కోరుతున్నాం. ఈ సమయంలో పీఎల్జీఏ వారోత్సవాన్ని నిర్వహించడం సహా అన్ని కార్యకలాపాలను ఆపేస్తాం. అదే సమయంలో కూంబింగ్ ఆపరేషన్లను ఆపేయాలని ప్రభుత్వాలను కోరుతున్నాం” అని మావోయిస్టులు తమ లేఖలో పేర్కొన్నారు.

# భారత్ అమ్ములపొదిలో ‘నిశ్శబ్ద వేటగాడు’

మొదటి పేజి తరువాయి



రూపొందించిన ‘మాహె’ శ్రేణిలోని తొలి యుద్ధ నౌక ఐఎన్ఎస్ మాహెను నేడు లాంఛనంగా ప్రారంభించింది. అత్యాధునిక సాంకేతికతతో కూడిన ఈ యాంటీ-సబ్‌మెరైన్ వార్‌ఫేర్ షాలో-వాటర్ క్రాఫ్ట్ రాకతో భారత తీర రక్షణ సామర్థ్యం, జలాంతర్గాములను వేటాడే శక్తి గణనీయంగా పెరగనుంది. దీనిని దేశీయంగా నిర్మించిన సరికొత్త తరం తీరప్రాంత యుద్ధ నౌకగా నేవీ అభివర్ణించింది. ఈ యుద్ధ నౌక నిర్మాణం ‘ఆత్మనిర్భర్ భారత్’ స్ఫూర్తికి నిలువుటద్దం పడుతోంది. ఇందులో 80 శాతానికి పైగా స్వదేశీ పరికరాలు, సాంకేతికతను వినియోగించారు. కొచ్చిన్ షిప్‌యార్డ్ లిమిటెడ్ దీన్ని నిర్మించింది. ఈ ప్రాజెక్టు.. నౌకా నిర్మాణ రంగంలో భారత్ సాధించిన ప్రగతికి, వ్యవస్థల అనుసంధానంలో మనకున్న నైపుణ్యానికి నిదర్శనంగా నిలుస్తోంది. తీరానికి సమీపంలో ఉండే జలాల్లో వేగంగా, శత్రువుల కంటపడకుండా, అత్యంత కచ్చితత్వంతో కార్యకలాపాలు నిర్వహించేలా దీనిని ప్రత్యేకంగా డిజైన్ చేశారు. ఐఎన్ఎస్ మాహెను ప్రధానంగా తీర ప్రాంతాల్లోని లోతు తక్కువ నీటిలో ఆపరేషన్ల కోసం రూపొందించారు. పెద్ద యుద్ధ నౌకలు వెళ్లలేని ఇరుకైన జలాల్లో ఇది సులువుగా కదలగలదు. యాంటీ-సబ్‌మెరైన్ ఆపరేషన్లతో పాటు, తీరప్రాంత గస్తీ, సముద్ర గర్భంలో మైన్‌లను అమర్చడం, నీటి అడుగున నిఘా వంటి కీలక బాధ్యతలను ఇది సమర్థంగా నిర్వర్తిస్తుంది. దీని పొడవు 78 మీటర్లు కాగా, సుమారు 1,100 టన్నుల బరువును మోయగలదు.

గంటకు 25 నాట్ల గరిష్ఠ వేగంతో ప్రయాణించే ఈ నౌక, ఒకసారి ఇంధనం నింపుకుంటే 1,800 నాటికల్ మైళ్ల దూరం ప్రయాణించి, 14 రోజుల పాటు నిరంతరాయంగా విధుల్లో పాల్గొనగలదు. దాదాపు నిశ్శబ్దంగా ప్రయాణించే దీన్ని ‘సైలెంట్ హంటర్’ గా పిలుస్తారు. ఈ నౌకలో అత్యాధునిక స్వదేశీ ఆయుధ వ్యవస్థలను అమర్చారు. ఇంటిగ్రేటెడ్ కంబాట్ మేనేజ్‌మెంట్ సూట్, డీజిల్ ప్రొపల్షన్, అడ్వాన్స్‌డ్ పవర్ మేనేజ్‌మెంట్ సిస్టమ్, మీడియం-ఫ్రీక్వెన్సీ సోనార్, మల్టీ-ఫంక్షన్ సర్వైలెన్స్ రాడార్ వంటివి ఇందులో ఉన్నాయి. తేలికపాటి టార్పెడోలు, మల్టీ-రోల్ రాకెట్ లాంచర్లు, స్వీయ రక్షణ కోసం రిమోట్ కంట్రోల్డ్ 30 ఎంఎం గన్‌తో పాటు, మైన్‌లను అమర్చేందుకు ప్రత్యేక రైళ్లను కూడా అమర్చారు. మలబార్ తీరంలోని చారిత్రక పట్టణమైన మాహె పేరును ఈ నౌకకు పెట్టారు. దీని చిహ్నంపై కలరిపయట్టు యుద్ధ విద్యలో ఉపయోగించే ‘ఉరుమి’ అనే వంగే కత్తి చిత్రాన్ని ముద్రించారు. ఇది చురుకుదనాన్ని, కచ్చితత్వాన్ని, ప్రాణాంతకమైన సామర్థ్యాన్ని సూచిస్తుంది. ఈ నౌక లక్షణాలు కూడా అవేనని నేవీ అధికారులు తెలిపారు. కొచ్చిన్ షిప్‌యార్డ్ నుంచి నౌకాదళం ఆర్డర్ చేసిన ఎనిమిది నౌకల్లో ఇది మొదటిది. మిగిలిన ఏడు నౌకలు 2027 నాటికి నేవీలో చేరనున్నాయి. ఈ శ్రేణి నౌకలు పూర్తిస్థాయిలో విధుల్లోకి చేరాక, పాతబడిన అభయ్-క్లాస్ కార్వెట్‌ల స్థానాన్ని భర్తీ చేస్తాయి. తద్వారా హిందూ మహాసముద్ర ప్రాంతంలో, వ్యూహాత్మక తీర మండలాల్లో పనిచేసే శత్రు జలాంతర్గాములను గుర్తించి, నాశనం చేసే భారత సామర్థ్యం మరింత బలోపేతం కానుంది.

# భూముల డబుల్ రిజిస్ట్రేషన్ లకు చెక్ పెట్టేలా సీఎం రేవంత్ ఫోకస్..

మొదటి పేజి తరువాయి



కీలక నిర్ణయాన్ని తీసుకుంది. ఇప్పటివరకు కేవలం వ్యవసాయ భూములకే పరిమితం చేసిన టైటిల్ విధానాన్ని, ఇళ్ళు, ఖాళీ స్థలాలకు వర్తింపజేయాలని భావిస్తోంది. దీని ద్వారా ఆస్తి యజమానులకు పక్కాగా యాజమాన్య హక్కు పత్రాన్ని అందించాలని లక్ష్యంగా పెట్టుకున్న ప్రభుత్వం ఆ దిశగా కీలక అడుగులు వేస్తోంది. సబ్ రిజిస్టర్ కార్యాలయంలో చోటు చేసుకుంటున్న అవినీతి, అక్రమ రిజిస్ట్రేషన్లు, ప్రభుత్వ భూముల ఆక్రమణ వంటి అనేక అంశాలను సీరియస్ గా తీసుకున్న తెలంగాణ ప్రభుత్వం అవినీతి అక్రమాలకు చెక్ పెట్టాలని భావిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా కోర్టులలో తేలని ఆస్తుల వివాదాలు, సామాన్య ప్రజలు ఇబ్బందులు పడే పరిస్థితులు గమనించిన ప్రభుత్వం రెవిన్యూ రిజిస్ట్రేషన్ల శాఖలను ప్రక్షాళన చేయాలని సంకల్పించింది. ఇందులో భాగంగా కొత్త ప్రతిపాదనలను సిద్ధం చేసింది. రిజిస్ట్రేషన్ ప్రక్రియలో మానవ ప్రమేయాన్ని తగ్గించి అవినీతికి అడ్డుకట్ట వేయాలని భావిస్తున్న ప్రభుత్వం బ్లాక్ చైన్ టెక్నాలజీని ఇందులోకి తీసుకురావడానికి ప్రయత్నాలు చేస్తోంది. ఈ టెక్నాలజీ ద్వారా ఒకసారి ఆస్తి వివరాలు నమోదు చేస్తే, మళ్లీ ఆ ఆస్తిని సదరు వ్యక్తి ఇంకొకరికి డబుల్ రిజిస్ట్రేషన్ చేయడానికి అవకాశం ఉండదు. ఒక వ్యక్తి పేరు మీద అప్పటికే రిజిస్ట్రేషన్ అయిన ఆస్తిని మళ్లీ వేరొకరికి రిజిస్ట్రేషన్ చేయడానికి ఆ వ్యక్తిని సిస్టం అనుమతించదు. ఈ టెక్నాలజీ లో ప్రభుత్వ స్థలాలు, చెరువులు వాటికి సంబంధించిన భూములను, నిషేధిత జాబితాలో ఉన్న ఆస్తుల వివరాలను నిక్షిప్తం చేయడం వల్ల వాటిని ఎవరైనా రిజిస్ట్రేషన్ చేయడానికి ప్రయత్నిస్తే, ఆ సాఫ్ట్వేర్ వెంటనే దానిని తిరస్కరిస్తుంది. దీనివల్ల సబ్ రిజిస్ట్రార్ల ప్రమేయం లేకుండానే అక్రమాలకు చెక్ పడుతుంది.డబుల్ రిజిస్ట్రేషన్లు, ప్రభుత్వ భూముల కబ్జాలను నివారించడానికి సర్వే నెంబర్ బ్లాక్ విధానాన్ని ప్రభుత్వం కఠినంగా అమలు చేయబోతుంది. ఈ కొత్త సిస్టంలో ఒక సర్వే నెంబర్లో ఎంత భూమి విస్తీర్ణం ఉంది.. అందులో ఎంత రిజిస్ట్రేషన్ అయింది.. మిగిలింది ఎంత భూమి ఉంది అనే వివరాలు పక్కాగా ఉంటాయి . ఉన్న భూమి కంటే ఒక గజం కూడా ఎక్కువగా రిజిస్ట్రేషన్ చేయడానికి ప్రయత్నించినా సాఫ్ట్వేర్ వెంటనే ఆ లావాదేవీని ఆపేస్తుంది. ఈ విధానం రియల్ ఎస్టేట్ మోసాలకు కూడా అడ్డుకట్ట వేస్తుంది. ఈ సాఫ్ట్ వేర్ తో రియల్ ఎస్టేట్ వెంచర్ల లో రోడ్లు, పార్కులు వంటి మౌలిక సదుపాయాల కోసం కేటాయించాల్సిన స్థలాన్ని కూడా ప్లాట్లుగా అవి మార్చేస్తున్న దానికి చెక్ పెట్టొచ్చు. ఈ టైటిల్ విధానం అమలులోకి వస్తే భవిష్యత్తులో ఆస్తిపై ఎవరి పేరు మీద ఎక్కడ, ఎంత విస్తీర్ణంలో ఆస్తి ఉందనే పూర్తి వివరాలు ఒకే పత్రంలో అందుబాటులో ఉంటాయి. దీనివల్ల నకిలీ కి చెక్ పడుతుంది. ఆస్తి వివాదాలు బాగా తగ్గుతాయి. ఇక ఈ కొత్త విధానంలో 1983 నుంచి ఉన్న ఈసీ వివరాలను కూడా అనుసంధానం చేస్తారు. దీనివల్ల ఆ ఆస్తి గత 40 ఏళ్లుగా ఎవరెవరి చేతులు మారింది లింక్ డాక్యుమెంట్లు సరిగా ఉన్నాయా లేదా అన్న చరిత్రను కూడా స్పష్టం చేస్తుంది. ఏది ఏమైనా టెక్నాలజీ సహాయంతో ఖాళీ స్థలాలు, ఇళ్ల డబుల్ రిజిస్ట్రేషన్ కు చెక్ పెట్టాలని ప్రభుత్వం భావిస్తోంది.

# సంపాదకీయం

## నల్లకొండ నీడలో అనువాదాల పండగ

అమెరికాలో ఎక్కడికైనా వెళ్ళడం వేరు, అరిజోనాలోని టూసన్ అనే నగరానికి వెళ్ళడం వేరు. మరీ తెలియని భాషలో అసలేమీ తెలియని రచయిత రాసిన పుస్తకం ఏదో చదువుతున్నట్టే అనిపించింది. ఎయిర్ పోర్టులో దిగగానే ఎంతో ఎత్తయిన బలిష్టమైన కొండ బ్రహ్మజెముడు వృక్షాలు చూపుని కట్టిపడేస్తాయి. చుట్టూ వున్న ఎడారిని ధిక్కరించి నిలబడే ఈ వృక్షాలు వాటికవే శిల్పాల్లా కనిపించాయి. ఎయిర్ పోర్టు నుంచి అరిజోనా యూనివర్సిటీకి తీసుకెళ్లిన డ్రైవర్ అహ్మద్‌కి ఈ వూరంటే మహా ఇష్టం. ఎప్పుడో ముప్ఫయేళ్ల కిందట ఆఫ్గన్ దేశం నుంచి తిన్నగా ఇక్కడికే చేరుకున్నాడు అహ్మద్. "అప్పుడు ఇదంతా ఇంకా కొంత ఎడారిలానే వుండేది," అని అతను వచ్చీ రాని ఉర్దూలో అఫ్గానీ యాసలో చెప్తున్నాడు. అప్పటికే ఈ వూరు గురించి కొంత చదివాను కాబట్టి, నాకు వెంటనే అరిజోనా కవి డాన్ హిగిన్స్ కవిత గుర్తొచ్చింది. 'టూసన్' అంటే నల్ల కొండ పాదాల కింది ఊరు అనే అర్థం వుందట. చుట్టూ నల్లగా ఎత్తయిన కోటగోడల్లా నిలబడి వున్న కొండల్ని చూస్తే అలాగే అనిపించింది. "నేను వచ్చినప్పటి నుంచీ ఇప్పటిదాకా చాలా మారిపోయాయి. తప్పదు కానీ, వ్యత్యాసాలు బాగా పెరిగాయి" అంటున్నాడు. పేదరికం ఎక్కువగా వుండే ఫిలాడేల్ఫియా నగరం నుంచి వచ్చిన వాణ్ని కాబట్టి అదేమీ విశేషంగా అనిపించలేదు. చూస్తూ వుండగానే మాకు బస ఏర్పాటు చేసిన యూనివర్సిటీ కాంపస్ లోని హెూటల్ వచ్చేసింది. అప్పటికే అక్కడొక మేళా జరుగుతున్నంత సందడి వుంది. పండగ వాతావరణమే అంతా- నిజానికి అక్కడ వున్న మూడు రోజులూ, ఆ తరవాత అనువాద సభల రెండో భాగం జరిగిన చికాగో యూనివర్సిటీ కాంపస్‌లో వున్న మూడు రోజులూ అదే పండగ వాతావరణం. దేశాదేశాల రచయితలు ఈ అమెరికా అనువాద ఉత్సవాలకి వచ్చారని వాళ్ళ వాళ్ళ ముఖాలు చూస్తేనో, భాషలు వింటేనో తెలుస్తూనే వుంది. ఇన్ని దేశాలూ, భాషల మధ్య 'తెలుగు' అంటే ఏమిటన్న ప్రశ్న ఎప్పటిలానే నన్ను నిలదీస్తోంది. దాదాపు యాభై యేళ్లుగా ఎక్కడా ఆగకుండా అనువాదాల మీద పనిచేస్తున్న సంస్థ %-% అమెరికన్ లిటరరీ ట్రాన్స్ లెటర్స్ అసోసియేషన్ (ఆల్టా). ఈ ఏడాది మొట్టమొదటిసారి వాళ్ళు వాళ్ళ భాషల జాబితాలో తెలుగుని కలిపారు. అనువాదకులు మాత్రమే కాకుండా, యూనివర్సిటీ స్థాయిలో అనువాదాల చుట్టూ కోర్సులు చెప్తున్న వాళ్ళని నిర్వాహకులు ఆహ్వానించారు. ఈ రెండింటిలోనూ నా పాత్ర పరిమితమే. టూసన్‌లో జరిగిన సదస్సుల్లో ఎక్కువ భాగం యూరోపియన్ భాషలే. దక్షిణాసియా నుంచో, ఇండియా నుంచో వచ్చిన వాళ్ళని వేళ్ళ మీద లెక్కపెట్టాల్సిందే. ఆ కొద్ది మంది కూడా బంగ్లాదేశ్ లేదా పాకిస్తాన్. ఇండియా నుంచి వచ్చిన వాళ్ళలో కన్నడ నుంచి వివేక్ షాన్ బాగ్ అనువాదాలు చేసిన శ్రీనాథ్ పేరూర్, కాశ్మీరీ రచయిత అజర్ వాని, తెలుగు నుంచి నేను మాత్రమే వున్నాం. ఒకరు బంగ్లా నుంచి, మరొకరు పాకిస్తాన్ నుంచి, హిందీ భాష కోసం ప్రసిద్ధ అనువాదకురాలు డైసీ రాక్ వెల్ వున్నారు. అందువల్ల, మూడు రోజుల పాటు జరిగిన ప్రతి సెషన్ లోనూ ఎంతో కొంత మాట్లాడక తప్పలేదు. తెలుగు మాత్రమే కాకుండా, దక్షిణాసియా సాహిత్య పాఠాలు చెప్పే అధ్యాపకుడిగా హిందీ, ఉర్దూ భాషల అనువాదాల ప్రాముఖ్యాన్ని కూడా చెప్పాలని నిర్వాహకులు ముందే చెప్పారు. ఇది అంత తేలిక కాదు కానీ, చాలా మటుకు తెలుగు కేంద్రంగానే ఎక్కువ మాట్లాడాను. ఈ వారం రోజుల సభల్లో నా మొదటి ప్రతిపాదన: లిఖిత సాహిత్యాల మీద వున్న శ్రద్ధ మౌఖిక సాహిత్యాల మీద లేనే లేదని! ఇదేమీ కొత్తది కాదు కానీ, అక్కడ వున్న ఎక్కువ మందికి ఆ విషయం అంత బలంగా చెప్పడం నచ్చినట్టుంది. కీలకోపన్యాసాలిచ్చిన ఇద్దరు ముగ్గురు ప్రసిద్ధులు వాళ్ళ వాళ్ళ ప్రసంగాల్లో నా ప్రతిపాదనని హాయిగా ప్రస్తావించడమే కాకుండా, ఈ మూడు రోజులూ నేను ఎక్కడ కనిపిస్తే అక్కడ చాలా సేపు మాటల్లోకి దింపారు. నా అభిప్రాయాల్లోంచి చాలా శ్రద్ధగా తీసుకున్న నోట్సులు చూపిస్తూ, ఒక్కో విషయం ఆరాతీశారు. తెలుగుకి సంబంధించినంత వరకూ తెలంగాణ సాయుధ పోరాటం తరవాత మౌఖిక సాహిత్యాల మీద పెరిగిన ఆసక్తి గురించి వివరంగా చెప్పాల్సి వచ్చింది. అలాగే, రాయలసీమ, ఆంధ్ర ప్రాంతాల్లో వివిధ స్థానిక ఉద్యమాల చరిత్రలో ఈ మౌఖిక సాహిత్యం ఎలా భాగమైందో కూడా చెప్పుకొచ్చాను. సాహిత్య సృజనలో వుండే అనేక భాషల జమిలి (హైబ్రిడ్) తత్వాన్ని అనువాదాల్లోకి తీసుకురావాల్సిన అవసరం వుందన్నది నా రెండో ప్రతిపాదన. ఇది కూడా మంచి చర్చకి తావిచ్చింది. శ్రోతలు దీనికొక ఉదాహరణ అడిగినప్పుడు తెలుగు- దఖనీ ఉర్దూతో పాటు, రాయలసీమలో తెలుగూ, కన్నడ భాషల హైబ్రిడ్ సృజనలోంచి కొంత వివరించాను. ఇక మూడో ముఖ్యమైన ప్రతిపాదన: ప్రపంచ భాషల పటంలో తెలుగు కానీ, దఖనీ కానీ ఎక్కడ నిలుస్తాయో, కలుస్తాయో చెప్పడం! మొదటి నించీ ఈ రెండు భాషలకూ ఒక అంతర్జాతీయ నెట్‌వర్క్ వుందని నా వాదన. సంస్కృతం నుంచి విడివడ్డాక తెలుగులో, అలాగే పర్షియన్ నుంచి విడివడ్డాక దక్షిణాది ఉర్దూలో ఇది బలంగా కనిపిస్తుంది. సాహిత్య సంస్కృతికి ప్రపంచం అనే ఇరుసు కాకుండా, స్థానికత అనే కేంద్రం నుంచి చూసినప్పుడే ఈ ప్రాపంచికత అర్థమవుతుంది. ఆ దృష్టి నుంచి చూస్తే ప్రపంచ భాషల నుంచి అనువాదాలు ఎంత అవసరమో, మరీ స్థానిక భాషల నుంచి ఇంగ్లీషులోకి, ఇతర పెద్ద యూరోపియన్ భాషల్లోకి కూడా అనువాదాలు వెళ్ళాల్సిందే. ఈ అనువాదాల్లోంచి టూసన్ లాంటి కొత్త ప్రదేశమైనా, ఆఫ్ఘన్ లాంటి ఇతర భాష అయినా చిరపరిచితమయ్యే కొత్త పుస్తకాలే అవుతాయి. ముఖ్యంగా చికాగో యూనివర్సిటీ కాంపస్‌లో జరిగిన సదస్సుకి ముగింపు మాటలు చెప్పే అవకాశం నాకు దొరికింది. "సాహిత్యంలో సృజన ఎంత ముఖ్యమో, అనువాద సృజన అంతే ముఖ్యం.

## పసిడి రేఖలు విసిరి....

బాపూ గారికి భయభక్తులతో ఉత్తరం రాసి మనవి చేస్తే భక్త సులభుడైన దేవునికి మల్లే టకాలున బొమ్మ గీసి పంపించేవారు. 'చంద్ర గారూ... బొమ్మ కావాలండీ' అనంటే తన సిగ్నేచర్ మందహాసంతో 'అలాగే' అని, మనకు కావాల్సిన టైము లోపల కన్నా తాను ఇవ్వాల్సిన టైము లోపు ఇచ్చేసేవారు. హైదరాబాద్ పంజగుట్టలో ఆఫీసు పెట్టుకుని ఉండే కరుణాకర్ ధోరణి పూర్తిగా వేరే. కథో, నవలో, సీరియల్ భాగమో ఇప్పుడు ఇస్తే మధ్యాహ్నానికి బొమ్మ రెడీ. వెళ్లి తీసుకోవడమే. బాలీ గారు, గోపీ గారు, శీలా వీర్రాజు గారు పాత కాపులుగా ఉండి తమ రెగ్యులర్ పద్దుల్లో కొత్త బొమ్మలను జమ చేసుకుంటూ వెళ్లేవారు. ఇక ఆర్టిస్ట్ మోహన్ స్కూలు వేరే. ఈ క్షణమే కుంభవృష్టి కురవనూ వచ్చు... లేదా ఎప్పుడు కురుస్తుందా అని ఎదురు చూసేలా చేయనూ వచ్చు. మోహన్ బొమ్మలు అనూహ్య కటాక్షానికి తార్కాణాలు. ఇడ్లీ కంటే చట్నీ బాగున్నట్టు ఈలోపు మోహన్‌తో కంపెనీయే ఎక్కువ మందికి ఇష్టంగా ఉండేది. కవులకు, రచయితలకు తెలుగునాట రెమ్యూనరేషన్ మీద ఏ కోశానా ఆశ లేదు. ఎందుకంటే అది ఇవ్వరు. ఇచ్చినా అల్లరి చేసే పిల్లాడికి బెల్లమ్ముక్క పెట్టినట్టే. కాని వారు ఆశించే, ఆనందించే సంగతొకటి ఉంది. తాము రాసిన కవితకో, కథకో మెరుగైన దృశ్యరూపం ఇచ్చే చిత్రాన్ని చూడగలగడం. ఒక ఉత్తమమైన కవి, రచయిత తాను రాసింది పాఠకులకు అర్థమై స్పందన పొందేలోపు తమ రచనలోని అంతరార్థాన్ని ఎక్స్టెండ్ చేస్తూ చిత్రకారుడు బొమ్మ గీస్తే, ఆ బొమ్మతో రచన అచ్చయితే ఇక ఆ పూటకు భోజనం చేయరు. అదే వారి సంబరపు విందు. అద్దో అలాంటి చిత్రకారులు గత కాలంలో ఎక్కువ శాతం ఉండేవారు. సాహిత్యం తెలిసి, రేఖలు తెలిసి, సాహితీ రేఖలు గీయగలిగిన వారు. పత్రికలు తెరిచినా, పుస్తకాల ముఖచిత్రాలు చూసినా ఆయా రచనల వైపు పాఠకులను ఆకర్షించేలా ఎంతో మేలిమి చిత్రాలను తీర్చిదిద్దేవారు. సినిమాలకు పోస్టర్ మల్లే రచనలకు వీరి బొమ్మ. ఆర్థిక ఇబ్బందులుండి, ప్రచురణకు సాంకేతిక సహాయం అంతగా లేని రోజుల్లో కవులూ, రచయితలకు చిత్రకారుల బొమ్మలే పెద్ద ఊరట. ఫలానా చిత్రకారుడు నా కథకు బొమ్మ వేశాడు తెలుసా అని రచయిత గర్వంగా చెప్పుకుంటే, ఫలానా రచయిత కథకు నేను బొమ్మ వేశాను తెలుసా అని చిత్రకారుడు గొప్పగా చెప్పుకునే సందర్భాలు ఉండేవి. పరస్పర ప్రోత్సాహకరంగా తెలుగు సాహిత్యం వర్ధిల్లిన కాలం అది. ఇప్పుడు కవులకు, రచయితలకు పుస్తకాలు ప్రచురించడం అతి సులువు. పిండి కొద్దీ రొట్టె అన్నట్టు డబ్బు కొద్దీ కాపీలు ఇచ్చే 'ప్రింట్ ఆన్ డిమాండ్' వచ్చాక పూర్తి ఆటే మారిపోయింది. వారానికి పది పుస్తకాలు అచ్చేయ్యే చోట వంద పుస్తకాలు అచ్చవుతున్నాయి. ఒకటీ అరా పబ్లిషర్ల సంఖ్య నుంచి ప్రతి



నవ కవీ, యువ రచయితా పబ్లిషర్‌గా మారే సన్నివేశం అరుదెంచింది. తెలుగు పబ్లికేషన్ రంగం ఇంత కళగా ఎప్పుడూ లేదు. కాకుంటే ఒకటే వెలితి. పసిడి రేఖలు విసిరి కనుమరుగైపోయిన ఆ చిత్రకారులు ఎక్కడా? ఉన్న కొద్దిమంది చాలా బిజీ. డిసెంబర్ నుంచి బుక్ ఫెయిర్‌ల సీజన్. ఎందరో సాహితీకారులు, పబ్లిషర్లు వందల కొలది పుస్తకాలను అచ్చెత్తించే పనిలో ఉన్నారు. అయితే తమ పుస్తకాల్లోని సారాన్ని అర్థం చేసుకుని అర్థవంతమైన బొమ్మ ఇచ్చే చిత్రకారుల కొరతతో బాధ పడుతున్నారు. తోట తరణి అంటారు%-% సెట్‌ను గీసి చూపే ఆర్ట్ డైరెక్టర్ వేరు, చేసి చూపే ఆర్ట్ డైరెక్టర్ వేరు అని. కేవలం బొమ్మ వేసే వారికి డిజైన్ పరిమితి... డిజైన్ చేయగలిగే వారికి బొమ్మ పరిమితి... ఈ రెండూ వచ్చిన వారికి సమయ పరిమితి విపరీతంగా ఉంది. దాంతో ఈ సీజన్ అంతా కృత్రిమమైన ఏఐ బొమ్మలతో తెలుగు పుస్తకాలు కిటకిటలాడబోతున్నాయి. మల్లెలూ, కాగడాపూలూ ఒకలాగే ఉన్నా రెండూ ఒకటి కాబోవు. మంచి రచనకు మేలిమి చిత్రకారుడి కుంచెపోటు తెచ్చే బలం కావాలి. సముద్రం ఉన్న చోట లైట్‌హౌస్ వెలగాలి. నేడు మన వద్ద లిటరేచర్ ఫెస్టివల్స్, యూత్ ఫెస్టివల్స్ బాగా జరుగుతున్నాయి. కాని జరగాల్సింది 'ఇలస్ట్రేటర్స్ ఫెస్టివల్'. కొత్తతరం రేఖాచిత్రకారుల కోసం ఏం చేయవచ్చో ఆలోచించాలి. బాపూ రమణీయం వలే తెలుగు రాత, తెలుగు రేఖ జమిలిగా వర్ధిల్లాలి.

## ఆధునిక తెలుగు సాహిత్యంలో తొలి దళిత కథానాయకుల ఆవిర్భావం

కథానాయకుడే కావ్యానికి మూలాధారం. అటువంటి ఉత్తమ కథానాయకుడి లక్షణాలు ఎలా ఉండాలో వందల ఏళ్ల క్రితమే అలంకారికులు నిర్వచించారు. చక్కని రూపాన్ని కలిగి, విద్యావంతుడై, పరిపాలనా దక్షత కలిగి, ధర్మాచరణ పట్ల ఆసక్తి కలిగి ఉండాలని చెప్పారు. ఈ లక్షణాలకు అనుగుణంగానే ప్రాచీన కావ్య కథలన్నీ రూపుదిద్దుకున్నాయి. అయితే, ఆధునిక సాహిత్య దశ ప్రారంభమైన తర్వాత కావ్య కథానాయకుల రూపురేఖలు మారిపోయాయి. ఆకాశం నుంచి ఊడి పడాల్సిన కథానాయకుడు మట్టి నుంచి పుట్టాడు. అతి సామాన్యులు, నిరుపేదలు, అభాగ్యులు కూడా కథానాయకులయ్యారు.

### తొలి మాదిగ కథానాయకుడు..

ఆధునిక సాహిత్యంలో సంస్కర్తల రంగ ప్రవేశంతో ఈ మార్పు సంభవమైంది. దళిత కవుల రాకతో ఈ మార్పు మరింత విస్తరించింది. అంటరానివారు కూడా కథానాయకులయ్యారు. ఇది ఆ నాటికి విప్లవాత్మకమైన మార్పు. ఈ కథానాయకులు ప్రశ్నగా నిలిచి, అంతులేని మార్పును ఆకాంక్షించి, సమాజానికి సందేశాన్ని అందించి, గాంధేయమార్గమే ఉత్తమమన్నారు. అటువంటి ఇద్దరు కావ్య కథానాయకుల గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఇప్పటికీ ఉంది.'నవ సంధ్య' కావ్యం సుమారు తొంభై ఏళ్ల క్రితం నాటిది. ఊరికి దూరంగా నివసించే ఓ అభాగ్యుడు ఈ కావ్యానికి కథానాయకుడు కావడం ఆశ్చర్యపరిచే విషయం. చిరకాలం నుంచి సంఘంలో పతితులుగా బానిసలుగా చూడబడే అనాథల కోసం ఈ కావ్యం రాయబడిందని నాంది వాక్యంలో కవి బీర్నీడి మోషే (1892 - 58) ప్రస్తావించారు.

### అంటరానివాడిని కథానాయకుడుగా చేసి..

'గుంటూరు నగరి / కోరగానున్న యొక్క పల్లెటూరిలోన / వానమొనరించు మాదిగ వాడొకండు..' అంటూ కావ్యం ప్రారంభమవుతుంది. కులాన్ని ప్రస్తావిస్తూ ఓ మాదిగను కథానాయకుడిగా చేసిన తొలి కావ్యం ఇదే కావచ్చు. కావ్యంలోని కథ విషయానికొస్తే పీడిత జాతికి చెందిన కథానాయకుడు తన స్వప్నంలో స్వర్గలోకం దాకా ప్రయాణిస్తాడు. తనకు విముక్తి ప్రసాదించమని సృష్టికర్తను వేడుకుంటాడు. కానీ, అతనికి అక్కడ నిరాశే మిగులుతుంది. తిరిగి వచ్చిన అతన్ని భారతమాత ఆప్యాయంగా ఆదరించి అక్కున చేర్చుకుంటుంది. అంతలో అతని కల చెదిరిపోతుంది. తను కన్నకల నిజమే అనుకొని ఆవేశంతో ఆ అభాగ్యుడు దగ్గరలోని గుడిలోకి ప్రవేశిస్తాడు. అతన్ని పీఠాధిపతులు అడ్డుకొంటారు. గాంధీజీ ఆగమనంతో పరిస్థితులన్నీ చక్కబడి ఆ అభాగ్యుడికి దేవాలయ ప్రవేశం లభిస్తుంది. కథ సారాంశం ఇంతే. పంచములని పిలవబడే వారికి ఒక మహెూన్నతమైన చరిత్ర ఉన్నదని, అది గుర్తించి కుల విషయక తారతమ్యాలు వలదని హితవు పలుకుతాడు. సుమారు 85 సంవత్సరాల క్రితం భావకవితావేశంతో



ఉన్న రోజుల్లో ఓ మట్టి మనిషిని, అమాయకుడైన అంటరానివాడిని కథానాయకుడుగా చేయడం కవి ప్రతిభకు నిదర్శనం.

### మరో కథానాయకుడు పెద్ద మాదిగ

తొంభై ఏళ్ల క్రితం నాటి దళితుల స్థితిగతులను కళ్లకు కట్టినట్లు చూపించే కావ్యం 'కన్నీటి కబురు'. ఈ కావ్యంలో ఇద్దరు కథానాయకులు కనిపిస్తారు. ఒకరు పెద్ద మాదిగ దిబ్బడు, మరొకరు అతని కుమారుడు రాయడు. అత్యంత పేదరికంలో మగ్గిపోతూ వివక్షను ఎదుర్కొనే సమూహాల స్థితిగతులు ఈ కావ్యంలో కళ్లకు కట్టినట్లు కనిపిస్తాయి. ఈ కావ్యాన్ని చదివిన వారికి రచయిత గద్దల జోసఫ్ (1908 - 71 ) తాను కళ్లతో చూసిన, విన్న వాస్తవాలనే కావ్య కథాంశంగా తీసుకున్నట్లు అర్థమవుతుంది. ఊరికి దూరంగా ఉండే ఓ మాదిగ పల్లె వర్ణనతో కన్నీటి కబురు కావ్యం ప్రారంభమవుతుంది. ప్రాచీన కావ్యాలలో అందమైన నగర వర్ణనను గమనిస్తాం. దీనికి భిన్నంగా మాదిగ పల్లె వర్ణన ఈ కావ్యంలోనే చూస్తాం.

### భావితరాలు మారాలంటే..

ఇలా ఓ మాదిగ పల్లెను వర్ణించిన తీరు మరే ఇతర కావ్యాలలోనూ కనిపించదు. 'ఆ పల్లె ప్రజల కంచాలలో ఈగలు ఝుమ్మని గానం చేస్తూ రోతపుట్టిస్తుంటాయి. ఆ పల్లె వాసులకు దుఃఖం తప్ప సంతోషం ఎక్కడిది ?' అంటూ కవి వర్ణన పేదల జీవితాలను కళ్లముందు ఉంచుతుంది. కావ్యంలో మొదటి కథానాయకుడు దిబ్బడు ఆ పల్లెలో పెద్ద మాదిగ. చెప్పులు కుడుతూ జీవనాన్ని సాగిస్తుంటాడు. తనలా తన కుమారుడు రాయడు జీవించకూడదని, చదువుకోవాలని వారి ముందు తరాలు మారాలని కోరుకుంటాడు. కానీ, రాయడికి చదువు చెప్పడానికి నిరాకరిస్తారు. ఇది విషాదాంత కావ్యం. ప్రధాన పాత్రల ద్వారా కవి ఎన్నో ప్రశ్నలు లేవనెత్తుతారు. చదువు విలువ చెప్పి అంటరాని వారు అక్షరాస్యత సాధించిన నాడే భావితరాలు మారతాయని బోధిస్తారు. ఈ కావ్యంలో కథానాయకుడు అత్యంత నిరుపేద, అంటరానివాడు, అణగారిన వర్గాల ప్రతినిధిగా అభ్యుదయ భావాలు కలిగి ఉండటం గొప్ప విషయం.

### ఈ కథానాయకుల పుట్టిల్లు పల్నాడు

నవ సంధ్య రాసిన బీర్నీడి మోషే, కన్నీటి కబురు రాసిన గద్దల జోసఫ్ కవులు పల్నాడు ప్రాంత వినుకొండ వాసులు. వీరిద్దరూ మహాకవి గుర్రం జాషువాకు సమకాలికులు కావడం విశేషం. తెలుగు ఉపాధ్యాయులుగా పని చేస్తూ కావ్యరచనతో సమాజాన్ని చైతన్య పరుస్తూ గాంధీజీ హరిజనోద్యమంలో పాల్గొంటూ అభ్యుదయ భావాలు కలిగిన కవులు వీరు. తెలుగు సాహిత్య చరిత్రలో వీరు తొలితరం దళిత కవులుగా స్థానాన్ని సంపాదించాడు. వీరు స్పృశించిన కావ్యాలు, సృష్టించిన కథానాయకులు తదనంతర దళిత కవులకు ఆదర్శంగా నిలిచాయి.

## వీరసానికి సరసంపు సమాధానం

శుకుడు పరీక్షిత్తుతో- రాజా! అంతట అయ్యిందు వదన రుక్మిణి ఇందీవర శ్యాముని- కృష్ణచంద్రుని ఎగ్గులు- అనాదరపు అమంగళ వాక్యాలు విని సిగ్గుపడి, మందహాసంతో కూడిన క్రీగంటి చూపులతో గోవిందుని అందమైన ముఖారవిందాన్ని సందర్శిస్తూ ఇలా పలికింది%ౌ% మురహరా! నీవు నిరవధిక- అనంత తేజోమూర్తివి. నీవన్నమాట ఉన్నమాటే! సృష్టికే ఏకైక ఏలికవైన స్వామీ! ఏ దృష్టితో పరికించినా నీకు నాకు పోలిక లేనే లేదు. ఆపన్న శరణ్యా! వెలకట్టలేని జ్ఞాన, ఐశ్వర్య, సుఖ, బలాది సద్గుణాలన్నీ నీలోనే నెలకొని ఉన్నాయి. నీవు నలువ- బ్రహ్మాదులకు కూడా ఈశ్వరుడవు- పరబ్రహ్మవు. అగుణుడవు- గుణాతీతుడవు. సకల కళలకు ఆదిగురుడవు. జగద్గురుడవైన నీవెక్కడ? త్రిగుణ స్వభావ నగు ప్రకృతినైన నేనెక్కడ. విజ్ఞులు- వివేకవంతులు, భక్తులు%ా% నీవే గతివని, నీ కొరకే, నీ యందే రతి- ప్రేమభక్తి కోరి, నీ పదపద్మాలు వెతికి పట్టుకుంటారు. 'సతాం గతిః'- సత్పురుషులకు గతియైన వాడా! ఇక నా సంగతి? సకాములైన అజ్ఞులు సిరి సంపదలు కోరి నా పాద వారిజా (కమలా)లను ఆశ్రయిస్తారు. రూక్షమైన సామ్యబుద్ధిగల అనంత జీవకోటికి ఆరాధ్య- పూజనీయురాలనైన నేను, అకాముడవై, మోక్ష కాంక్షులచే ఆకాంక్షింపబడే నీకెలా సాటి రాగలను? భద్ర పురుషా! క్షుద్ర రాజులకు భయపడి సముద్రాన్ని ఆశ్రయించానని అన్నావు కదా! అదేంటి స్వామీ? 'యద్బిభేతి స్వయం భయం'- నువ్వంటే భయానికే భయమే! నీ స్వరూపమే 'అభయం' కదా! ఈ మీ భయం మాయా విడంబనం- నటన మాత్రమే.. మహాత్మా! మీ సద్గుణ భూతి- సంపద (అగుణులకు, అపాత్రులకు) దానం చేయబడుతుందనే భీతి- భయంతోనో లేక శంకతోనో కాబోలు, ఓ నిష్కలంకా! నువ్వు ఎవ్వరికీ అందకుండా పాల సంద్రంలో పులుగురేడు- పన్నగేంద్రు (గరుడు)ని శయ్యపై పవ్వళించి ఉన్నావు గదయ్యా! అపవర్గ- మోక్షస్వరూపా! ఇక దుర్గాశ్రయణం- ద్వారకలో కోటను ఆశ్రయించడమంటావా? (శబ్దస్పర్శరూప రసగంధ)- విషయాలనే రాజులకు వెరచినట్లుగ, వారధి (సాగరం) వంటి విషయాకార రహితమై, అగాధమైన హృదయమనే అంతస్సముద్రంలో గుణస్పర్శ లేకుండా అసంగివై చైతన్య ఘనుడవై అద్వితీయంగా నిశ్చలంగా ప్రకాశిస్తూ ఉంటావు. దివ్య తేజోమయా! రజో (గుణ) మూర్తులైన రాజులకు నిన్ను చేజిక్కించుకోవడం- భజించడం సాధ్యమవుతుందా? ఇక, బలవంతులతోడి పగ- విరోధమంటావా? నగధరా! బహిర్ముఖాలై బలవంతాలైన ఇంద్రియాలు కలిగిన వారికి, ఇంద్రియ వశులకు, ఓ అంతర్యామీ! నీవు గోచరించవు. అందుకే వారు నిన్ను ద్వేషిస్తూ నిందిస్తారు. ఇందులో వింత ఏముంది? పోతే, రాజ సింహాసన అర్హత-



శాసన యోగ్యత లేదన్నావు. అదీ సమంజసమే! (ద్వితీయ స్కంధం, పోతన).. 'శ్రీదేవికి, భూదేవికి, యజ్ఞానికి, ప్రజలకు, ప్రజ్ఞ- బుద్ధికి, యాదవ వర్గానికి, వెయ్యేల సర్వ జగత్తుకీ పతి, గతి అయిన భగవంతుని సేవిస్తా'. 'పతిం విశ్వస్య ఆత్మేశ్వరం..' ఈ విశ్వానికే మీరు అధిపతులైతే, వాసుదేవా! మీకు ఈ లోకంలోని క్షుద్ర, పరిచ్ఛిన్న- పరిమిత రాజ్య సింహాసనాలు ఉంటే ఏమి? లేకుంటే ఏమి? పూర్వం మీ కోసం ఎందరు ధాత్రీశులు- రాజులు తమ రాజ్యాలు త్యజించి అడవులను ఆశ్రయించి తపస్సుతో తరించలేదు? అయినా, భక్తుల హృదయాలే మీకు అనురక్తి కలిగిన సింహాసనాలు! ప్రోడా (చతురా)! మా జాడలు ఎవరికీ తెలియవన్నారు- 'గూఢో గభీరో గహనో గుప్తః చక్రగదా ధరః' (విష్ణు సహస్ర నామాలు). బృందారక వంద్యా! అది కూడా యుక్తమే! మీ దివ్య పాదారవింద చింతనామృత పాన విశేష మత్త చిత్తులైన, మీ కొరకు నిత్తెమూ- నిరంతరం అన్వేషించు మునిసత్తములంత వారికే మీ మార్గం గూఢం- అగోచరం, అంతుపట్టనిది. కాగా, ఆపాద మస్తకం అజ్ఞానం నిండిన ద్విపాద పశువుల సంగతి చెప్పేదేముంది? మా భావం ఎఱుక పడదన్నారు. భూత భావనా! మీ భాగవతుల- భక్తుల ఊహలే అలౌకికాలు- అగమ్యగోచరాలు అయి ఉండగా, ఓ భగవంతా! మీ ఊహలు- సంకల్పాలు మా వంటి మోహావిష్టులకు, ఆహా! కేవలం అపోహలే- భ్రమలే కావా? తప్పుటూహలే అవుతాయి కదా! ఘనాఘన సుందరా! 'మేము అకించనులం, అకించన ప్రియులం. అందుకే గుణాఢ్యులు- సద్గుణాలలో అధికులు తప్ప ధనాఢ్యులు మమ్ము గణించరు- లెక్కపెట్టరు' అన్నారు. 'మత్తః పరతరం నాన్యత్కించి దస్తి'- (గీత)- మీకన్నా అన్యం- ఇతరంగా కించిత్తు కూడా లేదు కాన, మీరు నిజంగా అకించనులే- ఏమీ లేనివారే! పరమార్థంలో.. మీరు శ్రీపతులు, శ్రీనిధులు, శ్రీధరులు, శ్రీకరులు. బ్రహ్మాది దేవతలు లోకులచే బలులు గ్రహించి అవి మీకు సమర్పించుకుంటారు. కాన, మీ కన్నా 'శ్రీమతాం వరః' సృష్టిలో శ్రీమంతులలో శ్రేష్ఠుడు వేరొకడున్నాడా? అనాథ నాథా! దీనులు, అనాథలు- నిరుపేదలు నావారని అన్నారు. దయాసింధో! నిజమే, దిక్కులేని వారికి మీరు కదా ఆత్మ బంధువులు. కలిమి, బలిమి కలవారు మాతో చెలిమి చెయ్యరన్నారు. ఇదీ అక్షర సత్యమే. ధన బల మదాంధులకు ఇంద్రియ తృప్తే, ఏకైక లక్ష్యం. శక్తిమంతులమని విర్రవీగు అహంకారులు మిమ్ము ఆశ్రయించరు. జగత్తే సత్యమను చిత్తం కలవారు మిమ్ములను అర్చించరు. 'ఇందువదనా! నన్నే ఎందుకు పొందాలని అనుకున్నావు' అని అడిగారు. ఓ దేవాధిదేవా! నీ కనుబొమలు ముడిపడినంత మాత్రాన, సిరులు- వైభవాలు మసిబారి- పస చెడి, నల్దెసలు చెదిరి, బెదరిపోయే సురజ్యేష్ఠుడు- బ్రహ్మదేవుడు, పరమేశ్వరుడు, అమరేంద్రుడు మొదలైన దేవతలందరినీ నా డెందం- హృదయం తిరస్కరించింది. అలాంటిది, 'శిశుపాల జరాసంధ, దంతవక్త్ర, పౌండ్రకాది అధికార రోగ పూరిత బధిరాంధక' శవాల గురించి చెప్పనేల? కరి వరదా! నా మనసు మిమ్ము వరించింది. మీ ధనుసు టంకారంతోనే సకల అరి- శత్రు రాజులను జయించి, కేసరి- సింహం మృగాలను పారద్రోలి తన భాగాన్ని- వంతును సొంతం చేసుకున్నట్లు, తిరుగులేని పరాక్రమంతో, ఓ ఉరుక్రమా! మీరు నన్ను పరిగ్రహించారు. తమ అవ్యాజ- అకారణ కరుణ, నా అదృష్టం! వాసుదేవా! నన్ను తమ దాసీగా అంగీకరించారు. కంసారీ! సాంసారిక జీవులందరూ కాలాధీనులు, మృత్యుగ్రస్తులు. వారితో వివాహ బంధమేమిటి? అశరణ శరణా! మీ చరణ దాసీత్వం స్వీకరిస్తా. అంతేకాక, కరుణావరుణాలయా! మీ చరణారవింద మకరందాన్ని ఆనందంగా ఆస్వాదించే నేర్పుగల తేటి- తుమ్మెద వంటి తేటి కంటి (నల్లని కనురెప్పలు గల సుందరి), చర్మంతో కప్పబడిన, రక్తమాంస మల మూత్రాది దుర్గంధ పదార్థాల మూట లాంటి, కాటి పాలయ్యే జీవచ్ఛవం- అశివమైన నరాధముణ్ని- నడపీనుగుని ఏ వధూటి- భామిని అయినా ఏటికి కామిస్తుంది? పురుషోత్తమా! మీరు ఆత్మారాములు, పూర్ణకాములు- నిష్కాములు కనుకనే ఉదాసీనులు, అనాసక్తులు. భువన సుందరా! నా సౌందర్యం, గుణాల పట్ల మీ దృష్టిపోదు. ఆపన్న ప్రసన్నా! 'నన్ను అనుసరించు వారు విపన్నులు- ఆపదల పాలవుతార'ని అన్నారు కదా! ప్రాచీనులైన పృథు, భరత, యయాతి, ప్రియవ్రత, గయాదులు

# వైఎస్సార్ సీపీ 91 వ వార్డు పరిశీలకులుగా ఆళ్ళ పైడిరాజు



**అక్షర విజేత :** గోపాలపట్నం::జివిఎంసి 91 వ వార్డు వైఎస్సార్ సిపి పరిశీలకులుగా వైఎస్సార్ సిపి సీనియర్ నాయకులు,కొత్తపాలెం పిఏసిఎస్ మాజీ చైర్మన్ ఆళ్ల పైడిరాజు ను పార్టీ అధిష్టానం నియమిస్తున్నట్లు గా పశ్చిమ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే మల్ల విజయప్రసాద్ తెలిపారు,ఈ సందర్భంగా పైడిరాజు మాట్లాడుతూ నాకు ఈ బాధ్యతలు అప్పగించిన జగన్మోహన్ రెడ్డి గారికి అలాగ మల్ల విజయప్రసాద్ గారికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను అన్నారు, అలాగే ఆళ్ల పైడిరాజు ను మల్ల విజయ ప్రసాద్ కండువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు.

# మహిళాభివృద్ధికి అభిషేకం ఫౌండేషన్ శ్రీరామరక్ష..

మహిళలకు అండాదండా అన్ని తానై సేవా దృక్పథంతో ..

ఫౌండేషన్ స్థాపించిన తక్కువ సమయంలో ఎక్కువ సేవా దృక్పథం కనపరుస్తూ..

శభాష్ అభిషేక్ రెడ్డి అంటూ నేటిజెన్ల ప్రశంసలు వెల్లువ






**అక్షర విజేత** ః నెల్లూరు బ్యూరో : సహజంగా నేటి సమాజంలో ఆడవారిని అనాది కాలం నుండి వంటింటికే పరిమితమనే ఆనవాయితీగా వస్తున్న ఆచారాన్ని వారి యొక్క తలరాతలను మార్చే దిశగా.. మహిళల యొక్క అభివృద్ధికి పెద్ద పీట వేసే దిశగా.. వారిలోదాగి ఉన్న నైపుణ్య కళలను ప్రతిభను వెలుపలకు తీసి మహిళలు వారి కాళ్ళ మీద వారు నిలబడి నేటి సమాజంలో పురుషులకు ఏమాత్రం తక్కువకారని పురుషులకు సమానంగా వారి కాళ్ళ మీద వారు జీవించగలరని వారికి అండాదండా అన్ని తానై వారికోసం ఏదో ఒకటి చేయాలనే దృఢమైన సంకల్పంతో ఒక అడుగు ముందుకు వేశాడు మానవత్వంతో కూడిన మహానుభావుడు.. ఆయన మరెవరో కాదు అభిషేకం ఫౌండేషన్ అధినేత అభిషేక్ రెడ్డి. తాను పెరిగిన వాతావరణంలో మహిళల పట్ల చులకన భావంతో చూసే మానవత్వంను గమనించిన ఆయన మహిళలు పురుషులకు ఏమాత్రం తక్కువకారని వారిలో కూడా అనేక నైపుణ్య కళలు దాగి ఉంటాయని వాటిని ప్రేరేపించి ఒక అడుగు ముందుకు వేపించే దిశగా శ్రమిస్తే వారు కూడా నేటి సమాజంలో తలెత్తుకుని అడుగులు వేయగలరని నమ్మారు.. నమ్మకాన్ని నిలబెట్టాలనే బాధ్యతాయుత సహృదయంతో అభిషేకం ఫౌండేషన్" సేవో పర్మో ధర్మ" అనే స్వచ్ఛంద సేవా సంస్థను నెలకొల్పి అందులో మహిళలకు టైలరింగ్ శిక్షణను టైలరింగ్ ట్రైనర్ పర్వీన అనే వారిని నియమించి మహిళలకు ఉపాధిని కల్పించే దిశగా ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని.. అదేవిధంగా టైలరింగ్ నేర్చుకున్న మహిళలకు తన సొంత నిధులు వెచ్చించి మరి కుట్టు మిషన్లు తీసి ఇచ్చి వారికి ఆర్థిక భరోసా కల్పించడంలో ఆయన యొక్క పాత్ర ఎనలేనిదని మహిళామణులు మరియు నేటిజన్లు అభిషేకం ఫౌండేషన్ అభిషేక్ రెడ్డి పై ప్రశంసల వర్షం కురిపించారు. ఈ సందర్భంగా 9వ డివిజన్ వైసీపీ ఇంచార్జ్ ధనూజ రెడ్డి,3వ డివిజన్ వైసీపీ ఇంచార్జ్ అక్కల రెడ్డిమాట్లాడుతూ అభిషేక్ రెడ్డి మొదటినుండి సేవా దృక్పథంతో కలిగిన వ్యక్తిఅని గత 30 సంవత్సరాల నుండి సెయింట్ ఆంటోనీస్ అనే పాఠశాల ద్వారా విద్యార్థులకు అతి తక్కువ ఫీజులతో నాణ్యమైన విద్యను అందిస్తూ విద్యార్థుల యొక్క తల్లిదండ్రుల ఆర్థిక స్థితిని బట్టి పలువురికి రూపాయి కూడా తీసుకోకుండా నాణ్యమైన విద్యను మరియు క్రమశిక్షణతో కూడిన నడవడికను నేర్పిస్తూ పలు సేవా కార్యక్రమాల్లో ముందంజలో ఉంటూ శభాష్ అభిషేక్ రెడ్డి అని మున్ముందు మరెన్నో సేవా దృక్పథంతో కూడిన కార్యక్రమాలు చేపట్టాలని ఆయనకు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

# ప్రత్యేక అవసరాలుగల చిన్నారులకు ఫిజియోథెరపీ కార్యక్రమం ....



**అక్షర విజేత :**కోటనందూరు.కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం తుని మండలం తుని నాన్ భవిత కేంద్రంలో ప్రత్యేక అవసరాలు గల చిన్నారులకు ఫిజియోథెరపీ కార్యక్రమం సోమవారం జరిగినది. ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ సోమేశ్వరరావు చిన్నారులకు అవసరమగు పలు రకాల వ్యాయామాలు చిన్నారులచేత చేయించారు. కేంద్రంలో నేర్చుకున్న విద్యను ఇంటి వద్ద చేయటం వలన అంగవైకల్యం తగ్గించవచ్చున్నారు. ఇంటి వద్ద చేయు వ్యాయామాలు, పౌష్టికాహారాలు పై చిన్నారుల తల్లిదండ్రులను అడిగి తెలుసుకున్నారు. మండలంలో మిగిలి వారు సమగ్ర శిక్ష ద్వారా అమలవుతున్న ఫిజియోథెరపీని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎం ఈ ఓ బి2 రామకృష్ణ, ఐ ఈ ఆర్ పి రాంబాబు ,చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# స్కూల్ బస్సుల పరిశీలన ఆటోడ్రైవర్ లకు సూచనలు





**అక్షర విజేత :** గోపాలపట్నం:: విశాఖ గోపాలపట్నం పరిధి లొ గల బాలాజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ మరియు మినర్వ స్కూల్ లకు సంబంధించిన స్కూల్ బస్సులను ఫిట్నెస్ కు సంబంధించి ట్రాఫిక్ సిఐ సురేష్ మరియు ఆర్టిఏ ఇన్స్పెక్టర్ ఆర్.రాజారావు ఆధ్వర్యంలో తనికి చేసారు,తనికీలలొ భాగంగా వాటి స్థితిగతులు, ఇన్సూరెన్స్, పొల్యూషన్, మొదలగు వాటిని పరిశీలించి బస్ డ్రైవర్ లకు తగు సూచనలు చేసారు, అత్యవసర ద్వారాలు స్థితి గతులు కూడా పరిశీలించారు, అలాగే బస్ డ్రైవర్ లు తాగి బస్సులను నడపరాదని,దీనివలన ప్రమాదాల కారణంగా మీ కుటుంబాలు వీధిన పడటమే కాకుండా,పిల్లల తల్లిదండ్రుల మనోవ్యదకు ఆవేదన కు మీరె కారకులవుతారని ఇటువంటి వారు తీవ్రంగా శిక్షింబడతారని హెచ్చరించారు,అలాగె డ్రంక్ అండ్ డ్రైవ్ లొ పట్టుబడితె మూడునెలవకు తక్కువ కాకుండా శిక్షింపబడతారని కాబట్టి ఆటో డ్రైవర్ లు అయితెనేమి బస్సు డ్రైవర్ లు అయితేనేమి జాగ్రత్తగా వాహనాలను నడపాలని హితవు పలికారు, కార్యక్రమంలో ఎస్ఐ ఆర్.సూరిబాబు పాల్గొన్నారు. ద

# ఆహ్లాదకరం-ఆత్మీయ సమ్మేళనం

## ఉత్సాహంగా పాల్గొన్న పాత్రికేయ కుటుంబ సభ్యులు

తాడేపల్లిగూడెం **అక్షర విజేత :** పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: నిత్యం వార్త సేకరణలో తలమునకలై కుటుంబ సభ్యులతో సరదాగా గడిపే అవకాశం లేని పాత్రికేయులకు వారి కుటుంబ సభ్యులకు ఆదివారం ఆటవిడుపుగా మారింది. దీనికి జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న తాడేపల్లిగూడెం ప్రెస్ క్లబ్ నిర్వహించిన పాత్రికేయ కుటుంబ సభ్యుల ఆత్మీయ సమ్మేళనం వేదికగా నిలిచింది. తాడేపల్లిగూడెం మండలం పడాల మార్కెట్







యార్డులో ఉదయం గణపతి పూజా కార్యక్రమంతో ప్రారంభమైన సమావేశం అధ్యంతం ఉత్సాహ, ఉల్లాస భరిత వాతావరణంలో సాయంత్రం వరకు కొనసాగింది. యాంకర్ల ఉత్సాహపరిచే మాటలతో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో రాజకీయ ఆధ్యాత్మిక, సామాజిక సేవా రంగాలకు సంబంధించిన ప్రముఖుల ఉపన్యాసాలతో కార్యక్రమం కొనసాగింది. పాత్రికేయుల కుటుంబాల సంక్షేమం కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టిన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు తమ్మిశెట్టి రంగా సురేష్ ను పలువురు అభినందించారు. భవిష్యత్తులో కూడా పాత్రికేయులందరూ కలిసికట్టుగా ఉండి ముందుకు సాగాలని వారికి అవసరమైన అండదండలు అందిస్తామని వారు హామీ ఇచ్చారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షులు వడ్డీ రఘురామ నాయుడు, రాష్ట్ర కార్యదర్శి కొట్టు నాగేంద్ర, నిమ్మల నాని, మున్సిపల్ మాజీ కౌన్సిలర్, నవోదయ ఫ్రెండ్స్ యూనియన్ అధ్యక్షులు ఎగ్గిన నాగబాబు, లక్ష్మీనారాయణ థియేటర్ అధినేత ఎలిశెట్టి మోహన్, భారతీయ జనతా పార్టీ జిల్లా మీడియా కన్వీనర్ నరిసే సోమేశ్వరరావు, జనసేన పట్టణ అధ్యక్షులు వర్తనపల్లి కాశి, జీకే జ్యువెలర్స్ అధినేత గురజాడ ఆనంద్ కుమార్, స్టార్ హాస్పిటల్ అధినేత రవిశంకర్, వాసవి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ గ్రంధి సత్యనారాయణ, నిమ్మల నాని, షేక్ బాజీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు మార్నీడి బాబ్జి, ఎస్ ఫోర్ ఛానల్ అధినేత బుజ్జి, తిరుమల బిల్డర్ సూరిబాబు, బాల బొమ్మల శ్రీనివాస్, తాడేపల్లిగూడెం ఎంపీపీ శేషులత, గొర్రెల శ్రీను పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజాభివృద్ధిలో పాత్రికేయులు పాత్ర కీలకమైందని మారుమూల గ్రామాల నుంచి పట్టణ ప్రాంతాల వరకు జరిగే ప్రతి విషయాన్ని ప్రజలకు వివరిస్తూ వారి సమస్యలకు అండగా ఉంటున్నారని ప్రశంసించారు. పాత్రియులందరూ కుల మతాలకు అతీతంగా కలిసికట్టుగా ముందుకు సాగాలని వారు ఆకాంక్షించారు. సమ్మేళనలో పాల్గొన్న ఎలక్ట్రానిక్ మీడియాకు చెందిన జిల్లా స్టాఫ్ రిపోర్టర్ల ను రంగా సురేష్ ఘనంగా సత్కరించారు. వివిధ పోటీలలో విజేతలకు బహుమతులను అందజేశారు. పాత్రికేయ కుటుంబ సభ్యులకు ఎన్నో విలువైన బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కార్యదర్శి గోలిమే బుచ్చిబాబు, ఆర్గనైజింగ్ కార్యదర్శి రవికుమార్ రాజు, పాలచర్ల రవీంద్రనాథ్ , దుర్గాప్రసాద్, ఆదినారాయణ, గంటా శీను, కొప్పిశెట్టి ప్రసాద్, తోట ధరణి, ఆకుల రాంప్రసాద్, ఆకుల విజయకుమార్, అడపా సూరి ప్రకాష్, కంకట శ్రీనివాస్, వర్ధన్, దేవా శివప్రసాద్, సుందర నీడి లక్ష్మయ్య, ఊస దుర్గారావు, భాను ప్రకాష్, నాని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు పాల్గొన్నారు. లీల యాంకరింగ్ అధ్యంతం ప్రేక్షకులను అలరించింది.

# ఐ.ఎస్.జగన్నాథపురం శ్రీ లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన ఉపముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్

## పుష్పార్చనలతో ప్రత్యేక పూజలు

## ఆలయ స్థల పురాణం పుస్తకం ఆవిష్కరణ



**అక్షర విజేత :** ద్వారకతిరుమల:-రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సోమవారం ఏలూరు జిల్లా ద్వారకా తిరుమల మండలం ఐ.ఎస్. జగన్నాథపురంలోని శ్రీ కనకవల్లీసహిత లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్నారు. పుష్పార్చనలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయం వద్ద పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసేందుకు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి, ఏలూరు జిల్లా ఇంఛార్జ్ మంత్రి శ్రీ నాదెండ్ల మనోహర్ గారితో కలసి కొండకు వచ్చారు. ఆలయానికి విచ్చేసిన సందర్భంలో తొలుత శ్రీ పవన్ కళ్యాణ్ గారికి ఛైర్మన్ రాజబహదూర్ నివృతరావు, ఈఓ శ్రీ వి.ఎస్.ఎన్. మూర్తి ఆధ్వర్యంలో వేదపండితులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఆలయం చుట్టూ ప్రదక్షణ చేసి గర్భాలయంలో స్వామి వారిని దర్శించుకున్నారు. స్వామివారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వేద పండితులు ఆశీర్వచనాలు అందించి, తీర్థ ప్రసాదాలు, స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు. పవన్ కళ్యాణ్ స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఐ.ఎస్. జగన్నాథపురం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయ స్థల పురాణం పుస్తకాన్ని ఆవిష్కరించారు. పవన్ కళ్యాణ్ తోపాటు ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్, ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ, ఎమ్మెల్యే లు బొమ్మడి నాయకర్, మద్దిపాటి వెంకట రాజు, చిర్రి బాలరాజు, బడేటి రాధాకృష్ణయ్య, పత్సమట్ల ధర్మరాజు, పులపర్తి రామాంజనేయులు, జనసేన జిల్లా అధ్యక్షులు కొటికలపూడి గోవిందరావు, డీసీఎంఎస్ ఛైర్మన్ చాగంటి మురళీ కృష్ణ, ఆర్టీసీ జోనల్ ఛైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి, ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ తదితరులు ఉన్నారు.

## పొంగుటూరు %-% లక్కవరం రోడ్డు పరిశీలనలి

## -6.5 కిమీ రోడ్డు... రూ.1.5 కోట్లతో నిర్మాణం

ఐ.ఎస్. జగన్నాథపురం పర్యటనలో భాగంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇటీవల మరమ్మతులు చేపట్టిన పొంగుటూరు - లక్కవరం రోడ్డును ఉప ముఖ్యమంత్రి పరిశీలించారు. గత ఏడాది పవన్ కళ్యాణ్ పర్యటనకు వచ్చిన సందర్భంలో ఈ రహదారి పూర్తిగా గుంతలతో నిండి ఉంది. ప్రజల నుంచి వచ్చిన వినతి మేరకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని రోడ్డుకు మరమ్మతులు చేయించారు. పొంగుటూరు నుంచి లక్కవరం మధ్య 6.5 కిలోమీటర్ల, రూ. 1.5 కోట్లతో చేపట్టిన పనులు పూర్తి కావడంతో పర్యటనలో భాగంగా రాజవరం వద్ద పౌరసరఫరాల శాఖ మంత్రి మనోహర్ తో కలసి రోడ్డును పరిశీలించారు. అనంతరం గ్రామంలో మ్యాజిక్ డ్రైన్ ను పరిశీలించారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్



**అక్షర విజేత :** కొయ్యలగూడెం:- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ సోమవారం ఏలూరు జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్నారు. ముందుగా కొయ్యలగూడెం మండలం రాజవరం లో పొంగుటూరు - లక్కవరం రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం గ్రామంలో అమలు జరుగుతున్న అభివృద్ధి పనులను ఆరా తీశారు. గ్రామంలో రోడ్లు, డ్రైనేజి, త్రాగునీటి సౌకర్యం వంటి మౌలిక సదుపాయాలపై గ్రామ పెద్దలు, అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో మ్యాజిక్ డ్రైన్ ను పరిశీలించారు. గ్రామంలో పర్యటించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు ప్రజలు జన నీరాజనాలు పలికారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మరియు జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ , ప్రభుత్వ చీఫ్ విప్ బొలిశెట్టి శ్రీనివాస్, ఎమ్మెల్సీ జయమంగళ వెంకట రమణ, ఎమ్మెల్యేలు చిర్రి బాలరాజు, బడేటి రాధాకృష్ణయ్య(చంటి ), మద్దిపాటి వెంకటరాజు, పులపర్తి రామాంజనేయులు, పత్సమట్ల ధర్మరాజు, బొమ్మిడి నాయకర్, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, ఎస్పీ కె. ప్రతాప్ శివ కిశోర్, జాయింట్ కలెక్టర్ ఎం. జె. అభిషేక్ గౌడ, అదనపు ఎస్పీ నక్కా సూర్యచంద్రరావు, ఆర్డీఓ రమణ, ఎమ్మెల్యే లు, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్సిసి 78వ వార్షికోత్సవం



తాడేపల్లిగూడెం **అక్షర విజేత :** పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో : నియోజవర్గంలోని పెంటపాడు మండలం అలంపురం టి బి ఆర్ సైనిక్ స్కూల్లో ఎన్సిసి 78 వ వార్షికోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. టిబిఆర్ సైనిక్ స్కూల్ అధినేత తను బుద్ధి భోగేశ్వరరావు కార్యక్రమాలను ప్రారంభించారు. ముఖ్యంగా ఎన్సిసి క్యాడేట్స్ అయినా విద్యార్థినీ విద్యార్థుల చేత మాస్ డ్రిల్ నిర్వహించడం జరిగింది. అలాగే 5కె రన్ నిర్వహించి ఎన్సిసి ప్రాముఖ్యతను ఆ గ్రామంలోనూ పరిసర ప్రాంతాలలో ఉన్న ప్రజలకు తెలియజేయడం జరిగింది. అలాగే ఎన్సిసి సాంగ్ ఎన్సిసి విద్యార్థినీ విద్యార్థుల చేత పాడించి మిగతా విద్యార్థినీ విద్యార్థులలో ఉత్సాహాన్ని కలగజేయడం జరిగింది. ఎన్సిసి లో జాయిన్ అవ్వడం వల్ల కలిగే ఉపయోగాలను ఎన్సిసి ప్రాముఖ్యతను ఎన్సిసి మెయిన్ మోటో అయిన మరియు యూనిటీ గురించి చెప్పడం జరిగింది ప్రతి ఒక్కరు ఎన్సిసి లో జాయిన్ అయ్యి వాళ్ళ బంగారు భవిష్యత్తుకు బాటలేసుకోవాల్సిందిగా మనవి చేశారు చైర్మన్ గారు. అలాగే ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ గారైన తనుబుద్ధి భోగేశ్వరావు గారు కరస్పాండెంట్ మేడం పద్మావతి గారు స్కూల్ అండ్ కాలేజీ ప్రిన్సిపల్ సాయి గారు స్కూల్ హెచ్ఎం కళ్యాణి గారు ఏవో నాగరాజు గారు మిగిలిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయుల సిబ్బంది పాల్గొన్నారు.



# సింహాచలం దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ ఏర్పాటు త్వరలో



అక్షర విజేత :గాజువాక/ విశాఖపట్నం: విశాఖలోని సింహాచలం దేవస్థానం ట్రస్ట్ ఏర్పాటు త్వరలో ప్రకటించినట్లు సమాచారం బోర్డులో మొత్తం 20 పైగా సభ్యులతో ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తున్నట్టు తెలిపింది. ఇప్పటివరకు ఉమ్మడి విశాఖలోని వారినే బోర్డులోకి తీసుకునేవారు అయితే ఈసారి ఉత్తరాంధ్ర జిల్లాలతో పాటు గోదావరి జిల్లా వారిని కూడా ట్రస్ట్ బోర్డు లోనికి తీసుకునే అవకాశాలుఉన్నాయి .

# ప్రశాంతి వృద్ధాశ్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యుడి కుమార్తె అనన్య జన్మదిన వేడుకలు

ముఖ్య అతిథిగా ఐ న్యూస్ రిపోర్టర్ ఆలపాటి ఆంజనేయులు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అడపా అశోక్ కుమార్








చిలకలూరిపేట **అక్షర విజేత** :చిలకలూరిపేట ప్రెస్ క్లబ్ కుటుంబ సభ్యుల్లో ఆనందం వెల్లివిరిసింది. క్లబ్ సభ్యులు, ప్రముఖ పాత్రికేయులు అయిన పెనుమల మనోహర్ లపట్టి అనన్య జన్మదిన వేడుకలను ఆదివారం సాయంత్రం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు చిలకలూరిపేటలోని ప్రశాంతి వృద్ధాశ్రమం వేదికైంది. ఈ కార్యక్రమానికి ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధి, ఐ న్యూస్ రిపోర్టర్ ఆలపాటి ఆంజనేయులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన చేతుల మీదుగా కేక్ కట్ చేసి, జన్మదినం జరుపుకుంటున్న పాపను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రెస్ క్లబ్ కుటుంబ సభ్యులందరూ ఈ వేడుకలో పాల్గొని, చిన్నారిని దీవించారు.జన్మదిన వేడుకల అనంతరం, మనోహర్ కుటుంబ సభ్యులు మరియు ప్రెస్ క్లబ్ సభ్యులు కలిసి వృద్ధులకు ఆహార పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వృద్ధులతో కలిసి ఇలాంటి వేడుకలు జరుపుకోవడం ఎంతో సంతృప్తినిస్తుందని, వారి ఆశీస్సులు పిల్లలకు మరింత బలాన్ని ఇస్తాయని తెలిపారు.ప్రశాంతి వృద్ధాశ్రమంలో జరిగిన ఈ జన్మదిన వేడుకలు, ప్రెస్ క్లబ్ సభ్యుల ఐక్యతను, అలాగే వారి సామాజిక బాధ్యతను చాటిచెప్పాయి. ఆశ్రమంలోని వృద్ధులు సైతం ఈ వేడుకల్లో పాలుపంచుకుని, చిన్నారిని మనస్ఫూర్తిగా దీవించడం ఈ కార్యక్రమానికి మరింత శోభను తెచ్చిపెట్టింది. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే పల్నాడు జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ లు అడపా అశోక్ కుమార్, ఎన్ వి ఎస్ ప్రసాద్ (వార్త)సెక్రటరీ షేక్ దరియావలి, సయ్యద్ సిద్ధి, ఉప్పాల సుభాని (%ఎ.ఎ%), కొండపాటి రమేష్, తదితరులు ఉన్నారు.

# సొలసలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు సౌండ్ సిస్టం బహుకరణ...



సొలస **అక్షర విజేత :** ఎడ్లపాడు మండలంలోని సొలస గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు, గ్రామంలోని రంగనాయక ట్రస్ట్ వారి సహకారంతో 30 వేల రూపాయల విలువైన సౌండ్ సిస్టం ను అందించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆవులమంద వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గ్రామ పెద్దల సహకారం మరువలేనిదని, ఎప్పటినుంచో పాఠశాలలో లోటుగా ఉన్న సౌండ్ సిస్టం బహుకరించినందుకు గ్రామ పెద్దలకు, ట్రస్టు సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ పెద్దల సహకారంతో పాఠశాల అభివృద్ధిలో మరింత ముందుకు సాగుతామని పాఠశాల నిర్వహణకు ఈ సౌండ్ సిస్టం ఎంతగానో సహకరిస్తుందని తెలిపారు... ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దావల వెంకయ్య ఎస్ఎంసి చైర్మన్ నాగళ్ళ శ్రీకాంత్ , ట్రస్ట్ సభ్యులు మద్దూరి వీరారెడ్డి , మంచా శ్రీనివాస్ రావు, గ్రామ పెద్దలు మద్దూరి విజయ బాల చంద్ర రెడ్డి , పాలూరి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొనడం జరిగింది...

## తిన్న తర్వాత కడుపు నొప్పి, ఉబ్బరం అనిపిస్తుందా? ఈ

# విషయాలు తెలుసుకోండి.!

తిన్న తర్వాత మీకు కడుపు నొప్పి, ఉబ్బరం అనిపిస్తుందా? అలా అయితే, మీరు సమస్యతో బాధపడుతుండవచ్చని ఆరోగ్య నిపుణులు అంటున్నారు.



తిన్న తర్వాత కడుపు నొప్పి, ఉబ్బరం అనిపిస్తుందా? ఈ విషయాలు తెలుసుకోండి.!

మనలో చాలా మంది తిన్న తర్వాత కడుపు నొప్పి, ఉబ్బరం వంటి సమస్యలతో ఇబ్బంది పడుతుంటారు. దీనికి అనేక కారణాలు ఉండవచ్చు. జీర్ణవ్యవస్థలో అధిక గ్యాస్, త్వరగా తినడం, మలబద్ధకం, కొన్ని రకాల ఆహారాలు, అతిగా కొవ్వు లేదా కారంగా ఉండే ఆహారాలు తీసుకోవడం కూడా దీనికి కారణం కావచ్చు. మీరు కూడా తిన్న తర్వాత కడుపు నొప్పి, ఉబ్బరం సమస్యతో ఇబ్బంది పడుతున్నారా? అలా అయితే, మీరు %×దీూ% సమస్యతో బాధపడుతుండవచ్చని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. అసలు %×దీూ% అంటే ఏంటి? ఈ సమస్యతో బాధపడేవారు ఆహారం విషయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో ఇప్పుడు తెలుసుకుందాం. ఛానల్ ఫాలో అవ్వండి ఏమిటి?అంటే ఇరిటబుల్ బవెల్ సిండ్రోమ్ ఇది కడుపు, ప్రేగులను ప్రభావితం చేసే ఒక సాధారణ, దీర్ఘకాలిక జీర్ణ సమస్య. దీని ప్రధాన లక్షణాలు కడుపు నొప్పి, తిమ్మిరి, ఉబ్బరం, గ్యాస్, అతిసారం లేదా మలబద్ధకం (లేదా రెండూ). %×దీూ% ప్రాణాంతకం కానప్పటికీ, ఇది జీవన నాణ్యతను గణనీయంగా ప్రభావితం చేస్తుంది. ఈ సమస్యకు మందులు, చికిత్సలు అందుబాటులో ఉన్నప్పటికీ, మీరు ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవడం చాలా ముఖ్యమని నిపుణులు చెబుతున్నారు. సమస్య ఉన్నవారు కరిగే ఫైబర్ ఎక్కువగా ఉండే ఓట్స్, పప్పులు, క్యారెట్లు, బంగాళదుంపలు వంటివి తినాలి. అలాగే, తక్కువ ఫ్రక్టోజ్ ఉన్న పండ్లు (అరటిపండ్లు, బెర్రీలు) అల్లం కూడా ప్రయోజనకరంగా ఉంటుంది. %×దీూ% లక్షణాల ప్రకారం, మలబద్ధకం తగ్గించడానికి ఫైబర్ ముఖ్యమైనది, కానీ కొందరికి కరగని ఫైబర్ (బీన్స్, బ్రోకలీ వంటివి) ఉబ్బరాన్ని పెంచుతుందని నిపుణులు చెబుతున్నారు.సమస్యలు ఉన్నవారు కొన్ని ఆహారాలను తగ్గించడం మంచిదని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా అధిక ఫ్రక్టోజ్, గ్యాస్ కలిగించే కూరగాయలు (బీన్స్, బ్రోకలీ వంటివి), కొన్ని పాల ఉత్పత్తులు, కొవ్వు పదార్థాలను తీసుకోకండి. కెఫిన్, ఆల్కహాల్, కృత్రిమ తీపి పదార్థాలను కూడా నివారించడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.

## హార్మోన్ ఇంబ్యాలెన్స్.. ఈ లక్షణాలు ఉంటే జాగ్రత్త.!



మన శరీరంలోని దాదాపు ప్రతి ప్రక్రియను హార్మోన్లు నియంత్రిస్తాయి. అందువల్ల, హార్మోన్ల సమతుల్యతలో అంతరాయం అనేక రకాల ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. కాబట్టి, ప్రారంభ సంకేతాలను గుర్తించడం చాలా ముఖ్యం.

ఇంటర్నెట్ డెస్క్: హార్మోన్లు అనేవి మన శరీరంలో ఉత్పత్తి అయ్యే రసాయన దూతలు, ఇవి రక్తప్రవాహం ద్వారా శరీరమంతా సందేశాలను ప్రసారం చేస్తాయి. అవి మన మానసిక స్థితి, శక్తి, జీవక్రియ, నిద్ర, ఆకలి, రుతుచక్రం, పునరుత్పత్తి ఆరోగ్యం, పెరుగుదలను నియంత్రిస్తాయి. ఏదైనా కారణం చేత శరీరంలో హార్మోన్ల స్థాయిలు అధికంగా లేదా తగినంతగా లేనప్పుడు దానిని హార్మోన్ల అసమతుల్యత అంటారు. దీని ప్రభావాలు క్రమంగా కనిపిస్తాయి.చాలా మంది వాటిని విస్మరిస్తారు. అయితే, వాటిని పరిష్కరించకపోతే బరువు పెరగడం, క్రమరహిత రుతుక్రమం, చర్మ సమస్యలు, మానసిక మార్పులకు కూడా దారితీయవచ్చు. ఛానల్ ఫాలో అవ్వండిహార్మోన్ల అసమతుల్యత అనేక కారణాల వల్ల సంభవించవచ్చు. అత్యంత సాధారణ కారణం జీవనశైలి లోపాలు. ఆహారపు అలవాట్లు సరిగా లేకపోవడం, నిద్ర లేకపోవడం, నిరంతర ఒత్తిడి అన్నీ హార్మోన్ల అసమతుల్యతకు దారితీస్తాయి. మహిళల్లో గర్భం, %ూజుూ%, థైరాయిడ్ సమస్యలు కూడా దీనికి కారణమవుతాయి. ఇంకా, జంక్ ఫుడ్ ఎక్కువగా తినడం, తక్కువ శారీరక శ్రమ, ఊబకాయం, వాపు కూడా శరీర హార్మోన్ల వ్యవస్థను ప్రభావితం చేస్తాయి. కొన్ని సందర్భాల్లో జన్యుపరమైన కారకాలు, అధిక మందుల వాడకం, అధిక కెఫిన్ లేదా ఆల్కహాల్ వినియోగం కూడా కారణమవుతాయి. ప్లాస్టిక్‌లలో %దీూూ% వంటి పర్యావరణ రసాయనాలు కూడా ఎండోక్రైన్ వ్యవస్థను ప్రభావితం చేస్తాయి. శరీరం సమతుల్యతను తిరిగి పొందగలిగేలా ఈ అంశాలను వెంటనే పరిష్కరించడం చాలా ముఖ్యం.

### హార్మోన్ల అసమతుల్యత లక్షణాలు

మీరు తగినంత నిద్రపోతున్నప్పటికీ, అత్యంత సాధారణ లక్షణం నిరంతర అలసట. ఆకస్మిక బరువు పెరగడం లేదా తగ్గడం కూడా ఒక సంకేతం. మహిళల్లో మొటిమలు పెరగడం, జుట్టు రాలడం హార్మోన్ల అసమతుల్యతకు సాధారణ సంకేతాలు. మానసిక స్థితిలో మార్పులు, చిరాకు, ఆందోళన, నిరాశ భావాలు కూడా హార్మోన్ల అసమతుల్యత లక్షణాలు కావచ్చు. నిద్రలేమి లేదా అధిక నిద్ర, జీర్ణ సమస్యలు, ముఖం వాపు, తరచుగా తలనొప్పి వంటి సంకేతాలు ఉంటాయి. ఈ లక్షణాలు చాలా కాలం పాటు కొనసాగితే వైద్యుడిని సంప్రదించడం ముఖ్యం.

### ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?

సమతుల్య ఆహారం, తగినంత నిద్ర, క్రమం తప్పకుండా వ్యాయామం, ఒత్తిడిని తగ్గించే అలవాట్లు హార్మోన్ల సమతుల్యతను మెరుగుపరుస్తాయి. అలాగే, చక్కెర తీసుకోవడం తగ్గించండి. పుష్కలంగా నీరు తాగండి. ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోండి.

## శీతాకాలం.. గర్భిణీ స్త్రీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఇవే.!



శీతాకాలంలో గర్భిణీ స్త్రీలు మరింత జాగ్రత్తగా ఉండాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. శీతాకాలంలో గర్భిణీ స్త్రీలు తమ ఆరోగ్యాన్ని ఎలా జాగ్రత్తగా చూఇంటర్నెట్ డెస్క్: శీతాకాలంలో గర్భిణీ స్త్రీలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. చలి శరీర రోగనిరోకశక్తిని బలహీనపరుస్తుంది, ఇన్ఫెక్షన్ ప్రమాదాన్ని పెంచుతుంది. ఇంకా, ఉష్ణోగ్రతలు తగ్గడం వల్ల అధిక లేదా తక్కువ రక్తపోటు వస్తుంది. ఇది తల్లి, బిడ్డ ఇద్దరికీ ప్రమాదకరం. చల్లని గాలులు శరీరాన్ని డీహైడ్రేట్ చేస్తాయి. దీని వలన అలసట, తలతిరుగుడు, బలహీనత ఏర్పడుతుంది. విటమిన్ డి లోపం, చర్మం పొడిబారడం కూడా గర్భిణీ స్త్రీలకు సమస్యగా ఉంటుంది. అందువల్ల, ఈ సీజన్‌లో అదనపు జాగ్రత్తలు తీసుకోవడం చాలా ముఖ్యం.శీతాకాలం గర్భిణీ స్త్రీలను అనేక విధాలుగా ప్రభావితం చేస్తుంది . గర్భధారణ సమయంలో రోగనిరోధక శక్తి ఇప్పటికే బలహీనంగా ఉన్నందున, ఫ్లూ, జలుబు, న్యుమోనియా వంటి వైరల్ ఇన్ఫెక్షన్లు అతిపెద్ద ప్రమాదం. చల్లని ఉష్ణోగ్రతలు రక్త ప్రసరణను ప్రభావితం చేస్తాయి. దీని వలన చేతులు, కాళ్ళు చల్లబడటం, తిమ్మిరి, రక్తపోటులో హెచ్చుతగ్గులు ఏర్పడతాయి. కొంతమంది మహిళలు కీళ్ల నొప్పులు, అలసట, శ్వాస సమస్యలను కూడా అనుభవించవచ్చు. చర్మం పొడిబారడం, పగుళ్లు సర్వసాధారణం. సూర్యరశ్మి లేకపోవడం వల్ల విటమిన్ డి స్థాయిలు తగ్గుతాయి. దీని వలన ఎముకలు బలహీనపడతాయి. శరీరం తగినంత వెచ్చగా లేకపోతే కండరాల దృఢత్వం, నొప్పి కూడా సమస్యగా ఉంటుంది. అందువల్ల, గర్భధారణ సమయంలో చల్లని వాతావరణం ప్రభావాలు తీవ్రంగా ఉంటాయి.గర్భిణీ స్త్రీలు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?గర్భిణీ స్త్రీలు శీతాకాలంలో క్రమం తప్పకుండా వెచ్చని దుస్తులు ధరించాలి.విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉండే పండ్లు, కూరగాయలు తీసుకోవాలి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. చాలా చల్లగా ఉండే ఆహార పదార్థాలను తినడం మానుకోండి.పగటిపూట తేలికపాటి వ్యాయామం లేదా వాకింగ్ చేయాలి. ఇలా చేయడం వల్ల రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. శరీరాన్ని చురుగ్గా ఉంచుతుంది.ఈ సీజన్‌లో దాహం వేయకపోయినా తగినంత నీరు తాగుతుండాలి.ఉదయం సూర్యరశ్మికి నిలబడటం చాలా ముఖ్యం.వైరల్ ఇన్ఫెక్షన్ల నుండి మిమ్మల్ని మీరు రక్షించుకోవడానికి బయటకు వెళ్ళేటప్పుడు మాస్క్ ధరించండి.గర్భధారణ సమయంలో మానసిక ఆరోగ్యం కూడా అంతే ముఖ్యం కాబట్టి, తగినంత నిద్రపోండి. ఒత్తిడిని నివారించండి. ఏవైనా అసాధారణ లక్షణాలు ఉంటే వెంటనే మీ వైద్యుడిని సంప్రదించండి.వైద్యుల సలహా మేరకు ఫ్లూ వ్యాక్సిన్ తీసుకోండి.ఎప్పటికప్పుడు ప్రినేటల్ చెకప్‌లు చేయించుకోండి.ú

# అదేమంత పెద్ద ప్రాబ్లం కాదు.. మానసిక ఆరోగ్యంపై పెరుగుతున్న ధోరణి ఇదే!



మారుతున్న పరిస్థితులకు, అవసరాలకు అనుగుణంగా మనిషి జీవన శైలి కూడా మారుతోంది. మోడ్రన్ టెక్నాలజీ కూడా అందుకు ఎంతో దోహదపడుతోంది. కానీ ఇటీవల వీటితోపాటు మానసిక, ఆరోగ్య సమస్యలు కూడా పెరుగుతున్నాయని మానసిక నిపుణులు చెబుతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా స్ట్రెస్, డిప్రెషన్, మూడ్ స్వింగ్ అనే పదాల వాడకం ప్రస్తుతం కామన్ అయిపోయిందని, వీటిని చాలామంది పెద్ద సమస్యలుగా గుర్తించకపోవడంవల్ల బాధితులు అవస్థలు పడాల్సి వస్తోందని అధ్యయనాలు పేర్కొంటున్నాయి.కెరీర్ ఫస్ట్.. పెళ్లి అంత అర్జంట్ ఏం కాదు!ఎవరైనా ఒక వ్యక్తి తన ఆరోగ్యం బాగోలేదని అంటే డాక్టర్ వద్దకు వెళ్లాలని సలహా ఇస్తుంటాం. కానీ అదే వ్యక్తి మనసు బాగోలేదని అంటే మాత్రం అవునా.. అనేసి ఊరుకుంటాం. ఎందుకంటే మెంటల్ హెల్త్ గురించి మనమే కాదు, సమాజంలో ఎవరూ పెద్దగా పట్టించుకోరు. దానిపై డిస్కషన్ పెట్టరు. పైగా అదొక వ్యక్తిగత సమస్యగానో, బలహీనతగానో భావిస్తుంటారు. ఇటువంటి పరిస్థితులవల్లే సాధారణ మానసిక ఒత్తిడి తీవ్రమైన డిప్రెషన్‌కు దారితీస్తోందని ఇండియన్ జర్నల్ ఆఫ్ సైకియాట్రిలో పబ్లిషైన ఒక అధ్యయనం పేర్కొంటున్నది. – గాంధీ ఆసుపత్రిలో వైద్య విప్లవం.. ఉచిత కాక్లియర్ ఇంప్లాంట్ శస్త్రచికిత్సలు ప్రారంభం47% మందిలో అదే ఆలోచన..మెంటల్ హెల్త్‌పై ప్రజల్లో ఎటువంటి ఆలోచన, అవగాహన ఉందో తెలుసుకునేందుకు నిపుణులు పలు కోణాల్లో అధ్యయనాలు నిర్వహించారు. అయితే 47 శాతం మంది ప్రజలు మానసిక ఆరోగ్య సమస్యలతో బాధపడేవారు హింసాత్మకంగా ఉంటారని నమ్ముతున్నట్లు తేలింది. మరో 60 శాతం మంది దానిని పర్సనల్ ప్రాబ్లమ్‌గా, బాధితుల వ్యక్తిగత వ్యవహారంగా చూస్తున్నారు. పైగా కొందరు నచ్చిన పనులు, వ్యాయామం చేయడం వంటివి ఒత్తిడిని తగ్గిస్తాయని సలహా ఇస్తుంటారు. పీరియడ్ బ్లడ్.. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ట్రెండ్‌కారణాలు ఇవే..భారత దేశంలోనూ మానసిక ఆరోగ్య సమస్యలు ఇటీవల పెరుగుతున్నాయి. 13 నుంచి 17 ఏండ్లలోపు వయస్సు గల వారిలో 7.3 శాతం వీటిని ఎదుర్కొంటున్నట్లు నివేదికలు పేర్కొంటున్నాయి. చిన్నగా ప్రారంభమైనప్పుడు గుర్తించకపోవడం, బయటపడే ప్రయత్నం చేయకపోవడం వల్ల స్ట్రెస్ అనేది క్రమంగా డిప్రెషన్‌కు దారితీస్తోంది. అనుకున్నవి జరగనప్పుడు, కుటుంబ, వ్యక్తిగత, ఆర్థిక ఇబ్బందులు వెంటాడటం వంటివి ఎక్కువగా ఒత్తిడికి గురిచేస్తుంటాయి. అయితే ఇవి తాత్కాలికంగా వచ్చిపోతుంటాయి. కానీ ఎక్కువకాలం కొనసాగితే మాత్రం డిప్రెషన్‌కు దారితీస్తాయని నిపుణులు చెప్తున్నారు. %నీటితో చార్జ్ అయ్యే బ్యాటరీ.. అల్బర్టా శాస్త్రవేత్తల వినూత్న ఆవిష్కరణ!లక్షణాలు – పరిష్కారండిప్రెషన్ లక్షణాల విషయానికి వస్తే నిద్రలేమి, ఎప్పుడూ ఏదో కోల్పోయినట్లు బాధగా ఉండటం, వర్క్ మీద ఇంట్రెస్ట్ లేకపోవడం, తరచుగా అపరాధ భావంతో ఉండటం, సూసైడ్ చేసుకోవాలనిపించడం, విషయాలపట్ల క్లారిటీ లేకపోవడం వంటివి ఉన్నాయి. ఈ వెల్‌లో ప్రాబ్లం ఉన్నప్పుడు తప్పక సైకియాట్రిస్టులను సంప్రదించాలి. కొందరు ఒత్తిడి లేదా డిప్రెషన్ వంటివి ఉన్నప్పుడు మద్యపానం చేయడం, విహారయాత్రలకు వెళ్లిరావడం, యోగా, ధ్యానం వంటివి చేస్తే తగ్గిపోతాయని సలహా ఇస్తుంటారు. కానీ ఇవి మాత్రమే డిప్రెషన్‌కు సరైన పరిష్కారం కాదని నిపుణులు అంటున్నారు. ఎందుకంటే సాధారణ ఒత్తిడిలో ఉన్నప్పుడు అవి రిలాక్సేషన్ ఇవ్వొచ్చునేమో కానీ క్రానిక్ స్ట్రెస్ లేదా డిప్రెషన్ వంటి వాటికి మాత్రం వైద్యపరమైన చికిత్సలు అవసరమని చెబున్నారు.లిగమనిక : పైవార్తలోని సమాచారం ఇంటర్నెట్ ఆధారంగా సేకరించబడింది. 'దిశ' ధృవీకరించలేదు. మీ అవగాహన కోసం మాత్రమే అందిస్తున్నాం. అనుమానాలు ఉంటే నిపుణులను సంప్రదించగలరు.

## నీటితో చార్జ్ అయ్యే బ్యాటరీ.. అల్బర్టా శాస్త్రవేత్తల వినూత్న ఆవిష్కరణ!



బ్యాటరీలు ఏవైనా చాలా వరకు విద్యుత్ ఆధారితంగానే పనిచేస్తుంటాయి. అందుకోసం వివిధ రసాయనాలు, పదార్థాలు, సూర్యకాంతి వంటి శక్తి వనరులను ఉపయోగించుకుంటాయి. కానీ అల్బర్టా అండ్ రాయల్ మెల్బోర్న్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ యూనివర్సిటీ పరిశోధకులు ఇందుకు భిన్నంగా నీటి చార్జ్ అయ్యే విధంగా, ఆధారితంగా పనిచేసే సరికొత్త బ్యాటరీని డెవలప్ చేశారు. ఇంతకీ అది ఎలా తయారు చేశారు? ఏ విధంగా పనిచేస్తుందో ఇప్పుడు తెలుసుకుందాం.కరీర్ ఫస్ట్.. పెళ్లి అంత అర్జంట్ ఏం కాదు!నీటితో చార్జ్ అయ్యే సరికొత్త బ్యాటరీని డెవలప్ చేయడం టెక్నాలజీ రంగంలో మరో ముందడుగు అంటున్నారు పరిశోధకులు. ఎందుకంటే ఇది అగ్ని ప్రమాదాలు, షార్ట్ సర్క్యూట్స్ వంటి ప్రమాదాలను నివారిస్తుంది. అటువంటి సందర్భాల్లో అందులోని ఫ్లమ్మబుల్ సాల్వెంట్లకు బదులుగా ఆక్వియస్ ఎలక్ట్రోలైట్లను ఉపయోగించుకొని సురక్షితమైన, పర్యావరణ అనుకూలమైన ఎనర్జీ స్టోరేజ్ వ్యవస్థలను అందిస్తుంది. అల్బర్టా యూనివర్సిటీలోని కెమికల్ అండ్ మెటీరియల్స్ ఇంజినీరింగ్ విభాగంలోని మెటీరియల్స్ సైంటిస్ట్ జియోలీ వాంగ్ అనే నిపుణులు తన విద్యార్థులతో కలిసి దీనిని అభివృద్ధి చేశాడు.గాంధీ ఆసుపత్రిలో వైద్య విప్లవం.. ఉచిత కాక్లియర్ ఇంప్లాంట్ శస్త్రచికిత్సలు ప్రారంభంనిపుణులు కొత్తగా డెవలప్ చేసిన బ్యాటరీ పనితీరు విషయానికి వస్తే దీని లోపల ఎలక్ట్రోలైట్‌గా నీరు ం కొంచెం సాల్ట్ మిశ్రమం ఉంటుంది. తయారీ సందర్భంగానే ఫ్యాక్టరీలోనే సీల్ చేసి పెడతారు. కాబట్టి వివిధ అవసరాలకు ఉపయోగిస్తున్నప్పుడు సహజంగానే ఈ నీటి ఆధారితంగా పనిచేస్తుంది. జస్ట్ సాధారణ లిథియం బ్యాటరీలా చార్జ్ చేసుకుంటే సరిపోతుంది. కానీ లోపల ద్రవం నీటి ఆధారితమై ఉంటుంది కాబట్టి త్వరగా పాడవదు. హీట్ కూడా అవదు. అగ్ని ప్రమాదాలు బ్యాటరీ పేలడం, మంటలు రావడం వంటివి దాదాపు జరిగే అవకాశం ఉండదు. ఎందుకంటే అల్బార్టా టీమ్ ప్రెజరైజ్డ్ ఆర్గానిక్ ఎలక్ట్రోడ్లను అభివృద్ధి చేసి, ఎనర్జీ, డెన్సిటీ, కెమికల్ రియాక్టివిటీ, ఎలక్ట్రానిక్ కండక్టివిటీ, థర్మల్ స్థిరత్వాన్ని పెంచడం ద్వారా దీనిని డెవలప్ చేసింది. ప్రస్తుతం తొలిదశ ప్రయోగాల్లో ఉన్న ఈ టెక్నాలజీ అందుబాటులోకి వస్తే భవిష్యత్తులో బ్యాటరీల వినియోగంలో ప్రమాదాలు చోటు చేసుకోవడం, షార్ట్ సర్క్యూట్స్, బ్యాటరీలు వంటివి కాలిపోవడం, పేలిపోవడం వంటి సమస్యలు ఎదురయ్యే అవకాశం దాదాపు ఉండదని నిపుణులు అంటున్నారుú

## ప్రమాదంలో పసి ప్రాణాలు.. తల్లిపాలలో యురేనియం!



అప్పుడే పుట్టిన పసి పిల్లల నుంచి రెండేళ్లలోపు పిల్లల వరకు తల్లిపాలను మించిన పోషకాహారం మరొకటి లేదని వైద్యులు, పోషకాహార నిపుణులు చెబుతుంటారు. ఎన్ని ఎక్కువ రోజులు తల్లిపాలు తాగితే అంత ఇమ్యూనిటీ సిస్టమ్ అభివృద్ధి చెందుతుందని సూచిస్తుంటారు. అయితే విపరీతంగా పెరుగుతున్న కాలుష్యం, మారుతున్న వాతావరణ పరిస్థితులు ఆ తల్లిపాలే పసిబిడ్డల ప్రాణాలకు గండం కాబోతున్నాయి. తల్లిపాలు పసివాళ్ళను పెను ప్రమాదంలోకి నెట్టేసే పరిస్థితి రాబోతుందని తెలుస్తోంది. చంద్రబాబు కంటే ట్రంప్ గొప్పవాడేం కాదు.. బండి రమేశ్ కామెంట్స్ వైరల్ఇంతకీ ఏమైందంటే.. తల్లిపాలలో యురేనియం ఆనవాళ్లు గుర్తించారు శాస్త్రవేత్తలు. బీహార్ లో ఎక్కువ గనులు ఉన్న ప్రాంతాల్లో తల్లుల పాలల్లో యురేనియం ఆనవాళు 5%జూజూఎ% పర్ మిలియన్ ఉన్నట్టు బాంబు పేల్చారు. అయితే ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రమాణాల కంటే ఇది తక్కువే అయినప్పటికీ.. భవిష్యత్తులో దీని మోతాదు పెరగవచ్చని భారత %చీవీణూ% నిపుణులు హెచ్చరించారు. అయితే అక్కడి తాగునీటి స్థాయిలో మాత్రం కనీస ప్రయాణాల కంటే 6 శాతం ఎక్కువగా యురేనియం ఆనవాళ్లు లభించడంపై ఆందోళన వ్యక్తం చేశారు

## గాంధీ ఆసుపత్రిలో వైద్య విప్లవం..

## ఉచిత కాక్లియర్ ఇంప్లాంట్ శస్త్రచికిత్సలు ప్రారంభం




తెలంగాణ వైద్య రంగంలో మరో కీలక అడుగు వేస్తూ, గాంధీ ఆస్పత్రిలో ఉచిత కాక్లియర్ ఇంప్లాంట్ శస్త్రచికిత్సలకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ మార్గదర్శకత్వంలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందుబాటులోకి రావడం ఆరోగ్య రంగంలో కొత్త దశను ప్రారంభించినట్లుగా వైద్యులు అభిప్రాయపడుతున్నారు.%ూశ్రీంశీ =ఘుఽ% – టైమ్ చెబితే కోరుట్లకు వస్తా.. కేటీఆర్‌కు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ సవాల్సాధారణంగా రూ.10 లక్షల వరకు ఖర్చయ్యే కాక్లియర్ ఇంప్లాంట్ శస్త్రచికిత్సను గాంధీ ఆసుపత్రిలో పూర్తిగా ఉచితంగా అందించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. పుట్టుకతోనే వినికిడి లోపం ఉన్న చిన్నారులను ఆరోగ్యశ్రీ పథకం ద్వారా గుర్తించి, ఈ సేవలు అందిస్తున్నారు. ఇయర్-నోస్-థ్రోట్ (%జుచీ%) విభాగం ఆధ్వర్యంలో ఐదేళ్ల లోపు పిల్లలకు ఈ శస్త్రచికిత్సలు అందించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. కార్యక్రమం ప్రారంభమైన తొలి రోజునే గాంధీ ఆసుపత్రి ఈఎన్టీ విభాగం వైద్యులు ఒక బాలుడికి విజయవంతంగా కాక్లియర్ ఇంప్లాంట్ శస్త్రచికిత్స నిర్వహించారు. మహిళా సంఘాలకు తెలంగాణ ప్రభుత్వం మరో గుడ్ న్యూస్కాక్లియర్ ఇంప్లాంట్ సాయంతో పిల్లలు వినికిడి సామర్థ్యంతో పాటు మాట్లాడే నైపుణ్యాన్ని కూడా అభివృద్ధి చేసుకోవచ్చని వైద్య నిపుణులు తెలిపారు. ప్రభుత్వ ఉచిత వైద్య సేవలు సామాన్య ప్రజలకు పలుకుబడి కలిగేలా ఈ కార్యక్రమం దోహదపడుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ మేరకు ఈ వివరాలను సోమవారం ఎక్స్ వేదికగా వైద్య శాఖ మంత్రి దామోదర్ రాజనార్సింహ వెల్లడించారుú

## చలికాలంలో కాల్షియం లోపం.. ఈ లక్షణాలు కనిపిస్తే జాగ్రత్త పడాల్సిందే!




మానవ శరీరానికి అవసరమైన అతి ముఖ్యమైన ఖనిజాల్లో కాల్షియం ఒకటి. ఎముకలు, దంతాలు, కండరాల బలానికి, వాటి సమర్థవంతమైన పని తీరుకు ఇది చాలా ముఖ్యం. ఒకప్పుడు మిడిల్ ఏజ్ గల వారిలోనే ఈ లోపం ఎక్కువగా కనిపించేది. కానీ ప్రస్తుతం వయసుతో సంబంధం లేకుండా యువతరాన్ని కూడా వేధిస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా ఏటా 22 శాతం మంది యువతీ యువకులు కాల్షియం లోపంతో తమ తమ పనుల్లో, కెరీర్‌లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు నివేదికలు పేర్కొంటున్నాయి. అలాగే వృద్ధుల్లో కూడా మిగతా సీజన్లకంటే చలికాలంలో కాల్షియం లోపం ససమ్యలను ఎక్కువగా ఎదుర్కొంటారు. అయితే వాటిని ఎలా అధిగమించాలో తెలుసుకుందాం.ఎముకల్లో నొప్పి, మెడ నొప్పి, నడుము నొప్పి, ఎముకలు, కండరాల్లో పగుళ్లు వంటివి కూడా కాల్షియం లోపానికి సంకేతాలుగా ఆరోగ్య నిపుణులు పేర్కొంటున్నారు. అంతేకాకుండా బోన్స్ పెళుసుగా మారడం, చిన్న దెబ్బ తగిలినా తీవ్రంగా గాయపడటం, గాయం త్వరగా మానకపోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. కాల్షియం అధికంగా లభించే ఆహారాలు, ముఖ్యంగా నువ్వులు, అవిసి కూర, కరివేపాకు, రాగులు, ఉలవలు, సాల్మన్ చేపలు, టోఫు, వైట్ బీన్స్, బ్రోకలి, అత్తి పండ్లు, పాలు, ఆకు కూరలు ఆహారంలో భాగంగా తీసుకోడం వల్ల క్రమంగా ఈ సమస్యను అధిగమించవచ్చు. దీంతోపాటు ఎముకల సాంద్రతను బలోపేతం చేసేందుకు అవసరమైన వ్యాయామాలు చేయాలంటున్నారు ఆర్థోపెడిక్ వైద్య నిపుణులు. గాంధీ ఆసుపత్రిలో వైద్య విప్లవం.. ఉచిత కాక్లియర్ ఇంప్లాంట్ శస్త్రచికిత్సలు ప్రారంభంకాళ్లు, చేతుల్లో జర్కొకే దగ్గర కూర్చొని పనిచేస్తున్న ఉద్యోగుల్లో, వృద్ధుల్లో, చదువుకుంటున్న యువతలో కూడా అకస్మాత్తుగా కాళ్లు, చేతులు కొద్ది క్షణాలు వణకడం లేదా జలదరింపులు, తిమ్మిరి సంభవించడం వంటి ప్రాబ్లమ్స్ ఇటీవల కామన్ అయిపోతున్నాయి. ఇది కాల్షియం లోపానికి సంకేతమని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. పాలకూర, బచ్చలి కూర, తోటకూర, మొక్కల ఆధారిత ఆహారాలు, పాలు, సాల్మన్ చేపలు, బచ్చలికూర, మెగ్నీషియం, విటమిన్ కె అధికంగా ఉండే ఆహారాలు తీసుకోవడంవల్ల ఈ సమస్య నుంచి బయటపడవచ్చు. ఆరోగ్య నిపుణుల సూచనలను బట్టి లోపాన్ని అధిగమించడానికి అవసరమైతే కాల్షియం సప్లిమెంట్లు కూడా యూజ్ చేయవచ్చు. పీరియడ్ బ్లడ్.. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ట్రెండ్లిగమనిక : పైవార్తలోని సమాచారం ఇంటర్నెట్ ఆధారంగా సేకరించబడింది. వైద్య నిపుణుల ప్రత్యక్ష సలహాలకు ప్రత్యామ్నాయం కాదు. అనుమానాలు ఉంటే నిపుణులను సంప్రదించగలరు.

## త్వరలో భారత్‌కు మెహుల్ చోక్సీ.. అప్పగింత విషయంలో కీలక వ్యాఖ్యలు చేసిన బెల్జియం కోర్టు..!



పంజాబ్ నేషనల్ బ్యాంకు కుంభకోణంలో పారిపోయిన వ్యాపారవేత్త, ఆర్థిక నేరగాడు మెహుల్ చోక్సీని భారత్‌ను తీసుకువచ్చేందుకు మార్గం సుగమమైంది. చోక్సీని భారత్‌కు అప్పగించే విషయంలో బెల్జియం కోర్టు బుధవారం కీలక వ్యాఖ్యలు చేసింది. భారత్, బెల్జియన్ చట్టాల ప్రకారం చోక్సీని భారత్‌కు అప్పగించడంలో ఎలాంటి అడ్డంకులు లేవని స్పష్టం చేసింది. బెల్జియంలోని ఆంట్వెర్ప్‌లోని ఒక కోర్టు తన తీర్పులో చోక్సీ నేరాలు భారత శిక్షాస్మృతి లోని సెక్షన్లు 120-బీ, 201, 409, 420, 477 కింద చట్టం ప్రకారం శిక్షార్హమైనవని తెలిపింది. చోక్సీపై మోసం, దుర్వినియోగం, ఫోర్జరీ అభియోగాలు బెల్జియన్ చట్టం ప్రకారం కూడా శిక్షార్హమైనవని కోర్టు స్పష్టం చేసింది. ఛోక్సీ బెల్జియం పౌరుడు కాదని గుర్తుచేసింది. నేరాలు 2016 డిసెంబర్ 31.. ఒకటి జనవరి 2019 మధ్య భారత్‌లో జరిగాయని.. బెల్జియన్ చట్టం ప్రకారం ప్రాసిక్యూషన్ కాలపరిమితికి లోబడి ఉండదని తీర్పు స్పష్టం చేసింది. అయితే, భారత్ ఆదేశాలకు తనను ఆంటిగ్వా నుంచి కిడ్నాప్ చేశారంటూ చోక్సీ చేసిన వాదలను కోర్టు తోసిపుచ్చింది. ఆరోపణలకు సంబంధించి ఎలాంటి ఆధారాలు లేవంటూ కొట్టిపడేసింది. చోక్సీ అప్పగింత అనంతరం అతడిని ఉంచే జైలుకు సంబంధించి భారత ప్రభుత్వం అందించిన వివరాలను ఈ సందర్భంగా కోర్టు ప్రస్తావించింది. పంజాబ్ నేషనల్ బ్యాంక్ నుంచి తీసుకున్న దాదాపు రూ.13 వేల కోట్ల రుణాలను ఎగ్గొట్టిన చోక్సీ, మేనల్లుడు నీరవ్ మోదీ దేశం విడిచి పారిపోయారు. చోక్సీ ఆంటిగ్వా బార్బుడాకు పారిపోగా.. నీరవ్‌మోదీ లండన్‌లో ఉంటున్నాడు. ఇటీవల అంట్వర్ప్‌లోని కోర్టు చోక్సీని భారత్‌కు అప్పగించేందుకు ఆమోదం తెలిపింది. భారత్‌కు చోక్సీని అప్పగిస్తే ఆయనను ముంబయిలోని ఆర్థర్ రోడ్ జైలులోని బ్యారక్ నెంబర్ 12లో ఉంచుతామని అధికారులు కోర్టుకు హామీ ఇచ్చారు. బ్యారక్ దాదాపు 46 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉంటుందని.. రెండు సెల్‌లు, ప్రైవేట్ టాయిలెట్ సౌకర్యాలు ఉన్నాయని.. వైద్య సహాయం ఉంటుందని అధికారులు తెలిపారు. అయితే, తాను అనారోగ్యంతో ఇబ్బందిపడుతున్నానని.. సరైన చికిత్స అందదని చోక్సీ చేసిన వాదనలు కోర్టు తోసిపుచ్చింది. పంజాబ్ నేషనల్ బ్యాంక్‌ను రూ.13వేలకోట్లకుపైగా మోసం చేసి చోక్సీ, నీరవ్ మోదీ దేశం విడిచి పరారయ్యారు. కేంద్ర దర్యాప్తు సంస్థలు ఆయనను భారత్‌కు తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నాయి. భారత్ విజ్ఞప్తి మేరకు బెల్జియం పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకున్నారు. ఆ తర్వాత భారత్ ఆంట్వెర్ప్ కోర్టులో భారత్‌కు అప్పగించాలని పిటిషన్ వేసింది. ఆ తర్వాత చోక్సీ పలుసార్లు బెయిల్ పిటిషన్లు దాఖలు చేయగా కోర్టు తిరస్కరిస్తూ వచ్చింది. హోం వ్యవహారాల మంత్రిత్వశాఖ గతంలో చోక్సీ నిర్బంధం, ఆరోగ్య సంరక్షణ విషయంలో బెల్జియంకు పలు హామీలు ఇచ్చింది.

## చంద్రమతి మాంగల్యం

నల్లమల రహస్యం 7



'బలిపీఠంపై సిద్ధంగా ఉన్న వాళ్లు ఎక్కడ ఉన్నారో తెలియాలంటే తాను బతికి ఉండాలని, అది జరగాలంటే తాను అడిగే ప్రశ్నలకు సరైన సమాధానాలను చెప్పాలం'టూ సైకో ట్విన్స్, సైకో రవి తరహాలో గేమ్ స్టార్ట్ చేసిన సీఐ శరత్..బలివ్వాల్సిన తొలి వ్యక్తి అప్పటికే చనిపోయినట్టు చెప్పడంతో ఇన్‌స్పెక్టర్ రుద్ర అండ్ టీమ్ అక్కడికి పరుగుపరుగున వెళ్లారు. తల లేని మొండెం.. అదీ రెండు భాగాలుగా ఉండటాన్ని చూసి అందరూ భయభ్రాంతులకు గురయ్యారు. ఇంత దారుణానికి ఒడిగట్టిన శరత్‌ను ముక్కలు ముక్కలుగా నరుకాలన్న కోపంతో రుద్ర అండ్ టీమ్ మళ్లీ డెన్‌కు తిరిగొచ్చారు. 'అసలు నువ్వు మనిషివేనా?' అంటూ పక్కనే ఉన్న ఓ రాడ్‌తో శరత్ ముఖంపై కొట్టాడు రుద్ర. నోటి నుంచి రక్తం చిందింది. తీవ్రమైన నొప్పితో బాధపడుతూ శరత్ ఇలా మూలుగుతూ అన్నాడు. 'ఏయ్ రుద్ర.. నేను చనిపోతే.. మిగతా 15 మంది జాడ నీకు తెలియదు. వాళ్లను కాపాడుకోవాలంటే నేను బతికి ఉండాలిరా.. పిచ్చోడా' అంటూ బాధలోనూ సన్నగా నవ్వాడు శరత్. దీంతో తన కోపాన్ని కంట్రోల్ చేసుకొన్న రుద్ర.. శరత్‌తో ఇలా అన్నాడు. 'నువ్వు ఏం సాధించాలనుకొన్నావో దాన్ని చెడగొట్టింది నేను. చంపాలనుకొంటే నన్ను చంపు. ప్లీజ్.. ఇక, ఈ మారణహోమం ఆపేయ్. ఆ 15 మందిని ఎక్కడ బంధించావో చెప్పు' అంటూ శరత్ ముందు ప్రాధేయపడ్డాడు రుద్ర. అంతలోనే బిగ్గరగా నవ్విన శరత్.. 'ఒరేయ్ రుద్ర.. నేను గేమ్‌స్టార్ట్ చేసేప్పుడే క్లియర్‌గా చెప్పా.. గుర్తుందా..? బంధించిన వాళ్లను రక్షించడానికి నిన్ను పిచ్చి కుక్కలా పరిగెత్తిస్తానన్నా.. ఐదేండ్ల నా నిరీక్షణను నీ కంట రక్తకన్నీరుగా కార్పిస్తానన్నా.. ఇప్పుడు అదే చేస్తున్నా. ఇదంతా వద్దని నువ్వు అనుకొంటే.. ముందు నా క్వశ్చన్ గేమ్‌లో విజయం సాధించు. ఆ తర్వాత వాళ్లను కాపాడుకో. ఇంకో విషయం. ఇప్పుడు ఆల్రెడీ చనిపోయిన వ్యక్తికి సంబంధించిన ఒక విషయం నీకు చెప్తా' అంటూ చెప్పడం ప్రారంభించాడు శరత్. జాగ్రత్తగా వింటున్నారు రుద్ర, రామస్వామి, స్నేహిల్, జయ, శివుడు. 'తాజాగా బలిచ్చిన వ్యక్తి ఓ అమ్మాయి. పేరు చంద్రమతి. ఇక్కడే నల్లమలలో ఉండేది. మొన్నీమధ్యే పెండ్లయ్యింది. ఎంతో సౌందర్యవతి. సత్యహరిశ్చంద్రుడి సతీమణి చంద్రమతి ఎలాగో ఈమె కూడా అలాగే. ఐ మీన్ అంతటి పతివ్రత. అలనాటి చంద్రమతి మాంగల్యం హరిశ్చంద్రుడికి మినహా ఎవరికీ కనిపించేది కాదు. అయితే, ఈ చంద్రమతి సోయగం బయటివారికే కాదు భర్తకు కూడా దక్కలేదు. దానికి కారణం నేనే. విష్ణుమూర్తి జాతకంలో పుట్టిన వాళ్లు సంభోగంలో పాల్గొంటే పూజకు నిషిద్ధులు అవుతారు. అందుకే, అదే జాతకంలో పుట్టిన చంద్రమతి పెండ్లిని ఆపలేకపోయిన నేను.. భర్తతో కలవడాన్ని మాత్రం ఆపగలిగా. అడవిలో దొరికే ప్రమాదకర చెట్ల పసరును ఇచ్చి అతనికి ఓ భయంకర రోగం వచ్చి మంచాన పడేలా చేశా. అలా చదువులేని చంద్రమతికి భర్తను కాపాడుకోవడానికి డబ్బు అవసరపడింది. ఇదే అదునుగా ఆమెను నా యాగానికి వాడుకోవాలనుకొన్నా. ఆమెతో.. తన భర్తను రక్షిస్తానని చెప్పి నమ్మించా. పిచ్చిది నమ్మింది. నాతో వచ్చింది. అలా ఆమెకు తెలియకుండానే ఆమెకు లింగమార్పిడి చేయించా' అంటూ చెప్తూ పోతున్న శరత్‌ను హీనంగా చూస్తున్నారు అందరూ. 'ఆపరేషన్ అయ్యాక మెలకువలోకి వచ్చిన ఆ పిచ్చిదానికి విషయం ఈజీగానే అర్థమైనట్టుంది. గొడవ చేసింది. నా ట్కాస్టెల్‌లో చితకబాదా. నిజానికి ఆమె అందాన్ని నేను కూడా చవిచూడాలనుకొన్నా. అయితే, ఈ యాగంలో పాల్గొనే వ్యక్తులు అగ్ని అంత పవిత్రంగా ఉండాలని చెప్పాగా. అందుకే ఆగిపోయా' అంటూ శరత్ ఇంకా ఏదో చెప్తూపోతుండగానే రుద్ర అతని చెంపను ఛెల్లుమనిపించాడు. ఇంకా కొట్టబోతుండగా.. 'రుద్ర.. వెయిట్. మన ఫైటింగ్ తర్వాత చూసుకొందాం గానీ.. ఇప్పుడు ఏంచేసినా చంద్రమతిని మళ్లీ బతికించలేవు. కానీ, ఆమె మాంగల్యాన్ని అంటే ఆమె భర్తను కాపాడగలవు. నేను అడిగే ప్రశ్నలకు కరెక్ట్ ఆన్సర్ చెప్పు. ఆమె భర్త అడ్రస్‌తో పాటు అతని జబ్బు ఎలా తగ్గుతుందో కూడా చెప్తా' అంటూ శరత్ డైరెక్ట్ ఆఫర్ ఇచ్చాడు. ఏమీచేయలేక సరేనన్నాడు రుద్ర. శరత్ ప్రారంభించాడు. మొదటి ప్రశ్న: 'నేను 'అవును' అని చెప్పలేని క్వశ్చన్ అడుగు.. యువర్ టైమ్ స్టార్ట్స్ నౌ.. వన్..' రుద్ర ఆన్సర్ చెప్పాడు. 'రెండో ప్రశ్న.. గుడిలో పూజారులుగా మహిళలు ఎందుకు ఉండరు?.. యువర్ టైమ్ స్టార్ట్స్ నౌ.. వన్.. టూ.. త్రీ..' రుద్ర సమాధానం చెప్పాడు. 'నేను అడిగే మూడో ప్రశ్నకు మూడు సమాధానాలు చెప్తే.. నాలుగు, ఐదో ప్రశ్న అడుగను. ఓకేనా? మై డియర్ రుద్ర' అంటూ నవ్వాడు శరత్. సరేనంటూ తలూపాడు రుద్ర. 'ఇంగ్లీష్ వర్ణమాలలో %ఖ, వ, అ, శీ, బ% అనే అచ్చులతో ఎండ్ అవని తెలుగు మహిళల మూడు పేర్లు చెప్పు. ఇంగ్లీష్ పేర్లు %ఖ, వ, అ, శీ, బ%ల్లో ఏ ఒక్క లెటర్‌తో వారి పేర్లు పూర్తికావొద్దు. మృణాల్ ఠాకూర్, పాయల్ రాజ్‌పుత్ అంటూ హీరోయిన్ల పేర్లు చెప్తావేమో.. వాళ్లందరూ నార్త్. నాకు అచ్చమైన తెలుగు వారి పేర్లు కావాలి. అది కూడా పైన ఇచ్చిన కండిషన్ ప్రకారం.. ఓకేనా?? యువర్ టైమ్ స్టార్ట్ నౌ.. వన్, టూ, త్రీ, ఫోర్..' రుద్ర సమాధానం చెప్పాడు. దీంతో అన్ని ఆన్సర్లను రుద్ర కరెక్ట్‌గా చెప్పడంతో చంద్రమతి భర్త అడ్రస్‌తో పాటు అతని వ్యాధి నయంచేసే మూలికల గురించి చెప్పాడు శరత్. వెంటనే అక్కడి నుంచి బయల్దేరుతున్న రుద్రతో శరత్ ఇలా అన్నాడు. 'ఏయ్.. రుద్ర. చంద్రమతిని బలివ్వాలనుకొంటే ఎలాగైనా ఇవ్వొచ్చు. అయితే, తలను, మొండాన్ని ఎందుకు వేరుచేశాను? తల నుంచి వేరైన మొండాన్ని మళ్లీ రెండు భాగాలుగా ఎందుకు చేశాను? తెలుసా' అంటూ భయంకరంగా నవ్వాడు శరత్. దీంతో రుద్ర అండ్ టీమ్ నిశ్చేష్టులయ్యారు. అది పక్కనబెడితే, రుద్ర సమాధానాలు మీరు కనిపెట్టారా?

# 'అన్నల అవతారం' ముగుస్తున్నదా?



జనగామ దగ్గర ఒకప్పుడు 'అన్నలకు' బలమైన కేంద్రంగా ఉండిన గ్రామం ఒకటుంది. అక్కడ దాదాపు 90 ఏండ్లకు చేరిన వృద్ధుడు ఒకాయన ఉన్నాడు. నక్సలైట్లకు సంబంధించిన పరిణామాలను చూస్తూ ఆయన, 'అన్నల అవతారం' ఇక ముగిసిపోయిందన్నాడు. అన్నలు, అవతారం అనే పదాలలో వారి పట్ల ప్రేమ భావన ఉన్నది. వారి అవతారం ముగిసిందనటంలో తనదైన అవగాహనతో కూడిన అంచనాలున్నాయి. తన చిన్నప్పుడు పేద రైతుల కోసం కమ్యూనిస్టులు చేసిన సాయుధ పోరాటం ఒక అవతారం కాగా, అది ముగిసిన వెనుక ఇప్పుడు చేసిన పోరాటం మరో అవతారమని కూడా అన్నాడు.

ఇందులో రెండు పదాలు గమనించదగ్గవి. ఒకటి అవతారం కాగా, రెండవది అది ముగియటమన్నది. గ్రామీణుల జీవితంలో పురాణాలు, అవతారాలు, అవి సాధించిన మహత్కార్యాలకు పెద్ద స్థానం ఉంటుంది. ఆ వృద్ధుడు తను జీవిస్తున్న తెలంగాణలో, తన జీవిత కాలంలోని రెండు అవతారాల గురించి ప్రస్తావించాడు. పురాణ అవతారాలు తమ లక్ష్యాలను సాధించిన తర్వాత తమ అవతారాలను తామే చాలిస్తాయని గ్రామీణులకు తెలిసిన విషయం. మరి తన జీవితకాలంలో తాను అంటున్న రెండు అవతారాలు ఏవి? అందుకు సమాధానాన్ని ప్రత్యేకంగా అడగనక్కరలేదు. కానీ, రైతాంగ పోరాట అవతారాన్ని పక్కకు ఉంచి వర్తమానానికి వస్తే, ప్రస్తుత అవతారం తన లక్ష్యాన్ని సాధించలేదన్న భావన ఆయన అంతరార్థంగా కనిపిస్తున్నదే. అయినప్పటికీ, పాక్షికంగానైనా ఏమైనా సాధించిందా? అయితే, ఏమిటది? పూర్తిగా సాధించలేనిది ఎందువల్ల? ముమ్ముందు మరో అవతారం అవసరం కావచ్చునా? అయితే అది రావచ్చునా? ఈ మాటలు తనేమీ చెప్పలేదు. నేను అడగలేదు. ఈసారి కలిసినప్పుడు అడగాలి. నేనే వాళ్ల ఊరికి పోయి అయినా. ఈ ప్రశ్నలన్నింటిపై చాలామంది చాలా చర్చలు చేస్తున్నారు. ఇటీవలి వారాలలోనే కాదు, కొద్ది సంవత్సరాలుగా. అవన్నీ 'పైవారు' తమ దృష్టితో, అనుభవాలతో, మేధో దార్శనికతలతో చేస్తున్న చర్చలు. 'కింది వారి' దృష్టి, అనుభవాలు, ఆలోచనలు ఎక్కడా కనిపించవు. సమస్త విషయాలలో జరుగుతున్నట్టే ఇందులోనూ జరుగుతున్నది. ఇది మనకు ఎప్పుడూ ఉన్న సమస్యే. చివరికి పరిణామ క్రమాలు ఏమి తేల్చిచెప్తాయన్నది వేచిచూడవలసిన విషయం ఇక్కడ గమనించవలసిన మాట ఒకటున్నది. స్వాతంత్ర్యానికి ముందు, ఆ తర్వాత 90 ఏండ్ల పాటు జీవితాన్ని చూసిన ఆ వృద్ధుడు, అసలు అవతారాల అవసరం లేదని అనటం లేదు. అవి విఫలమయ్యాయని మాత్రమే అనుకుంటున్నాడు. దానినట్లుంచి రెండు ప్రశ్నలున్నాయి. 'అన్నల అవతారం' ఎందుకు విఫలమై ముగుస్తున్నది? ఇది తెలంగాణ, భారతదేశానికి సంబంధించినది కాగా, ప్రపంచమంతటా కమ్యూనిజం ఎందుకు విఫలమైందనేది రెండవది. వీటిలో మొదటిదానికి మాత్రం పరిమితమవుదాము. ఒక మాట ముందే చెప్పాలి. 'అన్నల అవతారం'లో జరుగుతూ వచ్చిన మంచిచెడులు, తప్పొప్పుల గురించి మాట్లాడటం లేదిక్కడ. వాటి విషయమై మొదటినుంచి ఇప్పటివరకు ఒకవైపు అంతర్గతంగా, మరొకవైపు బయటినుంచి తలెత్తుతూ వచ్చిన ప్రశ్నలు, చర్చలు, సందేహాలు ఏమిటన్నది తెలియాలి. అవి అనేకానేకం. అన్నీ తెలియగల అవకాశం ఎవరికైనా ఉందో లేదో చెప్పలేము. తెలిసినంతవరకైనా కొన్నింటిని పేర్కొంటే, మొత్తం 55 సంవత్సరాల నక్సలైట్ 'అవతార' సమీక్షకు అవి కొంత ప్రాతిపదిక కాగలవు. తీర్పులు ఎవరికి వారు చెప్పవచ్చు. అయితే, ఒక మాట గుర్తించాలి. ప్రస్తుత పరిణామాలు రాత్రికి రాత్రి సంభవిస్తున్నవి కావు. బహుశా తొలి దశ నుంచే ఆరంభమైన ప్రశ్నలు, లోపాలు, వాటికి సమాధానాలను కనుగొనలేకపోవటం నుంచి పేరుకుపోయిన సమస్యలు కారణమనాలి. హక్కులను, మార్పును ప్రజలు కోరితే వ్యవస్థ సాయుధంగా అణచివేయజూస్తుందని, అణచివేతను ఎదుర్కొనేందుకు, ఆ క్రమంలో ప్రస్తుత వ్యవస్థను కూలదోసి పేదల వ్యవస్థను ఏర్పాటుచేసేందుకు ప్రజలు తప్పనిసరిగా సాయుధులు కావలసి ఉంటుందన్నది విప్లవకారులు తార్కికంగా చేసే మౌలిక సూత్రీకరణ. అయితే, భారతదేశం వంటి ప్రజాస్వామిక దేశంలో, పేదల అవసరాలు, హక్కులు, సంక్షేమాలు ఎంత పరిమితంగా అమలవుతున్నప్పటికీ, ప్రజలు ఆ ఆశలను వదిలి సాయుధ పోరాటం వైపు మళ్లగలరా అనే ప్రశ్న మొదటినుంచీ ఉంది. కొందరు వ్యక్తులు, వర్గాలు ఆ విధంగా మళ్లినా, రాజ్యవ్యవస్థ వారిని అణచివేయటం, లేదా అదనపు సంక్షేమ చర్యలు తీసుకోవటం అనే ద్విముఖ వ్యూహాన్ని అనుసరించినట్టయితే ఏమిటనేది కూడా కొత్తలోనే ప్రస్తావనకు వచ్చిన చర్చ. వాస్తవానికి ఆచరణ రీత్యా కూడా ఈ రెండూ ఒక దశాబ్దం తిరగకుండానే మొదలయ్యాయి. వాటి ప్రభావాలూ కనిపించసాగాయి. వాటికి అదనంగా, ప్రజాస్వామిక వ్యవస్థ పట్ల, అది కల్పించగల అవకాశాల పట్ల కనీసం ఒక పరిమితి మేరకైనా ఉండే ఆశలూ ప్రజలపై ప్రభావాన్ని చూపసాగాయి. పోతే, విప్లవ సిద్ధాంతకారులు వేర్వేరు గ్రూపులుగా విడిపోవటం ఇంచుమించు మొదటినుంచే ఉన్నది. సాయుధ పోరాటం సూత్ర రీత్యా 'తప్పనిదే' అయినా, అందుకు అనువైన పరిస్థితులు ఏర్పడ్డాయా అన్నది ఒక ప్రశ్న. దానిపై ఏకాభిప్రాయం లేకపోయింది. ఏర్పడిందన్న వారిలో కొందరు సాయుధ పోరాటమే 'ఏకైక' మార్గమనగా, పలు మార్గాలలో అది కూడా ఒకటి కావాలన్నారు మరికొందరు. అజ్ఞాతంలో మాత్రమే పనిచేయాలని, ప్రజా సంఘాలు అక్కరలేదని, పేదల సమస్యలపై ఆర్థిక పోరాటాలు పక్కదారి పట్టిస్తాయని కొందరు వాదించగా, కొందరు విభేదించారు.

కమ్యూనిస్టులకు ప్రజల మధ్య ఉంటూ పనిచేయటం, వారిని సంఘటితపరచి వివిధ సమస్యలపై ప్రజా పోరాటాలు సాగిస్తూ వారిని తమ వెంట నిలబెట్టుకోవటం కూడా చాలా అవసరమన్నారు వారు. ఆ క్రమంలో 'వర్గ శత్రువులు' అనే వారిని వ్యక్తిగతంగా 'నిర్మూలించట'మనేది సరైనదా, కాదా? అనే వివాదం తీవ్రంగా సాగింది. కొందరు ఆ పని పట్టుదలగా చేయగా, కొందరు గట్టిగా వ్యతిరేకించారు. విప్లవకారులు ఎన్నికలలో పాల్గొనాలా లేదా అనేది ఒక పెద్ద ప్రశ్నగా మారింది. చట్టసభలు 'పందుల దొడ్లు' అని, కనుక ఆ జోలికి పోవటం ఎంతమాత్రం సరికాదన్నది కొందరి వైఖరి కాగా, చట్టసభలపై మౌలికంగా భ్రమలు అక్కరలేదుగాని, అదే సమయంలో ప్రజలకు ఆ సభలపై 'భ్రమలు' ఉన్నందున ప్రజలను సమస్యలపై సంఘటితపరిచి చట్టసభలలో ఆ సమస్యలపై ప్రభుత్వాలను ఒత్తిడి చేసేందుకు ఒక ఎత్తుగడగా ఎన్నికలను ఉపయోగించుకోవాలని కొందరు వాదించారు. ఎవరి పద్ధతిలో వారు ముందుకువెళ్లారు. విశేషం ఏమంటే, ఎన్నికలు ససేమిరా అన్నవారు కూడా, తాము పోటీ చేయకపోయినా, 'ఎత్తుగడల' పేరిట ఏదో ఒక పార్టీని పరోక్షంగా బలపరచటమూ జరిగింది. మరికొన్ని సందర్భాలలో ప్రజల ను ఒప్పించటానికి బదులు ఎన్నికల అభ్యర్థులపై దాడులు చేయడం, ఓట్లు వేయరాదంటూ ప్రజలను బెదిరించటం కూడా కనిపించాయి. ఇంతకూ ఓట్ల విషయమై పేదల ఆలోచనలు ఏమిటో ఏ నక్సలైట్ గ్రూపు అయినా ఎప్పుడైనా వారి అభిప్రాయాలను తెలుసుకునే ప్రయత్నం చేసిందో లేదో తెలియదు.

ఈ క్రమంలో కొంతకాలం గడిచేసరికి, నక్సలైట్ గ్రూపులు ఒకరినొకరు దుందుడుకువాదులు, రివిజనిస్టులు, నయా రివిజనిస్టులు, సాయుధ రివిజనిస్టుల వంటి పేర్లతో నిందించుకోవటం మొదలుపెట్టారు. కొన్ని గ్రూపులు చీలిపోసాగాయి. అంతటితో ఆగక సిద్ధాంతాల పేరిట అయితేనేమి, ఒకరి ప్రభావం కింద ఉన్న ప్రాంతాలను తమ ప్రభావం కిందకు తెచ్చుకోవటం కోసమైతేనేమి పరస్పరం సాయుధ దాడులకు, హత్యలకు పాల్పడటం మొదలైంది. ఈ చర్యలకు మద్దతుగా సిద్ధాంతాల నుంచి ఇతరదేశాల విప్లవ చరిత్రల నుంచి ఎవరికి అనుకూలమైన దృష్టాంతాలను వారు ఉదహరిస్తూపోయారు. ఈ బలాలు, బలహీనతల మధ్య, మరోవైపు నుంచి రాజ్యవ్యవస్థ ఒత్తిడులు, అణచివేతలు పెరిగిపోతుండగా, తమ ప్రభావంలోని ప్రాంతాలు తగ్గుతుండగా, ఉద్యమంలో చేరే పట్టణ, గ్రామీణ యువకుల సంఖ్య పడిపోతుండగా, క్రమంగా ఉద్యమ ప్రాంతాలు విస్తరించటం మాట అట్లుంచి వేగంగా కుంచించుకుపోవటం మొదలైంది. మైదాన ప్రాంతాలలో ప్రజాదరణ వేగంగా తగ్గటంతో మహాపీడనకు గురయ్యే అమాయక గిరిజనులు నివసించే దట్టమైన అడవులు తమకు శరణ్యంగా మిగిలాయి. తీవ్రవాద గ్రూపులకు, వాటి అనుబంధ సంస్థలకు దాదాపు మొదటినుంచీ మూడు విషయాలు మరో విధమైన సమస్యగా మారి వేధించాయి. ఒకటి, కుల సమస్యను పట్టించుకోకపోవటం అట్లుంచి స్వయంగా తమకు గల కులతత్వం. రెండు, ఆర్థికపరమైన అవినీతి. మూడు, లైంగికపరమైన అనైతికతలు. ఇవి ఎంత విస్తారంగా ఉండేవన్నది చెప్పలేము. కానీ ఉండటమే గాక ఉద్యమాన్ని, అనుబంధ సంస్థలను ఏదో ఒక మేర అప్రతిష్ట పాలు చేయటం నిజం. ఇటువంటి ధోరణులు కిందిస్థాయిలో ఉంటే అర్థం చేసుకోవచ్చు. కానీ, పైస్థాయిలలోనూ చోటుచేసుకున్నాయి. అంతేకాదు, అవాంఛనీయ ధోరణులు కాలం గడిచిన కొద్దీ తగ్గిపోవాలి. కానీ, యాభై ఏండ్లు దాటినా అది జరగలేదు. మరొక అపసవ్యపు ధోరణి ప్రజాస్వామిక విలువలు, ధోరణులు ఎంతమాత్రం లేకపోవటం.

చివరికి వచ్చేసరికి, సిద్ధాంతపరమైన, వ్యూహాలూ-ఎత్తుగడల పరమైన ప్రశ్నలు తేలలేదు. వేర్వేరు విప్లవ సంస్థల మధ్య ఐక్యతలు అరుదుగా తప్ప జరగలేదు. చీలికలు మరింతగా చోటుచేసుకుంటూ పోయాయి. భౌగోళికంగా విస్తరణలు లేకపోగా కుంచించుకుపోవటాలు ఎక్కువయ్యాయి. ప్రజలలో నమ్మకం తగ్గటం పాతికేండ్లు గడిచేసరికే మొదలైంది. పరిస్థితులు, తరాలు, వారి ఆలోచనలు మారుతుండగా వాటిపై అవగాహన లేకపోయింది. సైద్ధాంతిక అన్వయాలు లేకపోయాయి. మొదటినుంచీ గల వివిధ ప్రశ్నలకు సమాధానాలు రాజకీయంగా లేకపోగా ఆయుధ బలం, హింస మాత్రమే శరణ్యమయ్యే పరిస్థితి ఏర్పడింది. బయటినుంచి చేరేవారి సంఖ్య గణనీయంగా పడిపోయి, అమాయక ఆదివాసీలు తమ రక్షణ దుర్గంగా బందీలుగా మిగిలారు. వీటితో పాటు, ఇంకా ఇదేవిధమైన అంతర్గత బలహీనతలు ఒకవైపు, పరాకాష్ఠకు చేరిన రాజ్యవ్యవస్థ అణచివేత మరొకవైపు కలిసి 'అన్నల అవతారాన్ని' కనీసం ప్రస్తుతానికి ముగింపునకు తెస్తున్నాయి.

# పొట్టలో నులి పురుగులు ఉండి ఇబ్బందులు పడుతున్నారా..?

## అయితే ఈ చిట్కాలను పాటించండి..!



పొట్టలో పురుగులు ఏర్పడడం అనే సమస్య సాధారణంగా కొందరికి వరచూ వస్తుంది. ముఖ్యంగా చిన్నారులు ఎక్కువగా ఈ సమస్య బారిన పడుతుంటారు. అలాగే కొందరు పెద్దలకు కూడా అప్పుడప్పుడు ఈ సమస్య వస్తుంది. పొట్టలో పురుగులు ఏర్పడేందుకు పలు కారణాలు ఉంటాయి. కలుషితమైన ఆహారం తినడం లేదా నీళ్లను తాగడం, సరిగ్గా ఉడకని మాంసం తినడం, సరిగ్గా శుభ్రం చేయని పండ్లు లేదా కూరగాయలను తినడం, దుర్గంధభరితమైన ప్రదేశంలో చెప్పులు లేకుండా నడవడం, చిన్నారులు అయితే మట్టిలో ఆడడం, మట్టిని తినడం, చేతులను లేదా కాళ్లను శుభ్రంగా కడగకపోవడం, ఇన్‌ఫెక్షన్లు ఉండడం వంటి కారణాల వల్ల జీర్ణాశయంలో పురుగులు ఏర్పడుతాయి. దీని వల్ల కడుపు నొప్పి, వికారం, వాంతులు అవడం, విరేచనాలు అవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి.

### వెల్లుల్లి, గుమ్మడికాయ విత్తనాలు..

పొట్టలో పురుగుల సమస్య ఉన్నవారు డాక్టర్ సూచన మేరకు మందులను వాడాల్సి ఉంటుంది. అలాగే పలు ఇంటి చిట్కాలను పాటించడం వల్ల కూడా ఈ సమస్య నుంచి సులభంగా బయట పడవచ్చు. పొట్టలో నులి పురుగుల సమస్య ఉన్నవారు వెల్లుల్లిని రోజూ తింటుంటే మేలు జరుగుతుంది. ఇందులో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్, యాంటీ ఫంగల్ గుణాలు ఉంటాయి. వెల్లుల్లిలో ఉండే సల్ఫర్ సమ్మేళనాలు పొట్టలో ఉండే పురుగులను నాశనం చేస్తాయి. అందువల్ల వెల్లుల్లిని పచ్చిగా తింటుంటే ఈ సమస్య నుంచి బయట పడవచ్చు. అలాగే గుమ్మడికాయ విత్తనాలను తింటున్నా కూడా ఉపయోగం ఉంటుంది. ఈ విత్తనాల్లో కుకుర్‌బిటాసిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది పొట్టలోని పురుగులను నాశనం చేస్తుంది. పురుగులను సమర్థవంతంగా బయటకు పంపిస్తుంది. కనుక గుమ్మడికాయ విత్తనాలను తింటుంటే మేలు జరుగుతుంది.

### బొప్పాయి పండ్లు, కొబ్బరినూనె..

పొట్టలోని పురుగుల సమస్యకు బొప్పాయి పండ్లు కూడా ఎంతగానో పనిచేస్తాయి. ఈ పండ్లలో పపైన్ అనే ఎంజైమ్ ఉంటుంది. ఇది యాంటీ వార్మ్ గుణాలను కలిగి ఉంటుంది. కనుక క్రిములను నాశనం చేస్తుంది. బొప్పాయి పండ్లను తింటున్నా కూడా ఈ సమస్య నుంచి బయట పడవచ్చు. ఈ సమస్యకు కొబ్బరినూనె కూడా అద్భుతంగా పనిచేస్తుంది. కొబ్బరినూనెలో యాంటీ మైక్రోబియల్, యాంటీ వైరల్, యాంటీ ఫంగల్ గుణాలు ఉంటాయి. ఇవి పొట్టలోని పురుగులను నాశనం చేస్తాయి. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉండేలా చేస్తాయి. కొబ్బరినూనెను ఒక టీస్పూన్ మోతాదులో రాత్రి పూట నిద్రకు ముందు తాగుతుంటే ఉపయోగం ఉంటుంది. దీని వల్ల మలబద్ధకం సైతం తగ్గిపోతుంది. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది.

### వాల్ నట్స్, అల్లం రసం..

పొట్టలో ఉన్న పురుగులు తొలగిపోవాలంటే వాల్ నట్స్ కూడా పనిచేస్తాయి. వీటిని నీటిలో నానబెట్టి తింటుంటే మేలు జరుగుతుంది. ఈ నట్స్‌లో యాంటీ పారాసైటిక్ గుణాలు ఉంటాయి. కనుక వీటిని తింటుంటే పొట్టలోని క్రిములు నశిస్తాయి. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. అలాగే ఫైబర్ అధికంగా ఉండే ఆహారాలను తింటున్నా కూడా ఈ సమస్య ఉన్నవారికి మేలు జరుగుతుంది. తృణ ధాన్యాలు, బీన్స్, కూరగాయలు, ఆకుకూరలను తినాలి. భోజనానికి ముందు ఒక టీస్పూన్ అల్లం రసాన్ని రోజుకు 2 సార్లు సేవిస్తున్నా కూడా ఉపయోగం ఉంటుంది. ఇందులో ఉండే యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు పొట్టలోని క్రిములను నాశనం చేస్తాయి. దీని వల్ల జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. అలాగే పెరుగు, క్యారెట్లు, బీట్ రూట్ లను తింటున్నా కూడా ఉపయోగం ఉంటుంది. ఇలా ఆయా చిట్కాలను పాటిస్తూ ఆహారాలను తింటుంటే పొట్టలోని నులి పురుగులను తొలగించుకోవచ్చు. దీంతో జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది.





## బాలకృష్ణ మూవీలో స్వింగ్ జరా సర్‌ప్రైజ్...!




## జూనియర్ నితిన్ చికిరి చికిరి

**ఇప్పుడు టాలీవుడ్ నటుడు నితిన్ కుమారుడు ఏడాది వయసున్న అవ్యుత్ కూడా చికిరి పాటకు స్టెప్పు కలిపాడు.**

## రామ్ తో రూమర్లు.. ఫుల్ క్లారిటీ ఇచ్చిన భాగ్యశ్రీ



హీరోయిన్ భాగ్యశ్రీ టాలీవుడ్ లో వరుసగా సినిమాలు చేస్తూ మంచి గుర్తింపు సంపాదించుకున్న విషయం తెలిసిందే. మిస్టర్ బచ్చన్, కింగ్ డమ్ సినిమాల తర్వాత రీసెంట్ గా కాంత మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన అమ్మడు.. ఇప్పటి వరకు సరైన హిట్ ను అందుకోలేదు. కానీ తన అందం, అభినయంతో అందరినీ ఫిదా చేసిందని చెప్పాలి. ఇప్పుడు ఆంధ్రా కింగ్ తాలుకా మూవీతో అదిరిపోయే హిట్ అందుకోవాలని చూస్తున్నారు భాగ్యశ్రీ. నవంబర్ 28వ తేదీన విడుదల కానున్న ఆ సినిమాలో రామ్ పోతినేని సరసన నటించిన ఆమె.. మరోసారి తన యాక్టింగ్ తో అలరించడం దాదాపు ఖాయమే. అదే సమయంలో ఆమె రిలేషన్ షిప్ గురించి కొద్ది రోజులుగా వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. పాపం శ్రద్ధా... విఠాబాయి కోసం చాలా కష్టం రామ్ పోతినేని- భాగ్యశ్రీ బోర్సే మధ్య సమ్ థింగ్ సమ్ థింగ్ ఉందంటూ కొంతకాలంగా ఊహాగానాలు చక్కర్లు కొడుతున్నాయి. ఆంధ్రా కింగ్ తాలూకా మూవీ షూటింగ్ టైమ్ లోనే ప్రేమలో పడ్డారని ప్రచారం జరుగుతోంది. కానీ అందులో నిజం అనేది ఎవరికీ తెలియకపోయినా.. రూమర్స్ మాత్రం సోషల్ మీడియాలో స్ప్రెడ్ అవుతూనే ఉన్నాయి. ఇప్పటికే ఆ విషయంపై పలుమార్లు పరోక్షంగా స్పందించిన భాగ్యశ్రీ బోర్సే.. ఇప్పుడు ఓ ఇంటర్వ్యూలో క్లారిటీ ఇచ్చారు. తాను, రామ్ మంచి ఫ్రెండ్స్ అని తెలిపారు. అంతేకాదు రామ్ ను తాను ఆరాధిస్తానని చెప్పారు. ఆయన చాలా మంచి యాక్టర్ అంటూ ప్రశంసలు కురిపించారు. సినిమా కోసం కష్టపడి పని చేస్తారని కొనియాడారు. బాలకృష్ణ మూవీలో స్వింగ్ జరా సర్‌ప్రైజ్...! ప్రస్తుతం భాగ్యశ్రీ కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ గా మారగా.. రూమర్స్ కు క్లియర్ గా చెక్ పడినట్లయింది. అయితే రీసెంట్ గా మరో ఇంటర్వ్యూలో తాను ఎవరితో లవ్ లో లేనని తెలిపారు. అయితే కన్ఫర్మ్ గా లవ్ మ్యారేజ్ చేసుకుంటానని చెప్పారు. దీంతో ప్రేమలో లేకుండా లవ్ మ్యారేజ్ చేసుకుంటానని ఎలా చెబుతున్నారని హోస్ట్ అడిగారు. అప్పుడు తనకు ప్రేమ మీద విపరీతమైన విశ్వాసం ఉందని చెప్పిన భాగ్యశ్రీ.. ఎప్పటికైనా తనకు అర్థం చేసుకుని, నచ్చే వ్యక్తి జీవితంలోకి వస్తాడనే నమ్మకం ఉందని అన్నారు. అందుకే ప్రేమ వివాహం చేసుకోవాలని అనుకుంటున్నానని క్లారిటీ

అఖండ 2 సినిమా ప్రమోషన్ కార్యక్రమాలు పూర్తయిన తర్వాత పూర్తి స్థాయిలో ఆ సినిమాను ప్రారంభించాలని భావిస్తున్నారు.

నందమూరి బాలకృష్ణ గత రెండు మూడు సంవత్సరాలుగా ఫుల్ ఫామ్‌లో ఉన్నారు. ఆయన నుంచి వచ్చిన సినిమా మినిమం గ్యారెంటీ అన్నట్లుగా ఉంటుంది అని అభిమానులు చాలా ఆనందంగా కామెంట్స్ చేస్తూ ఉన్నారు. బాలకృష్ణ గత చిత్రం డాకు మహారాజ్ కి మంచి స్పందన వచ్చింది. ఆ సమయంలో ఉన్న పరిస్థితుల కారణంగా సినిమా ఆశించిన స్థాయిలో వసూళ్లు నమోదు చేయలేక పోయింది. కానీ 2025 కి మంచి స్టార్టింగ్‌ను డాకు మహారాజ్ ఇచ్చిందని, కచ్చితంగా ఫ్యాన్స్ మూవీ అంటూ ఆ సినిమా గురించి రిపోర్ట్ వచ్చింది. 2025లోనే అఖండ 2 సినిమాతో బాలకృష్ణ రాబోతున్నాడు. అనుకోని కారణాల వల్ల ఆలస్యం అవుతూ వచ్చిన డాకు మహారాజ్ సినిమాను డిసెంబర్‌లో ప్రేక్షకుల ముందుకు తీసుకు రాబోతున్నారు. ఇప్పటికే ప్రమోషన్ కార్యక్రమాలు మొదలు పెట్టిన విషయం తెల్సిందే. పాపం శ్రద్ధా... విఠాబాయి కోసం చాలా కష్టం గోపీచంద్ మలినేని దర్శకత్వంలో బాలకృష్ణ... మరో వైపు బాలకృష్ణ తన తదుపరి సినిమాకు సంబంధించి గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం జరిగింది. తనకు హిట్ ఇచ్చిన దర్శకుడు గోపీచంద్ మలినేని దర్శకత్వంలో బాలకృష్ణ తదుపరి సినిమాకు రెడీ అవుతున్నాడు. అఖండ 2 సినిమా ప్రమోషన్ కార్యక్రమాలు పూర్తయిన తర్వాత పూర్తి స్థాయిలో ఆ సినిమాను ప్రారంభించాలని భావిస్తున్నారు. ఇప్పటికే కొన్ని కీలక సన్నివేశాల చిత్రీకరణ జరిగినట్లు సమాచారం అందుతోంది. ఇటీవల సినిమా గురించి అధికారిక ప్రకటన రావడంతో అభిమానులు ఫుల్ ఖుషీగా ఉన్నారు. బాలకృష్ణను జనాలు ఎలాగైతే చూడాలి అనుకుంటారో గోపీచంద్ మలినేని అలాగే చూపిస్తాడు అనే నమ్మకం ఫ్యాన్స్ వ్యక్తం చేస్తున్నారు. ఈసారి ఒక పీరియాడిక్ మూవీ అని, చారిత్రాత్మక మూవీ అంటూ వార్తలు వస్తున్నాయి. ఇప్పటి వరకు మేకర్స్ నుంచి ఆ విషయమై ఎలాంటి క్లారిటీ మాత్రం రాలేదు. రామ్ తో రూమర్లు.. ఫుల్ క్లారిటీ ఇచ్చిన భాగ్యశ్రీ బాలకృష్ణ అఖండ 2 సినిమా రిలీజ్... ఇటీవలే బాలకృష్ణ, గోపీచంద్ మలినేని కాంబోలో రూపొందుతున్న సినిమాలో నయనతార రాణి పాత్రలో కనిపించబోతుంది అంటూ ప్రకటన వచ్చింది. బాలకృష్ణతో మరోసారి నయనతార సినిమా చేసేందుకు సైన్ చేయడంతో అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇదే సమయంలో ఈ సినిమా కోసం తమన్నాతో సంప్రదింపులు జరుపుతున్నారనే వార్తలు వస్తున్నాయి. బాలయ్య సినిమాలో మాస్ ఆడియన్స్ కోసం ఐటెం సాంగ్‌ను పెట్టడం చాలా కామన్ విషయం. ఇప్పుడు బాలయ్య, గోపీచంద్ కాంబో మూవీలో వచ్చే ఐటెం సాంగ్ లో తమన్నాను నటింపజేసే విధంగా చర్చలు నడుస్తున్నాయట. ఈ మధ్య కాలంలో తమన్నా ఐటెం సాంగ్స్ కి మంచి స్పందన లభిస్తోంది. ముఖ్యంగా ఆమె నర్తించిన ఐటెం సాంగ్స్ ఉన్న సినిమాలు భారీ విజయాన్ని సొంతం చేసుకుంటున్నాయి. అందుకే బాలయ్య 111 సినిమాలో ఐటెం సాంగ్‌కు ఆమెను ఎంపిక చేస్తారని తెలుస్తోంది. ఆడియన్స్ ఆ అతినే కోరుకుంటున్నారు తమన్నా ఐటెం సాంగ్ కి ఓకే గతంలో ఎన్టీఆర్ మూవీ జై లవకుశ లో స్వింగ్ జరా అంటూ తమన్నా చేసిన సందడి అంతా ఇంతా కాదు. ఆ మధ్య జైలర్ సినిమాలో ఈమె కావాలా అంటూ చేసిన డాన్స్ ను ఇంకా కూడా ప్రేక్షకులు గుర్తు చేసుకుంటూనే ఉన్నారు. ఇంకా స్త్రీ 2, అరణ్మయి 4, అల్లుడు శ్రీను, కేజీఎఫ్ ఇలా పలు సినిమాల్లో తమన్నా ఐటెం సాంగ్ చాలా స్పెషల్‌గా నిలిచింది. ఇతర భాషల సినిమాలు, సిరీస్‌లతో బిజీగా ఉన్న తమన్నా ఇప్పటి వరకు బాలకృష్ణతో స్క్రీన్ షేర్ చేసుకోలేదు. సీనియర్ హీరోలు అందరితో సినిమాలు చేసిన ఈమె ఇప్పుడు మొదటి సారి బాలకృష్ణతో స్టెప్స్ కి రెడీ అవుతోంది. ఈ సినిమా వచ్చే ఏడాది ద్వితీయార్థం ఆరంభంలోనే విడుదల చేసే విధంగా ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం అందుతోంది. బాలకృష్ణ, నయనతార హిట్ కాంబోగా పేరుంది, ఇక తమన్నా ఐటెం సాంగ్ తో మాస్ కి పిచ్చెక్కడం ఖాయం, గోపీచంద్ మలినేని వరుస హిట్స్ తో జోరు మీద ఉన్నాడు. కనుక బాలయ్య 111 సినిమా హిట్ ఖాయం అని అభిమానులు ధీమాతో ఉన్నారు.

చికిరి చికిరి.. కొద్ది రోజులుగా ఇంటర్నెట్‌ని ఊపేస్తున్న లేటెస్ట్ సాంగ్ ఇది. చికిరి. పాటకు రామ్ చరణ్ మ్యాజికల్ హుక్ స్టెప్, చీరలో జాన్వీ హొయలు ప్రత్యేక ఆకర్షణగా మారగా, స్వరమాంత్రికుడు, ఆస్కార్ గ్రహీత ఏ.ఆర్ రెహమాన్ మాస్ బీట్ గుండెల్లో లయను పెంచుతోంది. చికిరి పాటకు యూత్ వెర్రిగా డ్యాన్సులు చేస్తున్న వీడియోలు ఇంటర్నెట్ లో వైరల్ అవుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఇది ఒక వెర్రి వ్యామోహంగా మారింది. ప్రభాస్‌తో సినిమా చేస్తూ... ఎన్టీఆర్‌పై ఇంట్రస్ట్ ఇప్పుడు టాలీవుడ్ నటుడు నితిన్ కుమారుడు ఏడాది వయసున్న అవ్యుత్ కూడా చికిరి పాటకు స్టెప్పు కలిపాడు. చిన్నారి అవ్యుత్ డాడీ నితిన్ తో కలిసి కార్ లో వెళుతున్నాడు. డెక్ లో చికిరీ పాట వినిపిస్తోంది. అద్భుతమైన బీట్ కి తగ్గట్టే, డాడీతో పాటు చేతిని తిప్పుతూ అవ్యుత్ ఈ పాటను ఆస్వాధిస్తున్నాడు. నితిన్ ఒడిలో కూచుని అతడు ఎంతో క్యూట్ గా కనిపిస్తున్నాడు. 2020 లో నితిన్- షాలిని జంట వివాహమైంది. 2024లో వీరికి అవ్యుత్ జన్మించాడు. ఈ జంట గత సంవత్సరం సెప్టెంబర్‌లో తమ మొదటి బిడ్డ పుట్టాడని ప్రకటించి అభిమానులను ఆనందపరిచారు. సోషల్ మీడియా లో నితిన్ ఆ బిడ్డ పేరు అవ్యుత్ అని ప్రకటిస్తూ... మా కుటుంబంలో కొత్త స్టార్ అని ఆనందం వ్యక్తం చేసాడు. చిన్నారి అవ్యుత్ రాక నితిన్- షాలిని కుటుంబాలకు ఎంతో ఆనందాన్నిచ్చింది. ఈ జంట తమ వ్యక్తిగత జీవితాన్ని సోషల్ మీడియాల్లో పోస్ట్ చేసిన ప్రతిసారీ అభిమానులు ప్రేమను ప్రదర్శిస్తూనే ఉన్నారు. అవ్యుత్ కు ఒక సంవత్సరం నిండిన క్రమంలో వేడుకలకు సంబంధించిన ఫోటోలు వైరల్ అయ్యాయి. మళ్లీ ఇప్పుడు అవ్యుత్ కార్ లో తన తండ్రితో వెళుతూ చికిరీ పాటను ఆస్వాధిస్తున్న వీడియో ఇంటర్నెట్ లో వైరల్ గా మారుతోంది. పాపం శ్రద్ధా... విఠాబాయి కోసం చాలా కష్టం నితిన్ నటించిన చివరి సినిమాలు ఆశించిన విజయాలు సాధించలేదు. అతడు నటించిన తమ్ముడు ఇటీవల నెట్‌ఫ్లిక్స్ లో స్ట్రీమ్ అవుతోంది. తదుపరి నితిన్ ఒక స్పోర్ట్స్ డ్రామాలో కనిపించనున్నారు. విక్రమ్ కే కుమార్ దర్శకత్వం వహించనున్న ఈ స్పోర్ట్స్ డ్రామాపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఇష్క్ లాంటి బ్లాక్ బస్టర్ కోసం విక్రమ్ కే- నితిన్ కలిసి పని చేసారు. అందుకే తదుపరి సినిమా పెద్ద హిట్ అవుతుందని అభిమానులు ఆశిస్తున్నారు.



## రాజు వెడ్స్ రాంబాయి.. 3 రోజుల లెక్క ఎంతంటే?

**'రాజు వెడ్స్ రాంబాయి'.. ఇప్పుడు ఎక్కడ చూసినా ఇదే మాట. ఒక హార్ట్ టచింగ్ లవ్ స్టోరీగా వచ్చిన ఈ సినిమాకు ప్రేక్షకులు బ్రహ్మారథం పడుతున్నారు.**

బాక్సాఫీస్ దగ్గర ఎప్పుడు ఏ మ్యాజిక్ జరుగుతుందో ఎవరూ ఊహించలేరు. స్టార్ హీరోలు లేరు, భారీ బడ్జెట్ లేదు.. అయినా సరే థియేటర్ల దగ్గర హౌస్ ఫుల్ బోర్డులు కనిపిస్తున్నాయి. కంటెంట్ ఉంటే జనం నెత్తిన పెట్టుకుంటారని మరోసారి రుజువైంది. కేవలం మౌత్ టాక్ తోనే దూసుకెళ్తున్న ఒక చిన్న సినిమా, ఇప్పుడు ట్రేడ్ వర్గాల లెక్కలను తారుమారు చేస్తోంది. 'రాజు వెడ్స్ రాంబాయి'.. ఇప్పుడు ఎక్కడ చూసినా ఇదే మాట. ఒక హార్ట్ టచింగ్ లవ్ స్టోరీగా వచ్చిన ఈ సినిమాకు ప్రేక్షకులు బ్రహ్మారథం పడుతున్నారు. క్రిటిక్స్ సైతం ఈ 'కల్ట్' సినిమాను ప్రశంసిస్తున్నారు. మొదట చిన్న సినిమాగా రిలీజ్ అయినా, ఇప్పుడు వస్తున్న రెస్పాన్స్ చూస్తుంటే ఇది పెద్ద రేంజ్ హిట్టు దిశగా వెళ్తున్నట్లు చిత్ర యూనిట్ చెబుతోంది. పాపం శ్రద్ధా... విఠాబాయి కోసం చాలా కష్టం అసలు విషయం ఏంటంటే, ఈ సినిమా కలెక్షన్స్ రోజురోజుకూ పెరుగుతున్నాయి. మొదటి రోజు కంటే రెండో రోజు, రెండో రోజు కంటే మూడో రోజు వసూళ్లు ఎక్కువగా రావడం నిజంగా విశేషం. కేవలం మూడు రోజుల్లోనే ఈ సినిమా ఏకంగా రూ. 7.28 కోట్ల గ్రాస్ వసూలు చేసి అందరినీ ఆశ్చర్యపరిచిందని మేకర్స్ చెబుతున్నారు. ఒక కొత్త హీరో, కొత్త డైరెక్టర్ సినిమాకు ఈ రేంజ్ ఓపెనింగ్స్ రావడం అంటే మామూలు విషయం కాదు. సాయిలు కంపాటి దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమాను బన్నీ వాస్, వంశీ నందిపాటి గ్రాండ్ గా రిలీజ్ చేయడం సినిమాకు బాగా ప్లస్ అయ్యింది. అఖిల్ రాజ్, తేజస్విని తమ నటనతో ఆడియన్స్ ను కట్టిపడేశారు. ముఖ్యంగా క్లైమాక్స్ ఎమోషన్స్, రా అండ్ రస్టిక్ మేకింగ్ ప్రేక్షకులకు కొత్త అనుభూతిని ఇస్తున్నాయి. అందుకే జనం థియేటర్లకు క్యూ కడుతున్నారని మేకర్స్ చెబుతున్నారు. బాలకృష్ణ మూవీలో స్వింగ్ జరా సర్‌ప్రైజ్...! ఈ సినిమా విజయం వెనుక టెక్నికల్ టీమ్ కృషి కూడా ఉంది. సురేష్ బొబ్బిలి మ్యూజిక్, వాజిద్ బేగ్ సినిమాటోగ్రఫీ సినిమా మూడ్ ను బాగా ఎలివేట్ చేశాయి. వేణు ఊడుగుల, రాహుల్ మోపిదేవి నిర్మాణ విలువలు సినిమాను రిచ్ గా చూపించాయి. 99 రూపాయల టికెట్ ధర కూడా ఈ కలెక్షన్స్ కి ఒక ప్రధాన కారణంగా చెప్పవచ్చు. 'రాజు వెడ్స్ రాంబాయి' బాక్సాఫీస్ దగ్గర సైలెంట్ గా వచ్చి వయొలెంట్ హిట్ కొట్టింది. మూడు రోజుల్లోనే 7 కోట్లు దాటడం అంటే, లాంగ్ రన్ లో ఈ సినిమా ఇంకెన్ని కలెక్షన్స్ అందుకుంటుందో చూడాలి. చిన్న సినిమాలకు ఇదొక ఊపిరి పోసిన విజయమని అంటున్నారు. కంటెంట్ బాగుంటే కలెక్షన్స్ వాటంతట అవే వస్తాయని మేకర్స్ సినిమాను మరింత ప్రమోట్ చేస్తున్నారు.



## ఆ సినిమాకు నేషనల్ అవార్డు వచ్చినా కొత్త అవకాశాలు మాత్రం రాలేదు

మామూలుగా సినీ ఇండస్ట్రీలో ఎవరికైనా ఒక సక్సెస్ వస్తే ఆ తర్వాత ఆఫర్లు ఎలా క్యూ కడతాయో అందరికీ తెలిసిందే. కానీ ఓ స్టార్ హీరోయిన్ కు మాత్రం కెరీర్ బెస్ట్ మూవీ వచ్చాక కూడా ఆరేడు నెలల పాటూ ఎలాంటి కొత్త ఆఫర్లు రాలేదని చెప్తోంది. ఆ హీరోయిన్ ఎవరో కాదు, మలయాళ భామ కీర్తి సురేష్. ఇండియన్ మూవీ హిస్టరీలో ఇప్పటివరకు వచ్చిన బెస్ట్ బయోపిక్స్ లో సావిత్రి జీవితంపై తీసిన మహానటి సినిమా కూడా ఒకటి. %యాశ్రీంశీ =ముఒ% - ఖుష్బూ ఐటెం సాంగ్ కౌంటర్... మీ ఫ్యామిలీ వాళ్లే అయ్యి ఉంటారు! సావిత్రితో నేషనల్ అవార్డు అందుకున్న మహానటి ఆ సినిమాలో సావిత్రి క్యారెక్టర్ లో ఎంతో గొప్ప యాక్టింగ్ చేసి ఆడియన్స్‌తో కన్నీళ్లు పెట్టించిన కీర్తి సురేష్ మహానటి మూవీలో యాక్టింగ్ కు గాను నేషనల్ అవార్డు కూడా అందుకున్నారు. అప్పటివరకు సినిమాల సెలక్షన్ తో సతమతమవుతున్న కీర్తి సురేష్ కు మహానటి సినిమా కొత్త కెరీర్ ను అందించింది. ఈ సినిమాతో కీర్తి అందుకున్న సక్సెస్, క్రేజ్, నటిగా ఆమె పొందిన గుర్తింపు అంతా ఇంతా కాదు. ప్రభాస్‌తో సినిమా చేస్తూ... ఎన్టీఆర్‌పై ఇంట్రస్ట్ మహానటి తర్వాత ఖాళీ గా ఉన్న కీర్తి సావిత్రి క్యారెక్టర్ లో జీవించి మెప్పించిన కీర్తి సురేష్ మహానటి తర్వాత వరుస ఛాన్సులతో బిజీగా ఉంటుందనుకుంటే తనకు ఓ వింత ఎక్స్‌పీరియెన్స్ ఎదురైనట్టు చెప్పారు. మహానటి తర్వాత తన లైఫ్ లో ఎదురైన పరిణామాల గురించి కీర్తి రీసెంట్ గా ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. మహానటి తర్వాత ఇండస్ట్రీలో తన మీద అంచనాలు చాలా పెరిగాయని చెప్పారు కీర్తి. ఆ సినిమా తర్వాత తనను స్పెషల్ క్యారెక్టర్లలోనే ఆడియన్స్ ఊహించుకున్నారని, అందుకే తనకు ఆ తర్వాత రెగ్యులర్ కమర్షియల్ సినిమాలు రాలేదని, దర్శకనిర్మాతలు కూడా తనను మహానటి లాంటి క్యారెక్టర్లలోనే ఊహించుకున్నారని, అందుకే తనకు కథలు, క్రియేటివ్ క్యారెక్టర్లు ఎక్కువగా రాలేదని, మహానటి రిలీజైన తర్వాత తనకు 6 నెలల పాటూ ఎలాంటి ఛాన్సులు రాలేదని కీర్తి చెప్పారు. పాపం శ్రద్ధా... విఠాబాయి కోసం చాలా కష్టం రివాల్వర్ రీటాగా ప్రేక్షకుల ముందుకు రానున్న కీర్తి ఆ ఆరు నెలల్లో తనకు ఎవరూ కథలు కూడా చెప్పలేదని, ఆ గ్యాప్ ను తాను మేకోవర్ కోసం వాడుకున్నట్టు చెప్పారు కీర్తి. కొంచెం టైమ్ తీసుకుని ఓపికగా వ్యవహరించాక కీర్తికి మళ్లీ ఛాన్సులు వచ్చి, స్టార్ హీరోలందరి సరసన నటించి స్టార్ హీరోయిన్ గా మారగా, కీర్తి నటించిన రివాల్వర్ రీటా నవంబర్ 28న ప్రేక్షకుల ముందుకు రానుంది. గత కొన్నాళ్లుగా సినిమాల విషయంలో కాస్త బ్రేక్ తీసుకున్న కీర్తికి ఈ సినిమా సక్సెస్ ఎంతో కీలకం కానుంది.

## విడుదలకు ముందే అదిరిపోయే బిజినెస్

**సరిగ్గా ఇప్పుడు టాలీవుడ్ యంగ్ హీరో ఆది సాయికుమార్ సినిమా విషయంలో ఇదే జరిగింది. విడుదలకు ఇంకా నెల రోజులు ఉండగానే, శంభాల సినిమా టేబుల్ ప్రాఫిట్ దిశగా అడుగులు వేస్తోంది.**




ఈ రోజుల్లో కంటెంట్ ఉంటే చాలు.. కాసుల వర్షం కురుస్తుందని మరోసారి రుజువైంది. హీరో గత సినిమాలు హిట్టయ్యాయా అన్నది పక్కన పెడితే.. కథలో దమ్ముంటే బిజినెస్ దానంతట అదే జరుగుతుంది. సరిగ్గా ఇప్పుడు టాలీవుడ్ యంగ్ హీరో ఆది సాయికుమార్ సినిమా విషయంలో ఇదే జరిగింది. విడుదలకు ఇంకా నెల రోజులు ఉండగానే, శంభాల సినిమా టేబుల్ ప్రాఫిట్ దిశగా అడుగులు వేస్తోంది. ఈమధ్య కాలంలో నాన్ థియేట్రికల్ రూట్లో సినిమాలకు అంతగా బిజినెస్ కలిసి రావడం లేదు. కానీ శంభాల సినిమా కాన్సెప్ట్, రీసెంట్ గా వచ్చిన ట్రైలర్ క్రియేట్ చేసిన ఇంపాక్ట్ తో సీన్ మొత్తం మారిపోయింది. మేకర్స్ ఊహించని రేంజ్ లో బిజినెస్ ఆఫర్స్ వచ్చాయి. థియేటర్లో రిలీజ్ కాకముందే డిజిటల్, శాటిలైట్ హక్కుల రూపంలో నిర్మాతల జేబులు నిండాయి. ఖుష్బూ ఐటెం సాంగ్ కౌంటర్... మీ ఫ్యామిలీ వాళ్లే అయ్యి ఉంటారు! ఆది సాయికుమార్ సరికొత్త రోల్ లో నటిస్తున్న మిస్టిక్ థ్రిల్లర్ 'శంభాల' ఓటీటీ హక్కులను ప్రముఖ తెలుగు ఓటీటీ సంస్థ 'ఆహా' ఫ్యాన్సీ రేటుకు దక్కించుకుంది. కేవలం టీజర్, ట్రైలర్ చూసే ఈ డీల్ క్లోజ్ అయినట్లు తెలుస్తోంది. ఇక బుల్లితెర విషయానికి వస్తే, ప్రముఖ ఛానల్ 'జీ తెలుగు' ఈ సినిమా శాటిలైట్ హక్కులను సొంతం చేసుకుంది. రిలీజ్ కు ముందే ఇలా రెండు మెయిన్ డీల్స్ క్లియర్ అవ్వడం సినిమాపై ఉన్న క్రేజ్ ను చూపిస్తోంది. అసలు ఈ రేంజ్ డిమాండ్ రావడానికి ప్రధాన కారణం ఇందులోని కథాంశం. 1980ల నాటి పల్లెటూరు, ఉల్కాపాతం, శివుడు, అసురుడి మధ్య యుద్ధం అనే బ్యాక్‌డ్రాప్ బయ్యర్లను బాగా ఆకర్షించింది. ట్రైలర్ లో సాయికుమార్ వాయిస్ ఓవర్, సూపర్ నేచురల్ ఎలిమెంట్స్ సినిమా స్థాయిని పెంచేశాయి. సైన్స్ కు, దైవశక్తికి మధ్య జరిగే యుద్ధం కాబట్టి ఆడియన్స్ కచ్చితంగా కనెక్ట్ అవుతారని ఓటీటీ, టీవీ ఛానళ్లు నమ్ముతున్నాయి. ప్రభాస్‌తో సినిమా చేస్తూ... ఎన్టీఆర్‌పై ఇంట్రస్ట్ యుగంధర్ ముని దర్శకత్వంలో రాజశేఖర్ అన్నభీమోజు, మహీధర్ రెడ్డి నిర్మిస్తున్న ఈ చిత్రం విజువల్ గా చాలా గ్రాండ్ గా ఉండబోతోంది. ఆది సాయికుమార్ ఇందులో జియాలజిస్ట్ గా చేస్తుండగా, అర్చన అయ్యర్, స్వాసిక హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఓ వైపు గ్రాఫిక్స్, మరోవైపు గ్రిప్పింగ్ స్క్రీన్ ప్లే తో వస్తున్న ఈ సినిమాను 'ఆహా' చాలా ప్రతిష్టాత్మకంగా తీసుకున్నట్లు టాక్. బిజినెస్ పరంగా ఇప్పటికే సక్సెస్ కొట్టిన 'శంభాల', బాక్సాఫీస్ దగ్గర కూడా అదే జోరు చూపిస్తుందేమో చూడాలి. డిసెంబర్ 25న క్రిస్మస్ కానుకగా ఈ సినిమా గ్రాండ్ గా థియేటర్లలోకి రానుంది. ఇక పవర్ఫుల్ హిట్టు కోసం చూస్తున్న ఆదికి.. ఈ సినిమా కమర్షియల్ గా పెద్ద బ్రేక్ ఇచ్చేలా కనిపిస్తోంది.